ఆంధ్రసచిత్రవార

పత్రిక



8-12-67

40 పైసలు

ఉత్తరాలు

కథలు

మొన్న దీపావళి సంచికలో తాము ప్రచురించిన 'చెయ్యను గాక చెయ్యను' అన్న నాకథను (కథల పోటీలో రెండవబహుమతిపొందినది) చదివి కొంతమంది అనవసరం అయిన దురభిప్రాయాలు పడుతున్నట్లు తెలుస్తోంది.

మా కుటుంబ పరిస్థితులను గురించి ఎవరికీ ఎట్టి ఆందోళనా అవసరంలేదు. కాపురం 'చెయ్యను గాక చెయ్యను' అన్నది కథలో పాత్రకాని, కథరాసిన నేనుకాదు. మా యింట్లో పిచికగూడులేదు. అసలు కథ కూడా ప్రత్యేకంగా ఏ ఒకరినీ ఉద్దేశించి వ్రాసినదీ కాదు.

మొక్కపాటి శివాజీ (హైదరాబాదు)

వ్యాసాలు

దసరా సంచికలో 'కుటుంబనియంత్రణ' వ్యాసాలు బాగానే వున్నవి. కాని రచయితలు కొందరుకుటుంబ నియంత్రణ నిర్బంధము చేయవలెనన్న అభిప్రాయము వ్యక్తపర్చినారు. నిర్బంధము చేసిన 1. మద్యపాన నిషేధము, 2. వరకట్ననిషేధము, ఎంత విజయవంతమైనవో అందరికీ తెలిసిన విషయమే. వ్యాసరచయితలు ఒకవిషయము మరచినారు. ప్రయివేటు డాక్టర్లు కుటుంబ నియంత్రణకు ఆపరేషన్లు వగైరాలు చేయులాగున అధికారము ప్రభుత్వము యిచ్చి, వారికి ప్రతిఫలము యిచ్చిన ఎక్కువ విజయవంతము కాగలదు. వారివద్దకు వచ్చేవారికి ప్రచారము చేసి, వారు కుటుంబ నియంత్రణ పాటించులాగున ప్రయివేటు డాక్టర్లు చేయుదురు. దీనివల్ల డాక్టర్లకు ఆదాయము కలుగును కదా.

పి. దక్షిణామూర్తి (అమలాపురం)

కార్టూన్లు

పత్రికలోని జయదేవ్‌గారి కార్టూన్సు చూస్తుంటే నాకు బలే కోపం వస్తుంది.

వారు ఒకవేళ మాదగ్గర వున్నట్లైతే నిలదీసి అడగాలనిపిస్తుంది. కాని నిగూఢంగా ఆలోచిస్తే నేటి నాగరికత ననుసరించి వారు ప్రచురించే భావాలు నాటికి తొంభైపాళ్ళు నిజమని చెప్పక తప్పదు. వారికి స్త్రీలంటే అసూయా? లేక అయిష్టత? ఏదో తేల్చుకోలేక పోతున్నాను.

రేచల్, ఎమ్. (గుంటూరు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 8-12-'67
శ్రీప్లవంగనామ సం॥ మార్గశిర్షమాసం శుద్ధ సప్తమి

సంపుటము : 60 సంచిక : 14

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా


సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి సంధ్యారాణి
(ఫోటో : ప్రభాకర్)


పంజాబ్ మంత్రిమండలి
అజయ్ మంత్రివర్గం
హర్యానా మంత్రిమండలి
కొత్త పాములవాడు
పేద కల
కేంద్రం
పవుండ్ విలువ తగ్గింపు
అన్నాదురై
ధర్మ కాటా

మాస్కోలో అక్టోబర్ విప్లవ స్వర్ణోత్సవాలు



అలంకరించిన మాస్కో వీధి దృశ్యం.

నవంబర్ మొదటివారం—మాస్కో మహా నగరంలో ఎక్కడ చూసినా కోలాహలం! ఎక్కడ చూసినా ఆనందం! రోడ్లన్నీ వింత శోభతో వెలుగుతున్నాయి. పట్నం అంతా దేదీప్యమానంగా దీపాలతో వెలిగిపోతోంది. అన్నిటిలో ముఖ్యమయిన 'గోర్కీ' రోడ్డు సంగతి సరేసరి...

నవంబర్ ఏడవ తేదీ 'అక్టోబర్ విప్లవం' స్వర్ణోత్సవ దినం. ప్రపంచం నలుమూలల నుంచీ ప్రతినిధులు వచ్చి తమ శుభాకాంక్షలు అందజేశారు. భారతదేశ ప్రతినిధి ప్రధాన మంత్రి ఇందిరాగాంధియే!

స్వర్ణోత్సవానికి రెండులక్షలమంది వాలంటీర్లు సన్నదుం కట్టారు. ఉదయం పది గంటలకి ప్రారంభం అయిన ఉత్సవం మధ్యాహ్నం మూడుగంటలకి ముగిసింది. ఆ తర్వాత రాత్రి ప్రజలు స్వేచ్ఛగా నగర విహారం చెయ్యటానికని రవాణా అని వేశారు అధికారులు.

రష్యా విప్లవ చరిత్ర ఇప్పుడు జగద్విదితం. 'త్సార్'ల దుష్పరిపాలనని లెనిన్ నాయకత్వంకింద బోల్షివిక్కులు ఎలా అంతం చేశారో అందరికీ తెలుసు.

1917 'అక్టోబర్' 7 వ తేదీ నుంచి రష్యాలో కొత్త యుగం ఒకటి ప్రారంభం అయింది. నేడు రష్యా సాధించినదంతా ఆ యుగంలో ఒక ఘట్టానికి నిదర్శనం.

రష్యా విప్లవ చరిత్రలో ఒక నౌకకి ప్రత్యేక స్థానం ఉంది. దీని పేరు అవ్‌రోరా (Aurora). దీని మీదనుంచి పేల్చిన ఫిరంగుల గుళ్ల దెబ్బలతోనే పాత ప్రభుత్వం పడిపోయింది! నేటికీ ఈ పడవని లెనిన్‌గ్రాడ్‌లో చూడవచ్చు. ఒకనాటి పీటర్స్‌బర్గ్ నేటి లెనిన్‌గ్రాడ్ అయింది.

1917 లో లెనిన్ స్థాపించిన బోల్షివిక్ ప్రభుత్వం ఈనాటికీ రష్యాలో సుస్థిరంగా పాలిస్తూనే ఉంది. అతనికాలంలో బోల్షివిక్కుల పరిపాలన ఎంతోకాలం నిలవదన్న వారి సంఖ్యకి తక్కువలేదు!

రష్యన్ భాషలో 'సవ్యత్' అంటే సలహాలేక సలహాదారు అని అర్థం. ఈ సలహాదారుడిని ప్రజలు ఎన్నుకుంటారు. ఎందరో సలహాదారుల కూటమినే 'సోవియట్ యూనియన్' అంటారు.


రష్యాలో కూడా మనదేశంలోలాగే ఎన్నో ప్రాంతాలు, ప్రాంతీయభాషలూ ఉన్నాయి. ఒక్కొక ప్రాంతం ఒక రిపబ్లిక్; ఒక్కొక్క రిపబ్లిక్‌కి ఒక భాష ఉంటుంది. భారతదేశంలో వలెనే ఇక్కడ ఎంతో వైవిధ్యం ఉంది— వేషభాషలలో, మతాలలో. ప్రతి రిపబ్లిక్‌కీ ప్రాంతీయ ప్రభుత్వం ఉంటుంది. ప్రాంతీయ ప్రభుత్వాలన్నిటిమీదా కేంద్ర ప్రభుత్వం ఒకటి ఉన్నదని వేరే చెప్పనవసరం లేదు.

సోవియట్ యూనియన్ ఆర్థిక అభివృద్ధి సాధనగురించి ఇక్కడ వేరే చెప్పనక్కరలేదు. అది లోకమంతటా తెలిసినదే. దృఢనిశ్చయం, కష్టాలకి ఓర్చే శక్తి, వెనుకకి తగ్గని ధైర్యం—ఈ గుణాలు సోవియట్ ప్రజలలో మెండు. అవి ఈ దేశ ప్రగతికి అన్ని విధాలా తోడ్పడ్డాయి.

రష్యాలో భారతీయులు ఎక్కడ కనపడ్డా ఎంతో సంతోషంగా పలుకరిస్తారు. సినిమా నటుడు రాజ్‌కపూర్ అంటే ఇక్కడ మహా



వీధులలో ప్రజల ఉత్సాహాన్ని చూపే మరొక దృశ్యం




క్రెమ్లిన్ ముందు ఊరేగింపు

పిచ్చి మన సంగీతం అంటే చెవి కోసుకుంటారు. మన రెండు రాజ్యాలూ కలిసి ప్రపంచ శాంతికోసం పాటుపడుగాక, అని కోరుకుందాము!

—టి ఎస్ సుబ్రహ్మణ్యం ●

(రచయిత మాస్కోలోని 'స్నేహ విశ్వవిద్యాలయా'నికి చెందినవాడు. సం.)



అభివృద్ధి, సాధన ప్రదర్శనలో 'కాస్మోస్ పెవిలియన్'లో ఒక దృశ్యం.




—వాల్టర్ క్రెబ్స్‌కి ఒళ్లు బాగాలేదు. తాగుడెక్కువయింది. తీసుకుపొండి.

—మిస్ బ్రాండ్ రేపు మధ్యాహ్నం మిమ్మల్ని లండన్ తీసుకువెడతాను. మూన్‌రేకర్ వేసేముందు పూర్తి చెయ్యవలసిన పనులు కొన్ని ఉన్నాయి..

(నేనూ వెడితే మంచిదనుకుంటాను.)

(హటాత్తుగా భోజనం గది గురించిన సంగతి ఒకటి గుర్తు కొచ్చింది. మేము రాత్రికి తిరిగి రావలసి ఉన్నా ముగ్గురికే వడ్డించారు బల్లమీద.)



(మర్నాడు పొద్దున గాలా డ్రాక్స్‌తో బయలుదేరి వెళ్లిపోయే ముందు ఎలాగో ఒకసారి కలుసుకున్నాను.)


—ఏడున్నరకి భోజనం. తిరుగు ప్రయాణం నా కారులో.

(బయలుదేరుతూ ఉండగా గాలా డ్రాక్స్ హిప్ పాకెట్‌లో....)



(..నోట్‌బుక్ చూసింది. దానిని తీసి చూసి రాకెట్ ప్రయోగం కోసం తను తయారు చేసిన అంకెలని ఎందుకు మారుస్తున్నారో తెలుసుకోవాలనుకుంది..)

(ఇక ఈ అంకెలని తనిఖీ చెయ్యాలి..)



(దారిలో ఎక్కడో ఆగితే డ్రాక్స్ దగ్గర 'అప్పు' తీసుకున్న పుస్తకం తీసి చూసింది గాలా)
(అరె ఇవి రాకెట్ గురించో సెట్టింగులు కావే!)

(ఎవరో నేవేసిన అంకెలు మార్చేశారు..)
(వీటిని మినిస్ట్రీ వారికి అంద చెయ్యాలి. ఇందులో ఏదో మోసం ఉంది!)


(దీన్ని తిరిగి సర్‌హ్యూగో జేబులో పెట్టెయ్యాలి.



(డ్రాక్స్ కారు డ్రయివింగులో మునిగి ఉన్నప్పుడు పుస్తకాన్ని అతని జేబులోకి తోసెయ్యాలనుకుంది గాలా..)

(కాని ఎట్లా పడిపోయింది..)

— కాప్టెన్! కారాపండి! ఈ అమ్మాయి ఒక గూఢచారి!



(సర్‌హ్యూగో డ్రాక్స్ చేతుల పుస్తకంతో పట్టుబడి పోయింది గాలా..)

—ఆగండి సర్‌హ్యూగో! అంతా చెప్తాను..

— ఊ! కానివ్వు క్రెబ్స్!

(ఇంకా ఉంది)

క్యాలెండరు బహుమతి

4 కూపన్లు పంపిన ప్రతి పోటీదారు పెద్ద సైజు గోడ కాలెండరు ప్రతి నాలుగు కూపనులకు ఉచితంగా పొందగలరు.

17 CLUES

1 The face of Nature as presented to us is infinitely varied, but to those who love her it is ever **Beautiful / Wonderful** and interesting

2 The highest form of Beauty / Morality is that which is joyful and spontaneous; and the highest form of art is that which can transform nature itself into its theme

3 The natural condition of all living beings is the condition of **Calmness / Happiness**

4 If **Civilization / Education** is to be bound up with material advancement we must accept its inevitable consequence, loss of freedom in exact proportion to the forward march.

5 We must face the hard truth of history that mere political merger does not lead to national unity, unless there be an under current of **Cultural / Emotional** unity.

6 There will always be a gulf between principles and practice between the ideal and the actual. That is unavoidable in this **Deceptive / Defective** world.

7 Even **Defeat / Despair** is a grim teacher when one doesn't lose balance

8 In the small as well as in the big things of life, we have to sacrifice ourselves, our desires, our interests, our ambitions, for the **General / National** good

9 Ego is not pride alone as commonly thought. It can lurk very well in **Humility / Sanctity** too.

10 Unfortunately, the world is so constituted that Ideal / Moral conduct more often than not pays no dividends in material goods or comfort.

11 All the great **ideals / ideas** of humanity are pangborn

12 So long as life lasts nothing can be **Ignoble / Inactive**.

13 The artist's approach to **Infinity / Reality** is different from both the scientist's and the religious man's.

14 If freedom, if democracy, is to survive in the world along with **Justice / Peace**, then we must look to religion with its faith in man to realize it for us.

15 **Affection and Loyalty / Magnanimity** are of the heart, they cannot be purchased in the market-place much less can they be extorted at the point of the bayonet

16 **In India cultural diversity is most pronounced in the realms of religion and philsophy. while the realm of the individual in economic and Political / Social matters needs to be widened.**

17 **Selfishness / Weakness of any kind is the root of all evil.**

గమనిక : [illegible]

రూ 13500 నెం. 24లో గెలుపొందెను

శ్రీ హెచ్. వి. సబ్నాని, C/o ఆర్చర్, BBZ-40, గంధీధాం (కచ్)

లిట్ క్విజ్ నెం. 24 కు తెలుగు అనువాదం

1. మనసమక్షమందున్న ప్రకృతి వైఖరి అపారమైన మార్పులతో నున్నది, కాని దానియందు ప్రీతిగల వారికి అది సర్వదా సుందరమైనది / అద్భుతమైనది మరియు ప్రియకరమైనది.

2 సౌందర్యము / నీతియొక్క ఉత్కృష్టమైన ఆకృతి ఆహ్లాదపూరితం మరియు మనస్పూరితం, కళయొక్క ఉత్కృష్టమైన ఆకృతి ప్రకృతినే తన యోచిత విషయమునకు మార్చగలుగునట్టిది.

3 జీవరాసులన్నిటి సహజస్థితి శాంతి/ఆనందముతస్థితి

4 నాగరిక/విద్యాభ్యాసం స్థూలమైన పురోభివృద్ధితో బంధింపబడే యెడల దాని అనివార్యమైన పర్యవసానం, సాహసమైన ముందునడకకు సమతుల్యంగా స్వాతంత్ర్య రేమిని మనం అంగీకరించాలి.

5. సాంస్కృతిక/భావప్రేరిత ఐక్యతఅంతర్గత ప్రవాహంగా లేకొనియుండక పోతే కేవల రాజకీయవిలీనమువల్ల జాతీయఐక్యత సంభవించబోదు అనే చరిత్రయందలి యథార్థమును మనంపాటించాలి.

6. పద్ధతులకు ఆచరణకుమధ్య, ఆదర్శానికి, యథార్థానికిమధ్య, సదా అగాధముండును. ఈమాయామయమైన/సదోషమైన ప్రపంచంలోఇది అనివార్యం.

7. మనోనిబ్బరమును కోల్పోనివ్యక్తికి అపజయము/నిరాశ సహితం ఒక కఠినమైనశిక్షణ.

8 జనసామాన్య/రాష్ట్రీయ శ్రేయస్సునిమిత్తం జీవితమందలి చిన్న మరియు పెద్ద విషయములందు మనకోరికలను, మనహితవులను, మన ఆశయాలను స్వయంగా త్యజించవలసియుంటుంది.

9. అహం సామాన్యంగా ఎంచబడే గర్వం మాత్రమే కాదు అది వినయము/పవిత్ర యందు కూడ బాగావసియుండును.

10 ఆదర్శకమైన /నీతియుతమైన నడవడిక సాధుగా స్థూలమైన వస్తుసముదాయంలో గాని సుఖంలో గాని నిష్ప్రయోజనకరమగునట్లు దుర్భాగ్యవశాత్తు ప్రపంచస్థితి ఏర్పర్చబడింది.

11. మానవకోటియొక్క గొప్ప ఆదర్శములు/భావములు మహావేదనపూర్వక సాధనతోనే జనించును

12. జీవము ఉన్నంతవరకూ ఏదిన్నీ నీచమైనది/ శ్రేష్టమైనది కాజాలదు.

13. అనంతత్వత/ వాస్తవత పట్ల కళాభిజ్ఞుని దృష్టికోణం వైజ్ఞానికుని మరియు దైవభక్తుని యొక్క దృష్టికోణములు బేధించియుండును.

14. స్వాతంత్ర్యం,ప్రజాప్రభుత్వం, న్యాయం/ శాంతితోపాటు ప్రపంచంలో వర్ధిల్లవలెనంటే, మనకు సిద్ధింపజేసే నిమిత్తం మానవునికి గాఢ నిష్ఠకగల దైవభక్తిని మనం అవలంభింపవలెను.

15. ప్రేమ మరియు విశ్వాసము/ఔదార్యము హృదయజనితములు, అవిబజారులో, కొనజాలనివి, తుప్పుకత్తుల బెదిరింపులతో సాధింప నసాధ్యమైనవి.


16. భారతదేశంలో నానావిధ పరిజ్ఞానం దైవభక్తి మరియు తత్వజ్ఞాన రంగములందు ఎక్కువగా ప్రతిఫలించుచున్నది. ఇంక ఆర్థిక పౌడిమి మరియు రాజకీయ / సాంఘిక విషయములలో వ్యక్తిగతరంగం విస్తరింపబడవలసి యున్నది

17 స్వార్థత / దోషము ఏవిధమైనదైనా దుర్మార్గములన్నిటికీ మూలము

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్

అకాలీ ఉద్యమం అగ్రనాయకుడుగా పేరు పొందిన మాస్టర్ తారాసింగ్ నవంబర్ 22 వ తేదీన తమ 84 వ ఏట చండీఘర్‌లోని గవర్నమెంట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ అండ్ రిసెర్చి సెంటర్‌లో గుండెపోటువల్ల మరణించారు. 18వ తేదీన ఆయనకు ప్రోస్టేట్ గ్రంధి వాపుకు ఆపరేషన్ జరిగింది.

మాస్టర్ తారాసింగ్ హిందువుగా జన్మించి తమ 17 వ ఏట సిక్కు మతాన్ని స్వీకరించి సిక్కిస్తాన్‌కోసం జీవితాంతం పోరాడారు.



మాస్టర్ తారాసింగ్.

మద్రాసులో డి. ఎం. కె. కంటె ముందే మాస్టర్ తారాసింగ్ మతసంబంధమైన, భాషావిషయకమైన ఆందోళనలని లేవదీశారని కూడా అంటారు. 'మాస్టర్ తారాసింగ్ మరణంవల్ల భారతదేశం రాజకీయరంగంలో ఒక ప్రముఖ వ్యక్తిని కోల్పోయింది' అని ప్రధాని తమ సందేశంలో వెల్లడించారు. రాజకీయాలలో ఆయనతో ఏకీభవించనివారు కూడా మాస్టర్ తారాసింగ్ చిత్తశుద్ధిని ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యస్థైర్యాలను శ్లాఘిస్తారు.

రజతోత్సవ కానుక

LITQUIZ No. 25

Rs. 3 · 1 · 1 · 1 · 1

FIRST PRIZE Rs. 15,000 | RUNNERS-UP UPTO 4 ERRORS Rs. 8500 | MINIQUIZ UPTO 2 ERRORS Rs. 5,500

FAMINE RELIEF FUND : Rs. 1000

[illegible] 7—12—[illegible]

సామాన్యమైన ఆఖరి తేదీ 10—12—67.

ప్రత్యేక ఆఖరి తేదీ : 24—12—67.

* సామాన్యమైన తేదీలోపల పంపుటకు 6 పైసల స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును తప్పక పంపవలెను. *లిట్‌క్విజ్ ఫీజు 10 పంక్తులకు రు 2 పంపవలెను. * నా ఎంట్రీలను 6-12-67 ... వారు కూడా పంపవచ్చును. వారి ... ఎక్స్‌ప్రెస్ ... పంపవలెను.

లిట్‌క్విజ్ నెం. 25 అధికార ఎంట్రీ ఫారము

ADDRESS: LITQUIZ No. 25, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక: (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయుండి. (2) ఒక కూపన్‌మాత్రము పంపినచో ఇతర కూపనులను కొట్టివేయుండి. (3) ఎంట్రీగనుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసువారిచ్చిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 25, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

No.	1		2		3		4	
1	BEAUTIFUL	WONDERFUL	BEAUTIFUL	WONDERFUL	BEAUTIFUL	WONDERFUL	BEAUTIFUL	WONDERFUL
2	BEAUTY	MORALITY	BEAUTY	MORALITY	BEAUTY	MORALITY	BEAUTY	MORALITY
3	CALMNESS	HAPPINESS	CALMNESS	HAPPINESS	CALMNESS	HAPPINESS	CALMNESS	HAPPINESS
4	CIVILIZATION	EDUCATION	CIVILIZATION	EDUCATION	CIVILIZATION	EDUCATION	CIVILIZATION	EDUCATION
5	CULTURAL	EMOTIONAL	CULTURAL	EMOTIONAL	CULTURAL	EMOTIONAL	CULTURAL	EMOTIONAL
6	DECEPTIVE	DEFECTIVE	DECEPTIVE	DEFECTIVE	DECEPTIVE	DEFECTIVE	DECEPTIVE	DEFECTIVE
7	DEFEAT	DESPAIR	DEFEAT	DESPAIR	DEFEAT	DESPAIR	DEFEAT	DESPAIR
8	GENERAL	NATIONAL	GENERAL	NATIONAL	GENERAL	NATIONAL	GENERAL	NATIONAL
9	HUMILITY	SANCTITY	HUMILITY	SANCTITY	HUMILITY	SANCTITY	HUMILITY	SANCTITY
10	IDEAL	MORAL	IDEAL	MORAL	IDEAL	MORAL	IDEAL	MORAL
11	IDEALS	IDEAS	IDEALS	IDEAS	IDEALS	IDEAS	IDEALS	IDEAS
12	IGNOBLE	INACTIVE	IGNOBLE	INACTIVE	IGNOBLE	INACTIVE	IGNOBLE	INACTIVE
13	INFINITY	REALITY	INFINITY	REALITY	INFINITY	REALITY	INFINITY	REALITY
14	JUSTICE	PEACE	JUSTICE	PEACE	JUSTICE	PEACE	JUSTICE	PEACE
15	LOYALTY	MAGNANIMITY	LOYALTY	MAGNANIMITY	LOYALTY	MAGNANIMITY	LOYALTY	MAGNANIMITY
16	POLITICAL	SOCIAL	POLITICAL	SOCIAL	POLITICAL	SOCIAL	POLITICAL	SOCIAL
17	SELFISHNESS	WEAKNESS	SELFISHNESS	WEAKNESS	SELFISHNESS	WEAKNESS	SELFISHNESS	WEAKNESS

SEND THESE 2 COUPONS & ENTER MINIQUIZ FREE — No 25 — SEND THESE 2 COUPONS & ENTER MINIQUIZ FREE

MINIQUIZ — 10 CLUES FREE COUPON -1

BEAUTIFUL	WONDERFUL	IDEAL	MORAL
CIVILIZATION	EDUCATION	IDEALS	IDEAS
CULTURAL	EMOTIONAL	IGNOBLE	INACTIVE
DECEPTIVE	DEFECTIVE	JUSTICE	PEACE
DEFEAT	DESPAIR	POLITICAL	SOCIAL

MINIQUIZ — 10 CLUES FREE COUPON 2

BEAUTIFUL	WONDERFUL	IDEAL	MORAL
CIVILIZATION	EDUCATION	IDEALS	IDEAS
CULTURAL	EMOTIONAL	IGNOBLE	INACTIVE
DECEPTIVE	DEFECTIVE	JUSTICE	PEACE
DEFEAT	DESPAIR	POLITICAL	SOCIAL

25 (E.F)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/-. ఈ పూర్తి ఎంట్రీ ఫారం ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/-. M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు / [illegible] జతపరుస్తున్నాను.

కాటీ నెం. ....

CAPITAL LETTERS

NAME..............................

ADDRESS..............................

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

లండన్ లో ఆఫ్రికన్ అందకత్తెలు



మిస్ ఉగాండా (రోస్ మెరీ సాల్మన్), మిస్ టాంజానియా (తెరెసా సా[illegible]), మిస్ నయిజీరియా (ఉనొలిసె ఖాలోగున్), మిస్ ఘానా (అరబా కారూన్).

1967 ప్రపంచసుందరి పోటీ ఇప్పుడే లండన్‌లో ముగిసింది. ఇందులో ఆరుగురు ఆఫ్రికన్ అమ్మాయిలు పాల్గొన్నారు. వీరిలో ఒకరికీ బహుమతి దొరకలేదు. కాని జనం వీరంటే విరగబడ్డారు (మిస్ ఘానా సెమీఫైనల్ దాకా వచ్చింది.) గమనించదగ్గ విషయం మరొకటి— ఆరుగురూ తమ తమ ప్రభుత్వాల ఆమోదం తోనే ఈ పోటీకి నిలబడ్డారు. అంటే ఆఫ్రికన్ దేశాల్లో వీటి విషయములో కొత్త ధోరణులు విస్తరిస్తున్నాయన్నమాట.

ఈసారి ప్రపంచ సుందరి పోటీలో ఆఫ్రికా పెద్ద పెట్టున పాల్గొనటంతో లండన్‌లో ఆఫ్రికావట్ల కుతూహలం పెరిగిందనాలి. ఇంతకిముందు గాంబియా, లిబియాలు ఇటువంటి పోటీలకి తమ ప్రతినిధులని పంపినా ఇంతమంది ఎప్పుడూ రాలేదు.

టాంజానియా, ఘానా, ఉగాండా దేశాల ప్రభుత్వాలే పోటీచేసే అమ్మాయిలని ప్రోత్సాహించాయంటే ఆదేశాలలో వైఖరులు ఎలా మారుతున్నాయో గ్రహించవచ్చు. గాంబియా స్పోర్ట్స్‌క్లబ్ అనే ప్రభుత్వ సంస్థ మిస్ గాంబియాని ఎన్నుకుంది. ఘానా, నయిజీరియా, టాంజానియా, ఉగాండాలలో జాతీయ — పోటీలు పెట్టి ఈ పోటీలకివచ్చిన ఆదాయాలు ధర్మానికి ఇచ్చేశారు.

కొన్నేళ్ళకింద వెళ్ళ ఆఫ్రికాలో అందాల పోటీలని 'పాశ్చాత్య వినాశకధోరణి'ని తెలిపే పోకడలని విమర్శించేవారు కొన్ని పత్రికలు ఈ విషయంలో ఆసక్తి చూపినప్పుడు వీరు 'మన కన్యలని చెడగొడుతున్నా'రనే ఆరోపణ వినవచ్చింది. 'నాగరికత అనే పాశ్చాత్య అసభ్యత'ని దిగుమతి చేస్తున్నారన్నారు.

లండన్‌లోని ఆఫ్రికన్ రాయబారవర్గాల వారు సయితం ఈ ఏడు అందాల పోటీపట్ల ఎంతో శ్రద్ధ చూపించారు. పోటీ చేసె అమ్మాయిలకోసం ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉగాండాకి చెందిన ఎలిజబెత్ 'రాజకుమారి' ప్రపంచంలోనే అందగత్తెలలో ఒకర్తె అనతగ్గది. ఆమెని పోటీ నిర్ణేతలలో ఒకరినిగా వేశారు.

కొందరు అందం తక్కువ అంటారు— ఈ అభిప్రాయంతో ఎందరో ఏకీభవించరు. కాని, చాలామంది మాత్రం ఆఫ్రికన్ పోటీదారుల గతి, గాంభీర్యాన్ని ఎంతో పొగడారు. మిస్ నయిజీరియా—20 ఏళ్ళ టోపెలిన్ బాలోగున్-లాగోస్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటోంది. లాయరీ వృత్తిలోకి దిగుదామనుకుంటోంది. అందరూ ఆమెని 'మిస్ బుక్' అని పిలిచేవారు. ఆమె అంతబాగా చదువుకున్న అమ్మాయి.

జాన్సీ జాక్‌కి 21 సంవత్సరాలు. ఈమె మిస్ గాంబియా. రాజధాని బాత్హర్స్ట్‌లోని ఆడిట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తోంది. మిస్ కెన్యా పేరు జిప్పోరా ఎంబుగువా. ఈ 20 ఏళ్ళ యువతి నయిరోబీలో 'రిసెప్షనిస్ట్'గా పని చేస్తోంది.

ఇంగ్లండు చలి వీరిని అంతగా బాధపెట్టినట్టు కనిపించదు. ఎంతో ఉల్లాసంగా కనిపించారు. ఎవరూ తాము పెద్ద బహుమతిని గెలుస్తారనుకోలేదు.

'మాతో పోటీ చేసేవారు చాలా అందంగా ఉన్నారు. గెలుస్తాననుకోనుగాని, మధ్యలో ఎక్కడికో వచ్చే అవకాశం మాత్రం ఉంది...' అంది మిస్ ఉగాండా.

'అమ్మాయిలందరూ బాగున్నారు. [illegible]' అని మిస్ ఘానా.

'నిర్ణయం కష్టం. తక్కినవారికి ఇటువంటివి అలవాటు. అందుకోసం ఇంకా అందంగా కనిపిస్తున్నారు. ఇది మాకు మొదటిసారి. కొంచెం కష్టమే,' అంది మిస్ టాంజానియా 23 సంవత్సరాల ఔరిసాషెయో.

మిస్ నయిజీరియా. 'గెలుపు ప్రధానం కాదు. ఇటువంటివాటిలో పాల్గొని దేశం పేరుకి కీర్తి తీసుకురావటం, మైత్రిని పెంపొందించటం ముఖ్యం!' అంది.

ఇక మిస్ కెన్యా లండన్ గురించి ఇలా అంది - ఈ మహానగరాన్ని వర్ణించలేను! కళ్ళు మిరిమిట్లు కొలుపుతోంది! కాని, పోలాండ్‌లో నా బాయ్‌ఫ్రెండ్‌మీదే ఉంది నా ధ్యాసంతా. అక్కడికెళ్ళి అతనిని చూడాలని ఉంది!

(ఫో. వ. ఫీ.)







వారందరూ ఒకేలాగు లేరు.
కాని, అందరూ సంపూర్ణ
సాధకమగు

క్రూక్స్
లాక్టో-కేలమైన్

వాడుచున్నారు.

నిష్కళంకమగు సౌందర్యానికి
క్రూక్స్ లాక్టో-కేలమైన్
ఉపయోగించండి.

చర్మంను మెరుగుపరచి, కళంకములను కప్పి
పుష్పగల సంపూర్ణ సౌందర్య సాధకమగు క్రూక్స్
లాక్టో-కేలమైన్ ను వేరేదియు కొనవసరము లేదు.

మీ సౌందర్యానికి ఇదిగో ఒక చిట్కా.
లోపములున్నవని లోలోన క్రుంగిపోతున్నారా?
రోజూ లాక్టో-కేలమైన్ చర్మములోనికి ఇంకిపోవునట్లు
మృదువుగా పూయుచుండుడి. క్రమముగా స్వాస్థ్యమును
చేకూర్పగల కేలమైన్, విచ్ హేజల్
సహాయమున చర్మమున కాంతి యొసగి మీ
సౌందర్యమును పెంపొందింపచేయును.



క్రూక్స్
లాక్టో-కేలమైన్

నిర్దుష్టమగు సౌందర్యానికి
భద్రతకొరకై వేయబడిన క్రూక్స్ సీలు,
క్రూక్స్ చిహ్నము చూచి మరీ కొనండి.
మీకు లభించే ఇతర సౌందర్య సామగ్రి:
లాక్టో-కేలమైన్ టాల్కమ్ పౌడరు, క్రీము.
క్రూక్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బొంబాయి-26.

CIL. 12 TL.

ఉచితం — స్టాకు వున్నంతవరకు అందమైన 1968 కాలెండరు లాక్టో-కేలమైన్ కొను ప్రతివారికి ఇవ్వబడును.

ఒకవారం విపరీతం

వేపాకు కోసం...

ఢిల్లీలో ఒకయింటిలో దొంగపడ్డాడట. ఇంటాయన అది పసిగట్టి లేచేసరికి ఆ దొంగ పెరట్లో వున్న వేపచెట్టు ఎక్కి కూర్చున్నాడట. ఇంటాయన



పోలీసులకు ఈవిషయం తెలియజేస్తే వారు వచ్చారట. వారేగాక, విమానదళం (ఫ్లయింగ్ స్క్వాడ్) వారు కూడావచ్చి, "దిగుబాబూ, దిగుతావా లేదా" అని పోటాపోటీగా బతిమాలి, భయపెట్టి, రభసచేస్తే, ఆనక తను చెట్టుదిగి, "నేను వేపాకు కోసం వచ్చాను" అని పోలీసులను బుకాయించాడట. ఇది నవంబరు 11న జరిగింది.

పిల్లల కొట్లాటా ?

తన కొడుకును కొట్టాడనో లేక తిట్టాడనో పొరుగింటికి ఒకాయన (సెహెగాల్) పోట్లాటకి వెళ్ళాడట. మాటామాటా పెరిగి, ఇంటాయన (సంగత్‌సింగ్. ఆర్మీ ఉద్యోగి)ఆయన్ని నాలుగు బాదాడట ఆలోగా ఇరుగు పొరుగులు చేరి వాళ్ళను విడదీసి, సమాధానం పరుస్తుండగా సంగత్‌సింగ్ పిస్తోలు తీసి సెహెగాల్‌నీ, అతని ఇద్దరి కొడుకులనూ కాల్చిపారేశాడట— ఇది పిల్లల కొట్లాటా, లేక పెద్దల పోగర్లా!

పిలావా-నది-తలలు

ఆ శనివారం అయిదో తేదీన ఆగ్రా సమీపంలో వున్న 'పిలావు' అనేచోట నీటి తగాదాల్లో ఒకరినొకరు కాల్చుకున్నారట. మొత్తం అయిదుగురు చనిపోయారు. అంతే ఆ చనిపోయిన వారి తలలు ఎవరో కోసి, యమునా నదిలో పారేశారట. మొదట మొండేలు, ఆనక తలలు దొరికాయి. ఇంతకన్న దారుణం ఏవిటిక?

ఆరుగురు !

ఫరీద్‌పూర్ జిల్లా కొస్మి అనే ప్రాంతంలో ఒకామెకు ఆరుగురు పిల్లలు పుట్టారట. ఆరుగురూ సజీవంగానే వున్నారని తెలిసింది. బిడ్డలు వరప్రసాదా



లంటారు. భగవంతుడు ఇస్తే వద్దనడానికి మన మెవ్వరం? మరి కుటుంబ నియంత్రణో!!

నలుపు-తెలుపు

తెల్లవారికి పుట్టినా, నల్లగా వున్న కారణాన్న సాండ్రా అనే పదకొండు సంవత్సరాల అమ్మాయిని (సౌత్ ఆఫ్రికా) ట్రాన్స్‌వెల్‌లో స్కూలు హాస్టలులో జేరనివ్వలేదట. నల్లగా వుండడం ఆమె తప్పు! జాతిభేదం వుండకూడదనీ అదనీ యిదనీ గొంతులు పడేలా అరిచేది, ఇలాంటి పనులు చేసేదీ అన్నీ మనమే— అంటే జనమే గదా !

అసలు విగ్రహమేనా ?

చిత్తోర్‌ఘర్‌లో చరిత్ర ప్రసిద్ధిపొందిన భక్త మీరా కృష్ణుని గుడిలో కృష్ణ విగ్రహం చాలా కాలంగా లేదట. ఇప్పుడు పరిశోధనల ఫలితంగా దొరికిన విగ్రహం అసలు మీరాబాయి పూజచేసిన విగ్రహమేనా అనే ప్రశ్నవచ్చింది. మీరాబాయి పూజ చేసిన విగ్రహం అయిదుమువ్పావు అంగుళాలు పొడవు విగ్రహమనీ— దొరికిన విగ్రహం మీరాబాయి పూజ చేసిందేననీ ఆ విషయం మీద పరిశోధన చేసిన ముని విజయ్ అనే ఆయన ఆ విగ్రహం పరీక్షచేసి తేల్చి చెప్పారట.

* * *

ఏసుక్రీస్తు క్రాస్ మీద స్పృహ కోల్పోయి, మళ్లీ కోలుకుని పాలస్తీనా నుంచి కాశ్మీరుకి వెళ్లిపోయారనే సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నారు పాకిస్తాన్ నాయకుడూ, ప్రపంచ వ్యాయామంలో వ్యాయామమూర్తి అయిన శ్రీ జఫ్రుల్లాఖాన్.

ఏసుక్రీస్తుని కాశ్మీరుకి తీసుకు వెళ్లిన అతను అరిమతీయా జోసఫ్‌ట. ఏసుక్రీస్తుని సమాధి చేసిన చోటు ఇంకా శ్రీనగర్‌లో ఉందని శ్రీ ఖాన్ అన్నారు ఇటీవలే, టోరంటో (కెనడా)లో మాట్లాడుతూ, ఆ సమాధిని తాము దర్శించారనీ, అది ఏసుక్రీస్తు సమాధే అని నిరూపించే సాక్ష్యం నమ్మదగినట్లుగా ఉందని ఆయన అన్నారు.

ఎ. పి వార్త 28—10—67

ఆహుతి

1వ తేదీన ఢిల్లీలో చాందినీచౌక్ ప్రాంతంలో భయంకరమైన అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు అరవై బట్టలషాపులు, ఆఫీసులు అన్నీ దగ్ధమైపోయాయట. అయిదు కోట్ల రూపాయలు నష్టం అంచనావేశారట.

*

జపానులో నేలమీద, నీటిమీద, ఆకాశంలోనూ ప్రయాణం చేసే ఒక కారువంటి వాహనం కను క్కొన్నారట. అది నీటిమీద ప్రయాణం చేస్తూ



నేరుగా ఎగిరిపోగలదట. ఆశ్చర్య పడవలసిన విషయమా లేక ఆనందపడవలసిన విషయమా— శాస్త్రం ముందుకు పోతుంది.—ఫాలాక్షుడు ●

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. జె, డెరాడున్

నేను ఇంటింట గ్రంధాలయంలో సభ్యునిగా చేరాలని. కాని వారి సరైన చిరునామా తెలియడంలేదు.

"ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్. రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు. అనే చిరునామాకు వ్రాయండి, లేదా శేషాచలం అండ్ కో., 14, సుంకురామచెట్టివీధి, మద్రాసు—1 అని వ్రాయండి.

బి. కె. ఆర్, టెక్కలి

మా ఆవిడ పరమగయ్యాళి. సాధింపునకు అంతంలేదు. ఎలా బదులు చెప్పడం?

ఒక మౌనము నూరు మాటలను జయిస్తుంది!

కె. ఆర్. ఆర్, విశాఖపట్నం

మా శ్రీమతికి అన్నీ ఉన్నాయి ఆరోగ్యం తప్పించి మంచం దిగదు. కాని డాక్టర్లు ఏ వ్యాధీ లేదంటారు.

ఏ పనీ చేయనివాడు ఎప్పుడూరోగే. ఇంటిపని చేసుకుంటూ ఉంటే బాగా ఆరోగ్యంగా ఉంటుందని చెప్పండి.

వి. ఎస్. డి, నెల్లూరు

నా పెళ్ళికి రెండెకరాలు కట్నంగా యిస్తామన్నారు పెళ్ళి అయి నాలుగేళ్ళు దాటిపోతోంది. ఆ మాట ఎత్తడంలేదు. మా అత్తవారి పక్కవారు దావా వేద్దాం అంటున్నారు.

దావాపై వ్యామోహం ధనవ్యయం దండుగన్నా ఎవరైనా నమ్మకస్థులైన మధ్యవర్తులచేత మంతనాలు జరిపించండి.

పి. వి. ఆర్, మద్రాసు

నేను ఊఁ ఊఁ అంటాను.

నేను ఆహాఁ అంటాను.

ఎన్. సి. డి, దుర్గాపూరు

కాకులు ఉదయాన్నే లేచి అలవాటు తప్పకుండా అరుస్తాయెందుచేత?

బాగుంది! అలవాటుచేత

తమలపాకులు వేసుకుంటూ తొడిమ గిల్లేస్తారెందుకు?

నమలబడదని కాబోలు. కాని నిజానికి తొడిమలోనే క్లోరోఫిల్ ఎక్కువ వుంటుందట. అది నమలడమే మంచిది.

జి. ఎస్, హైదరాబాదు

నా కథలు ఎన్నిసార్లు ఏ పత్రికలకు పంపినా తిరిగి వస్తున్నాయి అప్పటికీ మీ వారి చిట్కాలన్నీ ఉపయోగించాను. అయినా లాభం లేక పోయింది. మీరేమైనా సూచిస్తారా?

పేరు మార్చి చూడండి!

పి. ఎస్. ఆర్, గొల్లల మామిడాడ

స్త్రీ జీవితం వికసించిన పుష్పం అంటారు కదా మరి పురుషుని జీవితం?

నడ్డించిన విస్తరి అందామా?

ఎస్. ఎల్, అంగలూరు

మీ జవాబులు చదువుతూ ఉంటే ఎంతో ఆత్మీయులుగాను, అభిమానులుగాను అనిపిస్తారు.

మీ సుమనస్సుకి. అంతే

పి. హెచ్. ఎస్. ఆర్, రాజమండ్రి

పెద్ద పెద్ద రచయితలను సహితం గుర్తించని ఈ సంఘం రెండు సీరియల్స్ లేక రెండు కథలు వ్రాసిన రచయిత్రికి బ్రహ్మరథం పడుతున్నారెందుకండీ?

చదువుతున్నారు. అంతేగాని బ్రహ్మరథం పడుతున్నారా అని?

నేటి నవనాగరిక భారతస్త్రీ సమాన హక్కుల గురించి పోరాడడం అయిందా? లేక ప్రత్యేక హక్కుల గురించి యింకా పోరాడవలసిందేమైనా వుందా?

ఏదీ? హక్కు లిచ్చాం అన్నారంతేగ! ప్రత్యేక హక్కుల కోసం పోరాడ నక్కరలేదు. అవి మీరే ఇస్తారు.

వి. వి. ఎస్, కరీంనగరు

అవకాశాన్ని జారవిడువకూడదంటారు...

ఏ అవకాశమైనా మీ తలుపు ఒకసారే తడుతుందని ఆంగ్ల సామెత. అందుకని.

టి. మహబూబ్‌నగర్

నేటి సమాజంలో రాణించవలెనన్న ధనము ముఖ్యమా? గుణము ముఖ్యమా?

ధన గుణములు రెండూ ముఖ్యమే.

ఎస్. ఆర్. డి, హైదరాబాదు

ఏమండీ రామలక్ష్మిగారూ. ప్రపంచంలో తల్లిప్రేమ గొప్పదా? భార్యప్రేమ గొప్పదా?

ఎంత అనుమానం చిట్టితల్లీ. బిడ్డకి తల్లిప్రేమ, ప్రియునకు భార్య ప్రేమ గొప్పవిగా తోచడంలో అసహజం ఏమీ లేదు.

బి. ఆర్. ఆర్, బరంపురం

తృప్తి అన్నది మనిషిలో లేకుంటే వాడెటువంటి వాడని మీ అభిప్రాయం?

తృప్తి ఉంటే మానవాతీతుడని భ్రమపడాలి కాని లేకుంటే ఎందుకు? మామూలు మనిషని హాయిగా చెప్పుకోవచ్చు.

కె. ఎల్. జి, రాజమండ్రి

లోగడ నావడ జయకుమారిగారు మీ మెరుపు తీగె బాగులేదంటే లోకో భిన్న రుచి అని ఊరుకున్నారు. మీకు కోపం రాలేదా? మంచిపని చేసినప్పుడు యితరుల ప్రశంసలు పొందాలనుకోవడం మానవ సహజ గుణం కదా?

మన 'రాత' నచ్చని వారినల్లా కోపగించుకుంటే ఎక్కడికి తేలేను! వ్రాయడం మంచి పని అని నేను అనుకోవచ్చు. జయకుమారి గారు అనుకోకపోయి ఉండవచ్చును కదా?

వి, గుంటూరు

స్త్రీకి రెండు జన్మలంటారు అవేమిటి?

ఒకటి ఆడదై పుట్టడం. రెండు ప్రసవ వేదన భరించి బ్రతికి బయటపడడం.

స్త్రీ అయి పుట్టడం తప్పంటారా?

అంటే మాత్రం మనం ఏం చెయ్యగలం?

డి. ఏ, మద్రాసు

నవ్వినా ఏడ్చినా కన్నీళ్లు వస్తాయెందుకు?

ఆనందానికి విషాదానికి అడ్డుగీత చాలా సన్నం కనుక.

కె.ఎస్.ఎస్, కుడుములగుమ్మ, ఒరిస్సా

మీరు మగవారు అడిగే ప్రశ్నలకంటే ఆడువారి ప్రశ్నలకే ప్రాధాన్యం యిస్తున్నట్లు కనిపిస్తుంది. మీరేమంటారు?

ఎలా కనిపెట్టారు?

హెచ్. ఆర్, భీమవరం

చెపితే నమ్మరుగాని, నేనో కలం పేరుతో ఆర్టికల్ పంపితే తిరిగి వచ్చింది. అదే వ్యాసానికి మా చెల్లిపేరు పెట్టి పంపాను. శపీమని అచ్చయింది. మీ అభిప్రాయం?

ఏముంది. "పేరులో ఏముంది?" అని అనుకోకూడదు. ●

వారణాశి జానకీదేవి

ఉద్యోగినిగా అవివాహిత స్త్రీ సమస్యలు

అవివాహిత స్త్రీలకు సమస్యలకు కొదువ లేదు. వివాహ సమస్య, ఉద్యోగ సమస్య — యిట్లా ఎన్నో. బ్రహ్మచారిణి ఉద్యోగినుల సమస్యలు మరీ ఘోరంగా వుంటున్నాయి.

ఆడపిల్ల ఊరికే కూర్చోవటమెందుకని, చదువొస్తోందికదా! అని చదువు చెప్పిస్తున్నారు. ఈ కాలంలో స్త్రీల ఉన్నత విద్యకు తగ్గట్లుగా ప్రతీ ఊళ్ళోనూ హైస్కూళ్ళు, కాలేజీలు ఉండడంవల్లనైతేనేం, అందులోనూ స్త్రీలకు ప్రత్యేక కళాశాల లుండడంవల్లనైతేనేం, కట్నాల యివ్వలేకపోవడం వల్లనైతేనేం, ఈ విధంగా కూడా చాలమంది ఆడపిల్లలకు ఉన్నత విద్య చెప్పిస్తున్నారు. ఆపైన ఉద్యోగాల్లో ప్రవేశపెడుతున్నారు. యింతవరకూ బాగానే వుంది.

యిక తర్వాత వారు ఎదుర్కొనే సమస్యలు చాల వున్నయి. పెళ్ళీ పెడాకులూ లేకుండా ఉద్యోగం చేస్తున్న ఆడపిల్ల అంటే సంఘంలో అందరికీ లోకువే. అదొక పెద్ద అపరాధం. 'సిగ్గులేకుండా పదిమంది మగవాళ్ళలో ఉద్యోగం చేస్తోందంటూ 'బరి తెగించిన ఆడది'గా సంఘంలో స్త్రీలు ఆమెను విమర్శిస్తారు. ఆమె చేసే ప్రతీ పనీ విమర్శనాత్మకమే 'సాయంత్రం ఆఫీసులో పనివుండి అరగంట ఆలస్యంగావస్తే అరుగుమీద చేరిన అమ్మలక్కలకు ఆ రోజు చక్కని చర్చనీయాంశం లభించిందన్నమాటే. అసలు విషయం తెల్సుకోకుండా, చిలవలు, పలవలు కల్పించి, గోరంతలు కొండంతలు చేసి ప్రచారం చేస్తారు.

ఆఫీసులోని మగ ఉద్యోగస్థు లందరి కళ్ళూ ఆ అమ్మాయిమీదే వుంటాయి. ప్రతివాడూ గొప్ప హీరోలా ఫోజులు కొడ్తాడు. ఏ అవుసరార్థమో ఎదుటివాడితో మాట్లాడితే, 'వాడేదో అదృష్టవంతుడు'గా భావించి, తనతో మాట్లాడ లేదనే అక్కసుతో వారి ద్దరిమధ్యా అక్రమ సంబంధాన్ని సృష్టించేవాళ్ళున్నారు. యిక కొంతమంది ఆఫీసర్లూ అంతే. ఆమె ముందు కుర్రాడిలా ఫోజులు కొట్టి, ఆమెను యిబ్బందిలో పెడ్తారు. ఆఫీసరుని గౌరవించకపోతే ఉద్యోగం' ఊడుతుందేమోననే భయంతో, ఆ ఉద్యోగమే జీవనోపాధిగాగల అమ్మాయిల బాధ.

యిక మన సంప్రదాయాలూ, కట్టుబాట్లూ ఎటువంటివంటే, అవి చాల విచిత్రంగా వుంటాయి. ఆడపిల్ల పెద్ద చదువు చదివి ఉద్యోగం చేస్తున్నా, పరాయి పురుషుని కన్నెత్తి చూడకూడదు. ఎవరితో మాట్లాడకూడదు. ఎక్కడా ఆగకుండా, ఆఫీసులో ఎంతపనివున్నా సరే అయిదయేసరికి యిల్లు చేరాలి. యిలా వాళ్ళని కట్టుబాట్లలో పెంచి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేకుండా చేస్తారు. 'ఉన్న ఊళ్ళోనే ఉద్యోగం ఎల్లకాలం వుండాలి. పొరుగూరు ట్రాన్స్ఫరు అయితే పంపించం' అంటారు కొందరు. పొరుగూర్లో, ఖర్మం చాలక పంపించినా, అమ్మాయికి ఎంతోమంది సంరక్షకులను ఏర్పాటు చేసే (నియమించే) పెద్దలు ఛాందసులు కొందరు. వాళ్ళు ఒకటికి నాలుగు కల్పించి అమ్మాయిని తలితండ్రుల దగ్గర చెడిపోయిన దానిలా సృష్టిస్తారు.

యిక వారి వివాహం సమస్యే. ఆ ఉద్యోగం చేసే అమ్మాయి అంటే ప్రతీ వరునికి అనుమానమే. ఎంత చదివి, నెలకు వందలు సంపాదించి ఉద్యోగం చేసే అమ్మాయికైనా వేలమీద కట్నం అడిగే ప్రబుద్ధులు కొందరు. ఈ విధంగా కట్నాల సమస్యతో వీరి పెళ్ళిళ్ళు ఆగిపోతాయి. నెలలు సంవత్సరాలు గడిచిపోతాయి. జీతం తేవడం, ఖర్చు చేయడం జరుగుతూంటుంది. తల్లీ తండ్రి ఏదో సంపాదిస్తోందిలే, దాని రోజు కాలక్షేపం జరిగిపోతోందని ఊరుకుంటారు. యిక అమ్మాయి బాధ వర్ణనాతీతం. ఎంత చదువు చదివి, ఉద్యోగం చేసే స్త్రీ అయినా తన కొక తోడూ, నీడా వుండాలని, సహచరుడు వుండాలని ఆశిస్తుంది అది తన

డాక్టర్ కబుర్లు


ప్లాస్టిక్ పట్టీ

కాగితంలాగ సన్నగా, గాజులాగ వెలతురు అవతలనుంచి స్పష్టంగా కనిపించేలాగ ఉన్న ప్లాస్టిక్‌ని మనం చూస్తూనే ఉంటాము. ఎన్నోరకాల ఆహార పదార్థాలని దానితోచేసిన సంచులలో పాక్‌చేస్తూ ఉంటారు. ఈ రకం ప్లాస్టిక్‌ని ఇప్పుడు కొన్ని చర్మరోగాలకి వాడుతున్నారు.

ఆయింటుమెంటుని ముందు రాస్తారు (ఇది సాధారణంగా కార్టిసోన్ కలసినది అయి ఉంటుంది.) తర్వాత ఈ భాగంమీద ప్లాస్టిక్ పట్టీ వేస్తారు. దీనివల్ల దురద తగ్గుతుందిట. వాపు, పొడ తగ్గుతాయిట. లేపనం చర్మంలోకి దిగి తీరేట్లు చేస్తుంది ఈ పట్టీ అంటారు నిపుణులు.

- చేతులకి వాడినట్లయితే సన్న ప్లాస్టిక్ గ్లౌవ్స్ వేసుకోవచ్చు.

ఈ రకం పట్టీవల్ల చర్మం తొందరగా నయమవటమే కాక రంగు మారటం తక్కువగా



ఉంటాయిట.

మా డాక్టరు పరేనంటే వాడి చూడండి!

హెచ్. ఎల్. హెర్మన్‌సొన్

(కాపీరయిటు)

జీవితంలో మృగ్యమైనపుడు ఆమె జీవితం ఎంత నరకప్రాయమౌ ఆలోచించండి. జాబ్ చేస్తోందంటే, అక్కడ ఎవరితో మాట్లాడ కూడదు, ఎవరినీ చూడకూడదు. అంటూ ఆంక్షలు. ఈ విధంగా స్నేహితులు లేక,

ఉద్యోగినిగా...

కావలసినవారి కట్టుబాట్లతో నైరాశ్యంగ కాలం గడుపుతుంది.

ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి ఎవరితో స్నేహం లేని ఆమె కెలా సాధ్యం? స్త్రీ పురుషుల మధ్య 'ప్రేమ' ఏర్పడాలంటే ఏదో ఒకటికి నాలుగుసార్లు జరగాలి. అంతే కాని నవ్వకుండా, చూడకుండా, నోరెత్తి మాట్లాడకుండా ముంగిలా వుండే పిల్లని ఎవరు ప్రేమిస్తారు? కాస్త ఎవరితోనైనా నవ్వుతూ మాట్లాడితే అనుమానపడితే ఎలా కుదురుతుంది.

'మా పిల్ల చదువుకుంది, విజ్ఞానం వుంది. మంచీ చెడూ తెల్సుకునే విచక్షణా జ్ఞానం వుంది' అనుకుని, ఆమె ప్రవర్తన మీద నమ్మకం వుంచిననాడు, ఆమె జీవితం సుఖవంతం అవుతుంది. అలా అని అంతా స్వత్వవర్తనులై, స్వేచ్ఛ యివ్వగానే, దాన్ని నిలబెట్టుకునే వారుంటారని కాదు. కొంత మంది బలహీనులై భంగపడవచ్చును కాని చాలవరకు ఈ స్వేచ్ఛవలన సుఖపడతారని చెప్పవచ్చును.

యిదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే పెళ్లి చేసుకున్న ఉన్నత విద్యగల స్త్రీ 'నీకేం! చక్కగా ఉద్యోగంచేసి సంపాదిస్తున్నావు. నా సంగతి చూడు. పెద్ద చదువు చదివి ఈ సంసారంలో పడి కూపస్థ మండూకంలా వున్నానంటూ' ఉద్యోగస్థురాలిదగ్గర బాధపడుతుంది. లోకానికి కూడా ఉద్యోగస్థురాలైన ఆ స్త్రీ అదృష్టవంతురాలు.

ఉద్యోగం చేయడంద్వారా ఆమెకు స్వేచ్ఛ నిచ్చి, ఆమె వ్యక్తిత్వానికి విలువ నిచ్చి, ప్రవర్తనపై నమ్మక ముంచిననాడు వారి జీవితం సుఖప్రదమవుతుంది. వారిని పొరుగూరిలో వుండనివ్వాలి. నలుగురితో కలిసి మెలసి తిరిగే అవకాశం యివ్వాలి. 'ఉద్యోగం చేసే అవివాహిత స్త్రీ' అనగానే వేరు పురుగులా చూడడం మానాలి. కులమత భేదాలు లేకుండా ప్రేమవివాహాలు చేసుకునే అవకాశం తల్లి తండ్రి కల్పించాలి.


కాలం మారింది. మనం ఆధునికంగా పురోగమించాం. కాని ఈ పురోభివృద్ధి యింకా విస్తృతం కావాలి. ప్రతి వ్యక్తీ విశాలదృక్పధం అలవాటు చేసుకోవాలి. ప్రతీది సమస్యగా కాక, స్వల్పవిషయంలా తీసికొని సాధించాలి. 'స్త్రీ పురుష సమాన హక్కులు' అని వాదించడంకాదు. స్త్రీలకు తమతో సమానంగా మెలగే ఆత్మ స్థయిర్యాన్ని పురుషుడు కల్పించాలి. ●

నిగనిగలాడే, అందమైన జుట్టు



టాటావారి సువాసన గల కేస్టర్ హేర్ ఆయిల్

జుట్టును, రోజంతా చెదరకుండా వుంచును



దువ్వుకొన్న తమ జుట్టును చెదరకుండా వుంచుకుంటారు కాబట్టి, వ్యక్తులు అందముగా, ఆకర్షణీయముగా కనబడ తారు. మీరు కూడా టాటావారి సువాసన గల కేస్టర్ హేర్ ఆయిల్ వాడండి. దీనిలోని విశేష గుణముల వలన మీ జుట్టు ఆరోగ్యంగా వుండడమే గాక దానికి ప్రత్యేకత గల అందం వస్తుంది. మరియు రోజంతా నిగనిగలాడుతూ వుంటుంది.

క్రొత్త,
ఆకర్షణీయమైన
సీసా 3 సైజులలో
లభిస్తోంది

టాటావారి కేస్టర్ హేర్ ఆయిల్...
నిగనిగలాడె, చెదరని, ఆరోగ్యమైన జుట్టు కొరకు

థామస్ అక్వినాస్

ఆది క్రీ. శ 1243. మధ్యరాత్రి. ఇటలీలోని రోక్కాసెకా అనే కోట బురుజుల మీద నుంచి తాడుకట్టుకుని దిగపోతున్నాడొక పదహారు సంవత్సరాల కుర్రవాడు అతని తల్లి పక్కనే నుంచుని సాయపడుతోంది. విచారంతో కన్నీరు నిండాయి ఆమెకి

కొడుకు తప్పించుకొనటానికి సహాయం చేస్తున్న ఈమే రెండు సంవత్సరాల క్రితం అతన్ని నిర్బంధించటానికి ఏర్పాట్లు చేసింది!

ఆ అబ్బాయి పేరు థామస్ అతను 1227లో ఒక సంపన్న కుటుంబంలో పుట్టాడు—తండ్రి నేపల్స్ రాజ్యంలో ఒక ప్రభువు కూడా కావి, థామస్ తన పధ్నాలుగవ ఏట డోమినికన్ ఫాదరీల ఆశ్రమంలో చేరాడు. ఇది అతని తల్లిదండ్రులకి నచ్చకపోయినా మొదట ఊరుకున్నారు ఒక నాడు థామస్‌తల్లి ఆశ్రమానికి వెళ్లి కొడుకుని చూడపోగా అక్కడి ఫాదరీలు ఆమెని వదలలేదు

ఆమె తన బాధని గురించి సైన్యంలో పెద్దపదవులు కల తక్కినకొడుకులతో చెప్పుకుంది. వారు వెంటనే తమ్ముడిని ఆశ్రమం నుంచి బయటికి తీసుకువచ్చారు. అయితే, థామస్‌కి ఇది ఇష్టం లేదు. అందుచేత, అతని మనస్సు మార్చటానికని రెండేళ్లు నిర్బంధించారు. ఇదీ లాభం లేక పోయేసరికి తల్లి తనే అతను తప్పించుకు పోవటానికి ఏర్పాటు చేసింది థామస్ తిరిగి డోమినికన్‌ల ఆశ్రమంలోచేరాడు.

ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత ఫాదరీలు అతన్ని పారిస్ విశ్వవిద్యాలయానికి పంపించారు పెద్ద విద్వాంసుడుగా పేరుపొంది రోమ్ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ వృత్తి స్వీకరించాడు. క్రయిస్తవ ప్రపంచంలోనే ఇంత పండితుడు లేడనిపించుకున్నాడు థామస్ చర్చిలో ఉద్యోగం మాత్రం పుచ్చుకోలేదు.

కాథలిక్ సిద్ధాంతాలని థామస్ స్వీకరించినట్లుగా మరెవరూ స్వీకరించలేదంటారు. 'థోమిసమ్' అనే పేరు అతని వల్లనే ఏర్పడింది అరిస్టాటిల్ సిద్ధాంతాలని క్రయిస్తవమత సిద్ధాంతాలకి అన్వయించాడు. హేతువాదమే పరమ ప్రమాణమయినదని అన్నాడు. అనుభవం, వివేకం వీటిని మించిన అధికారాలని గుర్తించకుండా తన సిద్ధాంతాలన్నిటినీ స్వీకరించాడు. థామస్ గ్రంథాలన్నిటిలోనూ ప్రసిద్ధమయినవి 'సుమ్మా కోంత్రా గింటైల్స్', 'థియోలోజికా' ఇవి రెండూ చదివితే కాథలిక్ సిద్ధాంతాలని బాగా అర్థం చేసుకోవచ్చు.

థామస్ 1274లో మరణించాడు. 1323లో అతన్ని 'సెయింట్ అక్వినాస్' చేశారు. —ఎస్.


"జలుబును పోగొట్టుటకు నేను
విక్స్ వేపొరబ్‌ను నమ్ముకొంటాను"
"ఈమధ్య మా అబ్బాయికి ఎక్కువ జలుబు చేసి ముక్కుపుగా ఊపిరితీసుకోలేక పోయేవాడు. నేను వానికి ఎన్నో రకాల మందులను వాడేను. కాని వాటివలన ఏమీ తగ్గలేదు. అప్పుడు, విదేశాలనుండి తిరిగి వచ్చిన మా డాక్టరుగారి చిన్న అబ్బాయి గోపాలం విక్స్ వేపొరబ్ సీసాను యిచ్చి నన్నూ వాడమన్నాడు. పాపం, అతను మా యింట్లోకి వచ్చి దానిని మా అబ్బాయి ముక్కుమీద, గొంతుకమీద, ఛాతీమీద ఎలా రుద్దాలో కూడ చెప్పేడు. మర్నాడు ఉదయానికి మా అబ్బాయి జలుబు పూర్తిగా పోయి, హాయిగా ఊపిరి పీల్చుకొంటూ లేచేడు.
ఆ అనుభవను తరువాత, జలుబును పోగొట్టుటకు విక్స్ వేపొరబ్ మహా మంచి మందని నేను నమ్ముకొంటున్నాను నేను ఎల్లప్పుడూ ఒక విక్స్ వేపొరబ్ సీసాను అందుబాటులో ఉంచుకొంటాను."
VICKS
VapoRub
VICKS
VapoRub
विक्स वेपोरब
5 గ్రాముల అనువచ్చుని డబ్బీలలో కూడ లభిస్తోంది.
వాడుటకు సూచనలు: విక్స్ వేపొరబ్‌ను వాడు పడుకోబోయేముందు రుద్దండి
దానిని వాని ముక్కుమీద, రెండు వైపులా రుద్దండి
... వాని గొంతుక మీద, ఛాతీమీద రుద్దండి
... వాని వీపు అంతటి మీద రుద్దండి. కంబళీ కప్పి పడుకోబెట్టండి
"జలుబును పోగొట్టుటకు మీరూ విక్స్ వేపొరబ్‌ను నమ్ముకోండి"


అమూల్ నుంచి క్రొత్త పదార్థము!


అమూల్‌స్ప్రే

ప్రోటీన్లు అధికంగాగల బేబీ ఫుడ్



ఏ ఇతర పాల ఆహారంలోను
శరీర నిర్మాణ ప్రోటీన్లు
ఇంతకు మించి లేవు!





20 సెకండ్ల లోపుగా కరుగుతుంది... సులభంగా జీర్ణమవుతుంది!

బిడ్డ తన మొదటి రెండేళ్లలోను బరువును నాలుగు రెట్లు అధికం చేసుకుంటూ త్వరగా పెరగాలి. ఇందుకు ఆధారమైన ప్రోటీన్ అమూల్‌స్ప్రే నుండి లభిస్తుంది. దీనితో విటమిన్‌లు, ఇతర మంచి పదార్థములు కూడ వున్నాయి.

అమూల్‌స్ప్రేలో విటమిన్‌లు వున్నాయి. కార్బొహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థములు, లోహపదార్థములు తదితర పోషకత్వపు పదార్థములు కూడ సరితూక మిశ్రమముగా వున్నాయి. నియాసిన్, సోడియమ్ అయొడైడ్, ఫోలిక్ ఏసిడ్ సహజ స్థితిలో వున్నాయి


సులభంగా జీర్ణమవుతుంది

అమూల్‌స్ప్రే, యూరప్, యు.ఎస్.ఏ.లలో చేసే ఉన్నతమైన 'స్ప్రేడ్రైయింగ్' పద్ధతి ప్రకారం చెయ్యబడుటచే బాగా జీర్ణమగుటయే గాక పాలలోని ప్రోటీన్ యొక్క విశిష్టత, ఉత్తమత్వము ఉన్నతస్థితిలో వుంచబడతాయి.

అద్భుతంగా కరుగుతుంది

పేస్టు చెయ్యనవసరం లేదు. కావలసిన వేడి నీటిలో అమూల్‌స్ప్రేను బాగా కలపండి. 20 సెకండ్ల లోపుగా మీ బిడ్డకు పాలు తయారవతాయి! పాలసీసా అడ్డుకు పోదు.

మీ బిడ్డకి తగినది అమూల్‌స్ప్రే




అమూల్‌స్ప్రే మీకు
500 గ్రాముల డబ్బాలు
(1 పౌనుకు పైగా
46 గ్రాములు)లో లభిస్తుంది

ASP/AS-1/67-TL-R

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

కైరా డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్‌చే తయారు చెయ్యబడినది
మద్రాస్, కేరళ, ఆంధ్ర స్టేట్‌లలో పంపిణీ చెయ్యబడుతోంది.

సలహా



మల్లన్నమంత్రి * కౌటిల్య

చక్రవర్తి రాజ్యంలో ఒకప్పుడు ఒక దొంగలగుంపు ప్రవేశించి, దొంగతనాలు చేయడం ప్రారంభించింది. చక్రవర్తి సైనికులు యెంత ప్రయత్నంచేసినా ఆ దొంగలగుంపును పట్టుకొనలేకపోయారు. ఆఖరుకు యెంతో కష్టంమీగ సైనికులు ఆ గుంపులో ఒక దొంగను మాత్రం పట్టుకొనగల్గేరు.

'మిగిలిన దొంగలు యెక్కడ ఉన్నదీ' చెప్పవలసినదిగా సైన్యాధిపతి దొంగను అడిగేడు కాని దొంగ యేమీ సమాధానం యివ్వలేదు. ఎన్నో విధాలుగా ఆ దొంగను బెదిరించారు, హింసించారు, బ్రతిమాలారు, ఆశలు చూపించారు గాని ఆ దొంగ దేనికీ లొంగిలేదు. అదే సమయంలో దేశంలో దొంగతనాలు కూడా యెక్కువయ్యేయి.

ఈ పరిస్థితిలో యేమి చేయాలో చక్రవర్తికిగాని, అతని మంత్రులకుగాని తోచలేదు వారందరూ మల్లన్నమంత్రి తెలివితేటలను గురించిన కథలను వినడం వలన అప్పుడు యేమి చెయ్యాలో తెల్పవలసినదిగా కోరుతూ చక్రవర్తి మల్లన్నమంత్రికి ఉత్తరం రాసి పంపేడు. మల్లన్నమంత్రి వెంటనే తన సలహాను వివరంగా రాసి పంపించాడు.

చక్రవర్తి వెంటనే ఆ దొంగను విచారణచేసి మర్నాడు దొంగను ఉరితీయవలసినదిగా ఆజ్ఞాపించాడు. సైనికులు వెంటనే ఆ దొంగను ప్రత్యేకమైన జైలుకు మార్చేరు. మర్నాడే తనను ఉరితీస్తారని తెలిసినా కూడా దొంగ యేమీ సమాధానం యివ్వలేదు.

ఆ రాత్రి దొంగను బంధించిన గదికి కాపలాఉన్న సైనికులు ఇద్దరూ పులిమేక ఆడడం ప్రారంభించారు. ఆటలో వాళ్లిద్దరకూ పట్టుదలలు వచ్చి కొట్టుకొనడం ప్రారంభించారు. ఆఖరుకు ఆ దెబ్బలాటలో యిద్దరు సైనికులూ కూడా స్పృహతప్పిపోయి పడిపోయారు.

గది తాళాలు మొలలోఉన్న సైనికుడు గది గుమ్మం దగ్గర పడిపోయాడు. వెంటనే గది లోపలఉన్న దొంగ తలుపు పూచల్లోనుంచి చెయ్యి యివతలకు చాపి తాళాలను తీసికొన్నాడు. తరువాత దొంగ గదిలోపలనుంచే తాళంతో తలుపు తెరచుకొని యివతలకు వచ్చాడు. అక్కడ ఉన్న తాడు సహాయంతో దొంగ జైలు గోడను దాటి పారిపోయాడు.

జైలు గోడ అవతల దొంగకోసం వేచియున్న భటులు దొంగకు తెలియకుండా అతన్ని అనుసరించారు. దొంగ సరాసరి తమ ముఠా ఉన్న ప్రదేశానికి చేరుకొన్నాడు. వెంటనే సైనికులు ఆ ప్రదేశాన్ని చుట్టుముట్టి దొంగలనందర్ని బంధించివేశారు. మల్లన్నమంత్రి సలహాను పొగడుతూ చక్రవర్తి ఉత్తరం రాశాడు. ●



జరిగిన కథ

కళ్యాణి గవర్నమెంటు హాస్పిటల్లో డాక్టరు. ప్రిస్క్రిప్షన్లకంటే ఆమెకు సంతకాల గొడవే ఎక్కువ. మతి చాంచల్యంతో ఒక పిల్లవాడ్ని హత్య చేసిందన్న నేరారోపణపై, పోలీసు ఉద్యోగి ఒకామెను కళ్యాణివద్దకు తీసుకొచ్చాడు. కళ్యాణి ఆమెని పరీక్షించింది. ఆమె పేరు సరళ. చేతులో గుడ్డలమూటని పసిబిడ్డలా కాపాడుకుంటోంది! కళ్యాణి ఆమెమీద ఎంతో జాలిపడింది. స్నేహితురాలు లాయరు శాంత సహాయాన్ని కోరింది. మర్నాడు ఇద్దరూ కలిసి సరళని చూట్టానికి పిచ్చాసుపత్రికి వెళ్ళారు. కాని, సరళ దగ్గర్నుంచి ఎక్కువ వివరాలు సేకరించలేక పోయారు. శాంత ఆమె తరఫున కోర్టులో వాదించడానికి వకాల్తా పుచ్చుకుంటుంది. నందూరులో సరళ చెప్పిన పంతుల్ని గురించి సమాచారం కొంత సేకరించారు. పంతులు కోర్టుకి రావడానికి ఒప్పుకుంటాడు.

6

కోర్టు జనంతో క్రిక్కిరిసి లాడుతూంది. శాంత పంతుల్ని ఒక పక్కగా పిల్చింది. 'మీరేం దాచకుండా తెలిసినది తెలిసినట్టు చెప్పండి మనకేం ఫరవాలేదు. ఎంత చట్టాలూ కట్టు బాట్లూ అయినా మానవత్వపు పరిధులను అతిక్రమించి శిక్షించలేవు సరళతో అన్నీ చర్చించారా ?'

'మనిషి బాగా కృంగిపోయింది. ఏమాత్రం జీవించాలన్న ఆశ లేనట్టు ఉంది. అయినా నా చేతనైనంత ధైర్యం చెప్పాను. ఇకపై భగవంతునిదే భారం. నేను చెప్ప దలచుకొన్నది చెప్పే వ్యవధి ఉంటుందంటారా?' అడిగాడు పంతులు.

'ఉంటుంది ఎన్ని రోజులయినా ఫరవాలేదు ఆ భారం నాకు వదిలేసి మీ ధోరణిని మీరు చెప్పదలచినది చెప్పండి' అంది శాంత.

'మీ మేలు ఈ జన్మకి మరువలేను మీరే వచ్చి చెప్పకపోతే యీ మాత్రపు కుతూహలం ప్రదర్శించకపోతే సరళ ఏమై పోయేదో ఆ స్థితి తలచుకుంటే కూడా భయం వేస్తూంది కోర్టు ఏమైన ట్టుంది?' అడిగాడు పంతులు.

కోర్టు ప్రారంభం అయింది జనసందోహపు మాటల ఘోష మాటుమణిగింది—హఠాత్తుగా.

పైకి మాట్లాడకపోయినా నెమ్మదిగా మాట్లాడుతూ ఉండడంతో నిశ్శబ్దంలో సముద్ర ఘోషలాగా వినిపిస్తూంది. నిశ్శబ్దంగా ఉండమని హెచ్చరిక వినిపించాక గాని ఆ ధ్వని తగ్గలేదు.

కోర్టు ఆచారాల అమలు జరిగింది. శాంత తన కేసు ముందుకి తోస్తూ 'నా ముఖ్య సాక్షిగా పంతులు అనే వ్యక్తిని నిలబెడుతున్నాను' అని కోర్టువారికి తెలియ చేసింది.

పంతులు బోనులోకి ఎక్కి ప్రమాణ స్వీకారం చేశాడు.

'కోర్టువారు అనుమతిస్తే నేనీ పిచ్చి దాని జీవితానికి సంబంధించిన వివరాలన్నీ తెలియచేస్తాను. ఆ గాథ విన్న తరువాత ఈ హత్యానేరం పరిశీలించమని ప్రార్థిస్తున్నాను' అన్నాడు.

'ఈ కేసుకి ఆ వివరాలన్నీ అవసరం అంటారా?' అంటూ అడ్డుప్రశ్న వేశాడు అవతలి న్యాయవాది.

'అవసరమనే నేను భావిస్తున్నాను. కోర్టువారు కూడా అలాగే యీ సాక్ష్యం స్వీకరించాలని కోరుతున్నాను ప్రస్తుత నేరారోపణకి ఈ గాథ ప్రాతిపదిక కావాలి కదా' అంది ధైర్యంగా శాంత.

'ప్రొసీడ్' అని కోర్టు అనడంతో పంతులు ప్రారంభించాడు. కోర్టులో కూర్చున్న ప్రేక్షకులు నిశ్శబ్దంలో మునిగి పోయారు. అసలు కోర్టు కూర్చుందా లేదా అన్నంత నిశ్శబ్దం ఆవరించింది—

'ఇది ఆరుసంవత్సరాల క్రిందటి సంగతి—ఏటి ఒడ్డు కలకల లాడుతూంది

తెల్లవారుఝామున కూసే పక్షులతో పోటీపడుతూ ఆడంగులు కబుర్లు చెపుతున్నారు చింతపండు ఇసకా వేసి బిందెలు తళతళ తోముతున్నారు. తెల్లగా తోమిన బిందెతో కోవెల పెరటిదారిన నడుస్తూంది సరళ.

పద్నెనిమిది సంవత్సరాల పడుచుపిల్ల సరళ. చంకనున్న బిందెలాగే ఒంపులు తిరిగిన శరీరం ఆ వచ్చీరాని ఎండలో వింతగా మెరుస్తూంది నీళ్ళలోనికి పరికిణీ సగం తడిసి కాళ్ళకి అడ్డుపడుతూంది తలెత్తి చూడకుండా కోవెల పెరటి గుమ్మంకేసి గబగబ నడుస్తూంది సరళ.

కోవెల ప్రాంగణంలోనే కాపురం

ఉంటున్న అబ్బాయి స్నానానికి బయలు దేరాడు. పెరటి గుమ్మందాటి పదిఅడుగులు వేశాడో లేదో సరళ ఎదురుగా రావడం కనుపించింది. ఆమె నడుస్తున్న తీరు చూస్తూ అక్కడే నిలబడిపోయాడు.

మరీ దగ్గర పడ్డాకగాని తలెత్తి చూడ లేదు సరళ. అతను తనకోసే చూస్తున్నాడని తెలిసి సిగ్గుపడింది.

'దారి తప్పుకోకూడదూ, కొంచెం ఉంటే బిందెతోసహా క్రిందపడేదాన్నే' అంది

బరువుతో నడచివచ్చిన అలసటకి నుదుటి మీద ముత్యాల్లాగా చెమట చేరింది. తడిసిన ముంగురులు ముఖంమీదా చెంపలమీదా అంటుకుపోయినట్టు ఉన్నాయి.

'ఏమిటి విశేషం! ఈవేళ చాలా పెంద రాడే వచ్చేసేవు!' నవ్వుతూ దారికి అడ్డు తొలగాడు.

'విశేషమే మరి. ఈవాళ ఇంట్లో చాలా పని ఉంది' అంది సరళ ముందుకి అడుగు వేస్తూ.

వెనక్కిమళ్ళి సరళ వెనకనే నడవడం ప్రారంభించాడు.

'నాతో చెప్పకూడదా ?'

'చెప్తే వేళాకోళంచేస్తావు' సిగ్గుతో చెంపలు కందడం కళ్ళారాచూశాడు అతను.

వెనక్కి తలతిప్పి ఓరగా అతనికేసి చూసి ఊరుకుంది సరళ.

'ఫరవాలేదు చెప్పు. లేకుంటే గుళ్ళోంచి బయటికి రానివ్వను' అన్నాడు అతను.

ఇద్దరూ ఒకరి వెనక ఒకరుగా గుడి ఆవరణలోకి ప్రవేశించారు.

'నన్ను చూసుకుందుకు ఎవరో వస్తున్నారుట' అంది మెల్లిగా. చంకలో బిందె క్రిందికి దించింది. కండువా కొంగుతో ముఖం తుడుచుకుంటూ అతని ముఖంలోకి చూసింది.

'నిజంగానా ? నిజంగానా సరళా ?' ఆత్రంగా సరళని తనవైపు తిప్పుకుంటూ అడిగాడు.

'నిజంగానే. తాతగారికి ఎంతో ఆనం దంగా ఉంది. కట్నం కానుకల ప్రసక్తే తేలేదుట వాళ్ళు' తలవంచుకుని తనలో తనుగా అంది సరళ.

'మరి మన సంగతి ?' వంచిన సరళ ముఖం పైకిఎత్తుతూ అడిగాడు.

విశాలమైన అకళ్ళమీద నీటి పొర స్పష్టంగా కనబడుతూంది.

'సరళా ? మరి మనసంగతి?' ఆమె భుజాలుపట్టుకుని కుదిపినంతపని చేశా డతను. ఏదో తెలియని అనుమానంతో అతని హృదయం త్వరగా కొట్టుకుం టూంది.

'చెప్పు సరళా ? మరి మన సంగతి?' రెట్టించి అడిగాడు.

'ఏం చెప్పమంటావు ? ఇన్నాళ్ళకి వాళ్ళంతా కోరిన పెళ్ళికొడుకు వస్తున్నాడు.



నాగోడు ఎవరు వినిపించుకుంటారు! ఏమని చెప్పమన్నావు?' కంఠస్వరం దుఃఖంతో పూడుకుపోకపోయినా కళ్ల వెంట నీళ్లు కారుతున్నాయి సరళకి.

'పోనీ నేను వచ్చి అడుగుతాను. నువ్వు సరే అంటే చాలు. ఎప్పటి కప్పుడు నువ్వే అడ్డు పెడ్తున్నావు' నిస్పృహాయత ధ్వనిస్తూ అన్నాడు అతను.

'అన్నింటికీ టైము దాటిపోయింది. నువ్వేం చెయ్యలేవు.'

'ఏమిటి సరళా నువ్వు అనేది? తాతగారేం పెద్ద పులా? నేనేం తక్కువనీ? అడిగితే తప్పకుండా ఒప్పుకుంటారు సరళా. నన్ను అడగనీ.' ప్రాధేయ పడుతున్నట్టు అన్నాడతను.

'వద్దు. నువ్వసలు ఈ యింటి చుట్టుపక్కలకి రావద్దు. నీ లాంటి సహృదయులకా చుట్టుపక్కల కూడా చోటు లేదు.' రెండు చేతులతోనూ ముఖం కప్పుకొంటూ అక్కడే కూర్చుండిపోయింది సరళ.

ఆమె పక్కగానే అతనూ కూర్చున్నాడు. కొద్దిగా తల నిమిరాడు. ఆమె ముఖం మీది చేతులు తీసి మృదువుగా తన చేతితో పట్టుకున్నాడు.

'అలా అనకు సరళా! నిన్ను పోగొట్టుకొని నేనెందు కిక్కడ? నాలో ఈ ఆశలు ఎందుకు పెంచావు? నీకు ధైర్యం లేదు నన్ను ధైర్యం చెయ్యనియ్యవు. నన్నెందుకిలా క్షోభ పెడుతున్నావు?' ప్రశాంతంగానే అడిగినా అతని హృదయంలోని ఆవేదన అర్థం కాకపోలేదు సరళకి.

'నీకు తెలియదు. నువ్వు ఉత్త అమాయకుడివి. [illegible], సిన్సియారిటీ ఎవరికి కావాలి? వెనకాల [illegible] ఉండో కావాలి. ఒక సెంటు భూమైనా ఉండాలి. అది పండినా పండకపోయినా ఫరవాలేదు. అది వుంటే ఆస్థిమంతుడి కింద చలామణి అవుతావు. అలాంటి వాళ్లకి ఏమని చెప్తాం చెప్పు? నేను ప్రేమించాను — అంటే వాళ్లకి అర్థం కాదు. అర్థం చేసుకోవలసిన అవసరం లేదు.'

'అలా అని తెలిసి నా జీవితంతో చెలగాటం ఆడతావా?'

'లేదు లేదు. నన్ను అంతమాట అనకు. నేనెంత నిస్సహాయురాలినో తెలిసే నువ్వు యిలా అంటావా?' అతని చేతిమీద ముఖం ఆన్చుకుంటూ దీనంగా అడిగింది సరళ.

'చిన్నప్పుడే తల్లిని పొట్టన పెట్టుకున్నా నన్నారు. నాన్నగారి అనుమానాలు, హింస పడలేక అమ్మ నూతిలో పడితే దాని ఫలితం నేను అనుభవిస్తున్నాను. తనకేం పట్టదని నాన్న వదులుకున్నాడు. అందరు ఆడపిల్లలు వయస్సొచ్చాక తల్లితండ్రులకి భారం అవుతారు. నేను మటుకు పుట్టిన దగ్గరనుంచీ అందరికీ గుండెలమీద కుంపటినే అయ్యాను!...పెళ్లి చెయ్యడం వాళ్ల బాధ్యత. తరవాత నా జీవితంతో వాళ్లకి ఏవిధం అయిన సంబంధం వుండదు కదా.'

'అంచేత యజ్ఞపశువులాగా తలవంచి నిలబడతావా?...ఇన్నాళ్ళుగా మనం కట్టుకున్న ఊహాసౌధాలు ... అల్లుకున్న పంచవన్నెల కలలు అన్నీ మరచిపోయావా సరళా?'

'బహుశా అవే నా కెలాంటి జీవితాన్నైనా ఎదుర్కొనే ధైర్యాన్ని యిస్తాయేమో! అలాంటి మంచి ఊహలు, మనస్సుకి నెమ్మది తెచ్చే తలపులు నాకు అవసరం రావచ్చు. నే వెడతాను. ఇంట్లో చాలా పని వుంది' అంది లేవడానికి ప్రయత్నిస్తూ సరళ.

'నే నీవాళ తాతగారిదగ్గరికి వచ్చి అడిగి తీరతాను' నేను ఊరుకోలేను సరళా. ఊరుకోను. ఇక నువ్వేం చెప్పినాసరే,' అన్నాడు ఆవేశంగా.

'వద్దు. లాభంలేదని తెలిసిపోయింది. ఈ పెళ్లినా కెలాగేనా ఒప్పుకుంటే చాలు అన్న ధోరణిలో వున్నారు యింట్లో అందరూ. నిన్ను అనవసరంగా మాట్లాడినా, అవమానించినా నా ఈ మూగబాధకి ఆజ్యం పోసినట్లే అవుతుంది. నామీద అభిమానం ఉంచి రావద్దు'. లేచి నిలబడింది సరళ.

'నువ్వు నిజంగానే చెప్తున్నావా? నేను వచ్చి అడగవద్దా?'

'వద్దు రావద్దు. నేను గుండె రాయి చేసుకున్నాను. దాన్ని నీ ప్రేమతో అభిమానంతో కరిగించాలని చూడకు. ఈ ఇంట్లో చేసేపని ఇంకో యింట్లో చేసుకుంటాను. అంతకుమించి నా అంతస్తు పెరుగుతుందనుకోను. నాది నష్టజాతకం అని తెలిసే స్వర్గానికి నిచ్చెనవేయాలని చూశాను!' చిన్నపిల్లలాగా మణికట్టుతో కళ్లు తుడుచుకుంటున్న సరళ ఆ క్షణంలో దెబ్బతిన్న లేడిలాగా కన్పించింది అతనికి. ఈ పిల్లకెందుకింత నిస్పృహ? అనుకున్నాడు.

'సరళా నా కేసి చూడు' అంటూ తన వైపు తిప్పుకొన్నాడు.

నీళ్లు నిండిన కళ్లు తిప్పి అతని కేసి చూసింది సరళ.

ఆప్యాయంగా గుండెలకి అదుముకున్నాడు అతను.

ఆ క్షణంలో వారిద్దరికీ కాలం స్తంభించింది.

'మన జీవితాలు సంతోషప్రదాలు చేసుకోవాలంటే మనమే ప్రయత్నించాలి. చూస్తూ చూస్తూ అవకాశం జారవిడుచుకుని జీవితాంతం బాధపడ్డంలో అర్థం ఏముంది చెప్పు?' ఆమె జుట్టు సవరిస్తూ చివరిసారిగా ఒప్పించాలని అడిగాడు అతను.

'మన స్నేహం మన ప్రేమ, అన్నీ సుందరస్వప్నాలే. అవి ఈ గాలి పోటుకి ఆగవు. నాకూ ఒక హృదయం ఉంటుందనుకుందుకు వాళ్లు నన్నెప్పుడైనా మనిషిగా చూస్తే కదా? నీ పిచ్చిగాని మనం పెళ్లిచేసుకుంటామంటే తాతగారు అగ్నిహోత్రుని అవతారం ఎత్తుతారు. లాభం లేదు. ఇన్నాళ్లూ భరించిన ఈసడింపులు తిట్లు దీవెనలు భరించే సహనం పోయింది నాకు. ఈ నరకంలో నీ స్నేహం ఒక్కటే నాకు మనశ్శాంతి నిచ్చింది.

ఈ నరకం నా కెలాగా జీవితాంతం తప్పదు. అందుకే నీ మమత నాకో చల్లని తలపుగా ఉండి ఓదార్పు నిస్తుందిలే. వెడతాను ఇంట్లో నా పెళ్లివారి రాకకి నేనే ఎన్నో సిద్ధం చేయాలి.'

అని బిందె ఎత్తుకుంది సరళ.

నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాడు అతను.

వెనక్కి తిరిగి చూడకుండా నడిచి వెళ్లిపోయింది సరళ.

స్నానానికి వెడదామనుకున్న అతను తన గదిలోకి వెళ్లి పడుకున్నాడు అతను. జీవితంలోంచి మనశ్శాంతి శాశ్వతంగా దూరం అయింది అనిపించింది అతనికి. అలాగే పడుకుని తన భవిష్యత్తు తలపోసుకోసాగాడు. కరిగిపోయిన మందర స్వప్నం తిరిగి ఏర్పి

హోరాంతా తాపత్రయు పడ్డాడు. కాని మనోఫలకం మీద మంచుపొర కమ్మి దేన్నీ స్వచ్ఛందంగా కనబడ నివ్వలేదు. ఏ కోర్కె నెరవేరడం కోసం ఈ ఊరు నంటిపెట్టుకుని ఉన్నాడో అది కాస్తా వదిలి రాలిపోయింది. ఇక ఇక్కడ అంటిపెట్టుకుని ఉండవలసిన పని లేదు అనుకున్నాడు.

ఆ రోజంతా ఏ పనీ చేయ బుద్ధి కాలేదు. ఉన్న పళ్ళు తిని భోజనం ఆయిందనిపించాడు. ఎన్నో సార్లు అనిపించింది — ఒకసారి వెళ్ళి తాతగారిని చూసి రావాలని.

ఆడది

కాని అలా చేయడం వల్ల సరళకే బాధ ఎక్కువ అవుతుందేమో అన్న అనుమానంతో—బలవంతాన వెళ్ళాలన్న కోర్కెను అణచుకున్నాడు.

సాయంత్రం అయేసరికి చిన్న పెట్టెలో బట్టలు సర్దుకున్నాడు. కొంతకాలం పాటు ఈ ఊరు వదిలితే తప్పించి ఈ కనబడని గాయం మానదు అనుకున్నాడు. పెట్టె సర్దడం పూర్తి చేసి సామానులు సరిగ్గా కట్టి పెట్టేస్తున్నాడు. గుమ్మం దగ్గర అలికిడి అయినట్టు అనిపించి తిరిగి చూశాడు. సరళ నిలబడి వుంది. మూర్తీభవించిన శోకదేవతలాగా ఉంది. అతన్ని చూస్తూనే పరుగున వచ్చి అతని హృదయానికి బల్లిలాగా అతుక్కుపోయింది.

'మనం వెళ్ళిపోదాం పద. ఎక్కడికైనా సరే!' అంటూ పదే పదే అనడం మినహా ఇంకో మాట అనలేదు.

'సరళా, ఎందుకిలా వచ్చావు? నన్ను ప్రలోభ పెట్టడానికి కాకపోతే ఏమిటిది ?' అనుకోకుండానే అతని కంఠంలో తీవ్రత ధ్వనించింది.

ముఖం ఎత్తి అతని ముఖంలోనికి చూసింది సరళ.

'ఏమైంది ? ఎందుకిలావచ్చావు ?' అడిగాడు.

'వాళ్ళు వచ్చివెళ్ళారు. నీకు తెలియదు. కనీసం నువ్వు ఊహించనైనా ఊహించలేవు. నే నెంత జీవం చచ్చిఉన్నా ఈ పెళ్ళిచేసుకోలేను. మనం ఎక్కడికైనా వెళ్ళిపోదాం పద' అంటూ అతని ఛాతీమీద వాలి భోరున ఏడ్చింది సరళ.

'కొద్దిగంటల క్రితం ఎంతో ధైర్యంగా ఏమన్నావో మరిచిపోయావా సరళా ? 'మన కోరికలన్నీ అలా కలల్లాగే ఉండిపోనిద్దాం' అన్నావే. 'నా జీవితం ఇంతే నన్ను మరిచిపో' అన్నావే ఆమాటలు నాగుండెల నెన్నిముక్కలు చేశాయో నువ్వు ఆలోచించలేదు.'

'అవన్నీ జ్ఞాపకం చెయ్యకు. వెళ్ళిపోదాం. ఈ నికృష్టపు మనుషుల నీడకూడా పడని చోటు ఎక్కడేనా ఉంటే అక్కడికి వెళ్ళిపోయి హాయిగా ఉందాం నామాట కాదనకు' అంది సరళ.

'అప్పుడు నువ్వు లేచిపోయావు అని నింద వేస్తారు. ఈ ఊళ్ళో ఎంతో మంచివాడని పేరుతెచ్చుకున్న నా పేరు బురదలో కలిసిపోతుంది. దొంగతనం ఎందుకు ? తిన్నగా వెళ్ళి తాతగారిని అడుగుతాను' అన్నాడు అతను.

'వద్దు వద్దు. ఆపనిచేయకు. చూచాయగా మన సంగతి తాతగారు గ్రహించక పోలేదు. నే నీ పెళ్ళి చచ్చినా చేసుకోను అంటే ఏమన్నారో తెలుసా? గుమ్మంతిగి కోపింతో

ళక్కకివెడితే కాళ్ళు విరిచేస్తాను' అన్నారు. వద్దు. నిన్ను ఎలాగేనా పంపించేస్తారు. తన్నిస్తారు. చంపించినా చంపిస్తారు. ఎందుకు గొడవ ? రెండోకంటపడకుండా వెళ్ళిపోదాం' ప్రాధేయపడింది సరళ.

బ్రతిమాలింది.

ఏడ్చింది.

కాని అతనికాపని సరైనది, ఆదోవ కోరుకోతగ్గది అని తోచలేదు.

'తాతగారితో చెప్పి వప్పించే భారం నేను వహిస్తాను. నీ కెందుకు భయం?' అన్నాడతను.

దాని కామె ఒప్పుకోలేదు.

చివరికి బలవంతాన యింటికి పంపించేశాడు సరళని.

వెళ్ళేముందు ఆమె ముఖం జన్మలో మరచిపోలేదు. వెళ్ళేముందు ఆమె నవ్విన చిరునవ్వు అతని మనోఫలకం మీదనుంచి చెరిగిపోనే పోదు.

'నే నెలాంటి బ్రతుకు బ్రతికినా చివరికి నీ దగ్గరికి వస్తాను' అని శపించినట్లు అనేసి వెళ్ళింది సరళ.

మనస్సంతా చెయ్యివేసి కలిపినట్లయిపోయిం దతనికి.


'భగవాన్ ఎక్కడ ప్రశాంతి చిక్కుతుంది!' అనుకున్నాడు.

బాగా సాయంత్రం అయింది. త్వరత్వరగా చీకటులు అలముకుంటున్నాయి. ఒకటీ అరాగా ఊళ్ళో దీపాలు వెల్గుతున్నాయి. కొండ వెనక ఎర్రవి వెల్గు మాస్తుండగా తగ్గిపోతూంది. ఇంటితలుపు తాళంవేసి చిన్న పెట్టె చేతో పట్టుకుని బయటికి నడిచాడు అతను.

రెండు సంవత్సరాలుగా పెనవేసుకున్న ప్రేమలత విడదీయడంతో చిక్కులుపడి తెగిపోయింది.

మళ్ళీ ఎప్పటికి ఇటు రావడం? అనుకుంటూ ఊరుదాటి రోడ్డువైపు నడిచాడు—కాస్సేపు నిలబడితే తుని వెళ్ళే బస్సు వస్తుందని...

(ఇంకా ఉంది)



మార్కోపోలోకు వీలులేదు, కాని మీరు

స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులను వెంటగొనిపోవచ్చును పాపం మార్కోపోలో ! స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులను ఎప్పటికీ వెంట గొనిపోజాలడు. నిజమే కావచ్చు. కాని మీరు కొనిపో గలరు. భారతదేశంలో ప్రయాణం సాగించినా లేక విదేశాలలోనైనా సరే. స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులు ప్రయాణంలో రక్షణ కలిగించే నిమిత్తం ఈ నాటి ప్రయాణీకుల కోసం సృష్టింపబడినవి. మార్కో మరియు తదితరులు ఈ రక్షణను ఎప్పటికీ పొందియుండ లేదు.

కమీషన్ లేదు

ఇంకా విశేషమేమనగా, స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులు కమీషను లేకుండా ఇవ్వబడుచున్నవి. అవి రూ. 50 మరియు రూ. 100 విలువ తరగతులలో లభించుచున్నవి. ఇచ్చట మరియు విదేశములందును గల బ్యాంకులు, విమానాశ్రయములు, హోటల్సు మరియు షాపులయందును మీరు వాటి సొమ్మును తీసుకోవచ్చును. సురక్షితం, భద్రం మరియు అనుకూలం. వాటిని కోల్పోయినయెడల వాటి విలువ సొమ్మును సులభంగా తిరిగి పొందవచ్చును.

క్రెడిట్ కార్డులు కూడా

ఆమోదిత ఖాతాదారులకు మా క్రెడిట్ కార్డు ఇవ్వబడుట ఇంకనూ మరియొక సదుపాయం. ఈ కార్డును ఇచ్చుట వల్ల భారతదేశమందంతటా గల స్టేట్ బ్యాంకు యొక్క 2100 బ్రాంచీలలోను మరియు దాని అనుబంధ బ్యాంకులలోను దేనియందైనా సరే నియమిత మొత్తం వరకు మీ చెక్కులకు తక్షణం మరియు ఒక్క రోజునే మీరు సొమ్మును తీసుకోవచ్చును.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

S. 175 TEL

వారఫలం

8-12-67 శుక్రవారం మొదలు 14-12-67 గురువారం వరకు

మేషం: కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమకలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగ ఉంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. అధికవ్యయం జరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మిధునం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సాహసముతోకూడిన వ్యవహారాలు వారం ఆఖరులో లాభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కర్కాటకం. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో అనుకూలవార్తలను వింటారు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విలాసవస్తువులు కొంటారు.

సింహం. పూర్తిగా నెరవేరేవరకూ యే వ్యవహారాన్ని నమ్మడానికి అవకాశం లేదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: వృత్తివ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగ ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

తుల: వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. వృత్తిలో ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

వృశ్చికం: సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసివస్తుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకరం చేయగలరు. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగ సాగుతాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగ నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయవ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కుంభం: మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు. నూతన వ్యవహారాలు లాభించగలవు. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగ ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తల్సుకొంటారు.

మీనం: వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. అధికవ్యయం జరుగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

—మహేష్

ఆపరేషన్‌లో నేను చావలేదా డాక్టర్? చచ్చిపోయానేమోననుకున్నా—



స్నేహపరుడు



సుభద్ర

రాధ మెల్లగా లోపలకు అడుగు పెట్టింది. చేతులు కళ్ల కాన్చుకుని వాలు కుర్చీలో పడుకున్న మాధవ్ కళ్లువిప్పాడు.

అతనిని చూపి కొంచెం ఆశ్చర్యంగా, 'అప్పుడే వచ్చేసారే మీరు ?' అంది.

'ముందరేం రాలేదు. మామూలు వేళకే వచ్చాను. నీకు టైంకూడా తెలియట్లేదు కాబోలు' అతని కంఠంలో అప్రసన్నత ద్యోతకమయింది.

'ఎక్కడ్నించిట రాక ? మురళీ యింటి దగ్గర్నుండేనా ?'

'అవునండీ. పాపం గోపీ, పాప వదలి పెడ్తే ఒట్టు. వాళ్లని మరపించి వచ్చే సరికి ఆలస్యమయి పోయింది కాబోలు.'

'ఎంతసేపూ వాళ్ల గొడవేకాని, యింటి దగ్గర ఒక మొగుడు ఉన్నాడూ, ఇంటికి అలిసిపోయి వస్తాడూ అన్న ఆలోచనే ఉండదేమో ?'

అతని కుర్చీ ప్రక్కనే స్టూలు మీద కూర్చుంటూ, ఆ మాటలకు నొచ్చుకుంది రాధ.

'ఛా అవేమి మాటలండీ. వాళ్ళు పాపం యింకా చిన్నపిల్లలు. జ్ఞానమైనా రాలేదు. జాలివేస్తుంది యెవ్వరికైనా, యింత చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకున్నారంటే మురళిని చూస్తే అతనిమటుకు అతను యెప్పుడూ పిచ్చెక్కిపోయి నట్టుంటాడు'

'అయితే మటుకు, అస్తమానూ నువ్వక్కడికెడ్తే యేం బాగుంటుంది ?'

రాధ తెల్లబోతూ చూచింది. 'ఛీ ఛీ. మీరేనా యిలా అంటూంట ? ఎలా అనగలిగారు ? మురళి యెవరికి క్రొత్తవాడు ? అతడూ, హేమా ప్రేమించి పెండ్లిచేసుకుని విషయం యెవరికి తెలియదు ? పైగా మీరు ఆ అభాగ్యుడికి ఒకానొకప్పుడు ఆప్త మిత్రులేమోకదా' కొంచెం అసహ్యం వ్యక్తపరుస్తూ అంది.

అనవసరంగా మాటజారేనే అని బాధపడ్డాడు మాధవ్. పొరబాటున జారిపోయింది. ఇంక వెనక్కు తీసుకునేందుకు వీలులేదు. సర్దుకొనేందుకు ప్రయత్నించ సాగాడు.

'అదికాదు రాధా...'

రాధ విదిలించేసింది. 'ఏదికాదు ? మీలో యీ భావం ఉదయిస్తుందని కూడా నే సనుకోలే దసలు. ఎంత స్వార్ధపరులు ? ఎన్ని కబుర్లు చెప్తారు ? మీకు మొదట్నించీ మురళికీ, నాకూ ఉన్న సన్నిహితం తెలుసును. అయినాకూడా యిలా అన్నారంటే...'

'సరే, ఏదో ఒకమాట జారితే, దాన్ని గంటల తరబడీ పీకడం తెలుసు. వచ్చేసరికి యింట్లో యెలానూ లేవు. వచ్చిన తర్వాతైనా కాస్త కాఫీచుక్క పోసే దిక్కైనా లేదు' విసుక్కుంటూ లేచాడు.

'బాగానే త్రిప్పేసారు. కాఫీ తీసుకొస్తా దుండండి' లేచివెళ్లింది రాధ.

తనన్నమాటకు నిజంగానే బాధపడ్డాడు మాధవ్. తను నిజంగా స్వార్థపరుడే. మాధవ్, రాధ, హేమ, మురళీ కాలేజీలో క్లాసుమేట్సు. హేమకు తల్లీ, తండ్రీ యెవ్వరూ లేరు. రాధ వాళ్లింట్లో ఉండి చదువుకునేది. మురళి వాళ్లకు చిన్నప్పట్నించీ సహవిద్యార్థి. బియ్యే చదువుతుండగా మురళి స్నేహితుడుగా తను పరిచయం చేయబడ్డాడు వాళ్లకు. మురళికిచ్చే చనువు తన కివ్వట్లేదేనని, ఒక్కోసారి బాధపడేవాడు కూడా.

అప్పట్లో హేమా మురళీ ప్రేమించుకున్నారనే విషయం కూడా తెలియదు తనకు, మురళి యింట్లో యెదిరించి, హేమను పెళ్లి చేసుకునేదాకా.

పెద్దల ఆశీర్వచనాలూ, అనుమతీ లేకుండా చేసుకున్నందుకు యిద్దరూ ఉద్యోగాలు చేసుకుంటూ ఉండేవారు. ఒక్కయేడాది తిరిగేసరికి గోపీ పుట్టాడు ఎమ్. ఏ. పాసయి తిరిగివచ్చిన మాధవ్‌కి పెద్దలే రాధతో వివాహం నిశ్చయం చేసారు. ఇద్దరూ ఒప్పుకొన్నారు. హేమా, మురళీల ఆనందం చెప్ప నలవికాదు. గోపీకో చిన్న చెల్లాయో, తమ్ముడో, పుట్టబోతున్నట్లు తెలిసింది.

'ఇంక ఆనకట్ట వేస్తే బాగుంటుందేమో?' అని తను సూచిస్తే, మురళి నవ్వేసాడు.

'ఏమో, మా బాధ్యత అయిపోయింది. ఇంక రాధది వంతు. మా అబ్బాయికో చిన్న అమ్మాయినీ...' రాధ గట్టిగా గిల్లేసరికి ఆపేసింది హేమ.

రాధ సిగ్గుతో ముఖం యెర్రగా చేసుకుంటూంటే ముగ్ధుడై చూసాడు తను. కానీ అంత ఆనందంగా సాగిపోయే సంసారంలో యిలాంటి చిక్కు లొస్తాయని యెవరనుకున్నారు ?

నాలుగేళ్ల గోపీని, రెండేళ్ల పాపనీ, అప్పగించి, నిస్సహాయంగా మురళిని వదిలేసి, చూపుల్తోటే తననూ, రాధనూ ప్రార్థించి శాశ్వతంగా కళ్లుమూసింది హేమ.

అప్పట్నించీ మురళి మనుష్యులలో పడటానికి చాలాకాలం పట్టింది. అప్పుడు వచ్చారు, మురళీ తల్లిదండ్రులు పీడ వదిలిపోయినందుకు మనసులో సంతోషిస్తూ, ఇప్పటికైనా తమ మాట విని, తాము నిశ్చయించే రెండవపెళ్లి చేసుకోమని. అసహ్యంతో వాళ్లముఖం కూడా చూడలేదు మురళి. తననూ, రాధనూ కూడా చెప్పి చూడమని వెళ్లిపోయారు వాళ్లు యేం చేయలేక. నిర్లిప్తంగా బ్రతుకుతున్న మురళిదగ్గరకు వెళ్లి సాహసించి ఒకసారి చెప్పాడు పిల్లల కోసమైనా యింకో పెండ్లి చేసుకోమని.

సూటిగా చూసాడు తనవైపు. 'మధూ! ఇంతేన్రా మమ్మల్ని అర్థం చేసుకుంది? హేమ స్థానంలో యింకొకళ్లని చూడలేనురా, అసలు ఊహించలేను కూడా'

గొంతు గద్గదమైపోతోంటే, అక్కడ్నించి వేగంగా వెళ్లిపోయాడు.

ప్రక్కనే ఉన్న రాధ కళ్లనీళ్లు తుడుచుకుంటూ అంది, 'కొన్నాళ్లదాకా ఆ ప్రస్తావన లేకండి అతను సర్దుకున్న తర్వాత ఆలోచిద్దాం. అందాకా పిల్లల్ని మనం చూద్దాం.'

పిల్లలతో తమింటికి వచ్చేయమన్నారు. వినలేదు మురళి.

'నీకు కూడా యీ వూర్లోనే ఉద్యోగమయిందని, రాధ, నువ్వూ యిక్కడికి వచ్చేస్తారని యెంత పొంగిపోయింది హేమ? అప్పుడు స్వంత యిల్లేకదా అని నువ్వూ, రాధ రమ్మంటేనే రాలేదు హేమ. ఇప్పుడామాట తోసివేయలేనురా' ఇదీ సమాధానం.

అప్పట్నించీ యింట్లో పిల్లలకూ, తనకూ ఒక మనిషిని పెట్టుకున్నా, రోజూ వెళ్లివస్తుంటుంది రాధ. రాధను చూడగానే, 'ఆంటీ' అంటూ వచ్చేస్తా రిద్దరూ.

మాధవ్ నిట్టూర్చాడు. అన్నీ తెలుసు తనకు. అయినా యెంతకాల మిలా?

మొన్నటికి మొన్న.........

మాధవ్ లేచేటప్పటికి, రాధ దిగులుగా కిటికీలోంచి బయటకు చూస్తూ నుల్చుంది. వెనకాతలగా వెళ్లి భుజాలమీద చేతు లేసాడు.

ఉలిక్కిపడి వెనక్కు తిరిగిన రాధ కళ్లనిండా నీళ్లు.

గాభరాగా చూచాడు మాధవ్. 'ఏమయింది రాధా?' ఆత్రంగా అడిగేడు.

'ఈవేళ హేమ పుట్టిన రోజండీ! నేనూ, అదీ, మురళీ కలిసి సరదాగా గడుపుకునే వాళ్లం. ఫైనలియేరులో మీరు కూడా వచ్చారు కదూ!'

మాధవ్ నిట్టూర్పు విడిచేడు.

'ఛా, అందుకోసం యేడుస్తారా?' [illegible]నగా అన్నాడు కళ్ల నీళ్లు తుడుస్తూ. రాధ చాలాసేపు నిశ్శబ్దంగా ఉండిపోయింది దుఃఖం దిగమ్రింగుకుంటూ.

'మురళి యెంత పిచ్చిగా అయిపోతాడోనని భయంగా ఉంది ఒక్కసారి వెళ్లొద్దామండి'

'ఇప్పుడేనా?'

'అవును'

ఒక క్షణ మూగి అన్నాడు, 'మనమెళ్లి యేంచేస్తాం రాధా? వాడి కింక తప్పదు'

'అందుకని? మనం ఉండి బాధపడుతూంటే చూస్తూ ఊర్కొందామా? మీరు అలా ఉండగలరేమో కాని, నా మనస్సుండ లేదు' కొంచెం కోపంగా అంది.

మాధవ్‌కు అనుసరించక తప్పదనిపించింది.

'నేను ముఖం కడుక్కుని వస్తా. ఈ లోపున కాఫీ రెడీ చేయి' అంటూ బాత్ రూమ్‌లోకి వెళ్లాడు.

ఇద్దరూ అక్కడకు వెళ్లేసరికి మురళి కుర్చీలో కూర్చుని దిగాలుపడి హేమ ఫోటో చూస్తున్నాడు. అతని చెంపలమీద, అతనికి తెలియకుండానే కన్నీళ్లు ప్రవాహంలా వస్తున్నాయి. పిల్లలిద్దరూ బిక్కమొహాలు వేసి తండ్రికేసి చూస్తున్నారు. మురళిని చూడంగానే యిద్దరికీ బాధవేసింది. పిల్లలు పరుగెట్టుకొచ్చి రాధను చుట్టేసారు. రాధ వాళ్లను దగ్గరకు తీసుకొని, 'పాలుతాగారా బాబూ' అనడిగింది.

'లేదు ఆంటీ! నాన్న యేడుస్తూంటే మాకూ యేడుపొస్తోంది' గోపీ అన్న మాటలకు బలవంతంగా నిగ్రహించుకుని వంటావిడని పిలిచింది.

'మీరు లోపలకువెళ్లి పాలుతాగండి బాబూ! నాన్నని నేను చూస్తాను' అని పంపించేసింది.

మురళీ ప్రక్కకువచ్చి, 'మురళీ? ఏమిటిది? పిల్లలు, పసివెధవలు హడలిపోతున్నారు. ఇదేనా, నువ్వుచేసే నిర్వాకం?' అంది కేకలేస్తున్నట్లు.

ఆమాటలేం వినిపించుకోనట్టు రాధకేసి చూస్తూ, 'రాధా, ఇవేళ హేమ పుట్టిన

స్వార్థపరుడు

రోజా అప్పుడు మనమంతా యెలా సందడి చేసేవాళ్లమో తెలుసుగా! క్రిందటిసారి కూడా బాబిగాడితోటీ, పాపతోటీ ఆనందంగా చేసుకున్నాం. అప్పుడేమందో తెలుసా? 'జీవితంలో యీ సంతోషం చాలు నాకు. ఇలాగే చచ్చిపోతే బాగుండునని పిస్తోంది' అంది. నిజంగానే మాటచెల్లించుకుంది రాధా, తనెప్పుడూ మాట చెల్లించుకునే మనిషే' చేతుల్లో ముఖాన్ని దాచుకున్నాడు మురళి. రాధ యేడుపు నొప్పుకుందుకు తీవ్ర ప్రయత్నం చేసింది మళ్లా అతనే తలెత్తాడు. 'క్రిందటిసారివచ్చిన ఫ్రెండ్స్ మెనీ హాపీరిటర్న్స్ అని విషెస్ యిచ్చారు. ఏవి అవి? అన్నీ ఉత్తమాటలు'

'ఏమిటి నీపిచ్చి మురళీ! ముందు నువ్వు లే అక్కడ్నించి'

'క్షమించు రాధా! ఇలా ఉండనీ కాసేపు'

'అలా వీల్లేదు. ఇప్పటిదాకా ఉన్నావుగా చాలు. ఈ కాఫీ తీసుకో' వంటావిడ తెచ్చిన కాఫీ కప్పు అందిస్తూ అంది.

ఆ కప్పుకేసి అదోలా చూస్తున్నాడు. మళ్లా పాతజ్ఞాపకాలు.

'మురళీ! నామీద ఒట్టే, లే!'

మధ్యలో రెండు మూడు మాటలు ఓదార్పుగా అన్నా, మాధవ్ జరుగుతున్నదంతా చూస్తూ నుల్చున్నాడు.

'అదేమిటి? బట్టలైనా మార్చుకోకుండా అలా ఉండిపోయారేమిటి?' రాధ మాటలతో ఉలిక్కిపడి యీ లోకంలోకి వచ్చాడు.

రాధ కాఫీ కప్పుతో నిల్చుని ఉంది. జేబులోంచి ఒక ఉత్తరంతీసి ఆమెకిచ్చాడు. 'మర్చిపోయాను రాధా! మీ నాన్నగారు ఉత్తరం రాసారు.'

రాధ ఉత్తరం చదువుకుంటూంటే, కాఫీ త్రాగుతూ చూస్తూ కూర్చున్నాడు.

రాధ చదవడం పూర్తి చేసి మడిచింది. చిన్నగా నవ్వుతూ, 'ఏముంది? ఎప్పుడూ ఉన్నదే. ఇంటికి రమ్మంటారు' అంది.

'అవును రాధా! మొన్న దీపావళి పండుగకు కూడా వెళ్లలేదు. ఇంటికి వెళ్లి ఎనిమిది నెలల పైగానే అవుతోంది. వెళ్లకూడదూ?'

'బాగుంది. మీకు సెలవు దొరకదని, నేను ఒక్కదాన్ని వెళ్లడం యిష్టం లేకనేగా పండుగకు మానేసింది? అయినా, యిప్పుడీ పరిస్థితులలో వెళ్లడమేమిటి? ఊరికినే చూడ్డానికేగా.'

'ఈ పరిస్థితుల్లో అంటే?' భ్రుకుటి ముడిచాడు మాధవ్.

'కాదు రాధా, మరీ అంతలా రాస్తూంటే, వెళ్లకపోతే యేం బాగుంటుంది? మధ్యలో నా మీద నింద వేస్తారు పంపించలేదని. మీ అక్కగారు కూడా వస్తారుటగా, వెళ్లిరా, పది పదిహేను రోజులుండి వద్దువుగాని.'

'పది పదిహేను రోజులా?' నవ్వింది రాధ. 'మీరూ వస్తారా?'

'నీకు తెలియని దేముంది? నేను రావడానికి వీలుపడదు.'

'అలాంటప్పుడు నేనూ వెళ్లనక్కర్లేదు. ఏదో ఆయన అలా రాస్తుంటారు. అక్క చూడాలనుంటే, యిక్కడకే వస్తుంది.'

'అదేం బాగుంటుంది. నువ్వే వెళ్లు. ఈసారికలాగో సర్దుకుంటానులే. రేపు పదిగంటల పాసింజరుకు వెళ్లు. నిన్ను బండి ఎక్కించి అలా ఆఫీసు కెడతా నేను.' అనేసి జవాబు కోసం చూడకుండా గదిలోకి వెళ్లిపోయాడు.

రాధ తెల్లబోయింది. బవవంతం కాబోలు. ఇది ఆజ్ఞా? ఏమయినా ఈ రోజు అతను వేరుగా వున్నాడు. పోనీ యిప్పుడు తను చెప్పిన మాట విని, పది రోజులు ఇంటికి వెళ్తే అతని మనస్సు శాంతిస్తుందేమో? కానీ పాపం, మురళీ, పిల్లలు? హఠాత్తుగా అతను తనను వెళ్లమని బలవంతం చేయడంలో అర్థం స్ఫురించినట్లయింది. ఛీ ఛీ అనుకుంది.

గబ గబా గదిలోకి వెళ్లి అతని ముఖంలోకి సూటిగా చూస్తూ—

'ఎంత స్వార్థం? నిజం చెప్పండి. నేనలా అన్నమానూ మురళి యింటికి వెళ్లడం మీకిష్టం లేకనేగా యిప్పుడింత హఠాత్తుగా వెళ్లమంటున్నారు? ఈ చుట్టు దార్లెందుకు?' గట్టిగానే అంది. మాధవ్ చూపు తప్పించుకున్నాడు.

'ఆ ఉత్తరం మీ నాన్నగారిచేత రాయించావంటావా?'

ఎందుకలా భుజాలు తడుముకుంటారు? మా నాన్నగారు ఎప్పుడూ అలాగే రాస్తారు. మీరు యెప్పుడూ వేళాకోళం క్రింద తీసేసే

స్వార్థపరుడు

వారు, యీసారి యింత బలవంతం పెడ్తున్నారేమిటా అని?' వ్యంగ్యంగా అంది.

'అవన్నీ నా కనవసరం. నువ్వెడతావో, లేదో నీ యిష్టం. చదువుకున్న దానివి, వ్యక్తి స్వాతంత్ర్యం కలదానివి. నేనెవరు నిన్ను బలవంత పెట్టడానికి ?' మాధవ్ విసురుగా అన్నాడు.

రాధ కొంచెంసేపు నిశ్శబ్దంగా ఉండిపోయింది.

'ఆడది ఆదినుంచి కూడా దురదృష్టవంతు రాలే. ఆధునికయుగంలో ఆడదాని చదువు యెందు కుపయోగించినా, ఉపయోగించక పోయినా, దెప్పడానికి బాగా పనికివస్తోంది. సరే లెండి, మీ మాటకు యెదురుచెప్పి, మీ పురుష హృదయం అభిమానాన్ని గాయపర్చట మెందుకు ? రేపు ప్రొద్దున్నే వెళ్తాను. పది పదిహేను రోజులేం ఖర్మ, ఒక నెల్లాళ్ళు ఉండి మరీ వస్తాను.' రోషంతో జీరపోతున్న కంఠాన్నదుపులోకి తెచ్చుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది.

'ఒరేయ్ మధూ ... మాధవ్' పరధ్యాన్నంగా స్కైకిలు త్రొక్కుతున్న మాధవ్ తెప్పరిల్లి చూసాడు. ఎదురుగా మురళి కనబడటంతో సైకిలు ఆపి దిగాడు.

'ఏరా ? అంత పరధ్యాన్నంగా వున్నావు?'

మాధవ్ బలవంతంగా నవ్వుతూ 'ఏదో ఆలోచిస్తున్నాను. నువ్వెక్కడికి ? ఇంటికేనా ?' అన్నాడు.

'లేదురా ! రెండురోజుల్లో యిన్స్పెక్షన్ వుంది. ఇంటికి వచ్చేసరికి చాలా ఆలస్యమవుతుంది, పిల్లలు బిక్కుబిక్కుమంటూ ఉంటారు. రేపు పాప పుట్టినరోజు రాబోతోంది. కుర్రాడిచేత యింటికి బట్టలు పంపిస్తున్నాను. రాధను కొంచెం చూసిపెట్టమని చెప్పు. నిన్న అసలు కనబడనే లేదుట, గోపీ చెప్పాడు వెధవ మొహం వేసుకుని. నేను వచ్చి కనుక్కుందామంటే వీలుపడలేదు, రాధకు ఒంట్లో బాగుందా ?'

మొహం త్రిప్పుకున్నాడు మాధవ్. 'రాధ ఊర్లోలేదు. వాళ్ళమ్మ గారింటికి వెళ్ళింది' మురళి ఆశ్చర్యపోయాడు, 'అదేమిటి ? చెప్పనైనా చెప్పలేదే ? ఏదైనా హఠాత్తుపని ఉండి వెళ్ళిందా ?'

'ఊరికినే చూడాలనిపించి వెళ్ళింది. ఇరవయి రోజులవరకూ రాకపోవచ్చు' ముభావంగా అని, 'ఇంక నేను వెళ్ళివస్తాను మరి' అని సైకిలు యెక్కాడు. మురళి తెల్లబోయి చూస్తూ నిలబడ్డాడు.

'ఏమిటి రాధ చెప్పకుండా యెందుకువెళ్ళిపోయింది ? బహుశా యిక్కడుంటే, తనూ తన పిల్లల భాధ్యత యెక్కువయి పోయిందేమో ? వెళ్ళుతున్నానని చెపితే తనేమైనా అడ్డం పెడతాడేమోనని భయంవేసిందేమో? ఈ మధ్య కొంచెం నీరసంగా కనపడుతోందని వంటావిడ చెప్తోందికూడా.

ఏమయినా...అలా హఠాత్తుగా వెళ్ళినా, చెప్పకుండా ఉండదే ? అయినా మాధవ్ యేమిటి అలా ముభావంగా వెళ్ళిపోయాడు ? ఒకవేళ వాడికికాని, రాధ అస్తమానం రావడం యిష్టంలేక పోయిందా ? ఛ ఛ, వాడు అలాంటివాడు కాడు. తమ గురించి వాడికి తెలియాదు కనుకనా ? వాడూ తన స్నేహితుడేగా. ఏమీ తోచలేదతనికి. రాత్రి పదిగంటలకు నీరసంగా యింటికివచ్చిన మురళి గోపీ, పాపలను ముద్దెట్టుకోబోతే పాపవళ్ళు వేడిగా తగిలింది. గుండె గుభేలుమంది. చప్పుడుకు త్రుళ్ళిపడి లేచిన వంటావిడ,

'వచ్చారా బాబూ! అన్నం వడ్డిస్తాను పదండి. పాప మధ్యాహ్నం నుంచీ ఒంటి అంటూ ఒకటే ఏడుపు. ఒళ్ళెరగదు' చెప్పింది.

మురళికి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. 'నా కిప్పుడేం వద్దండీ ! పాపను డాక్టరు వద్దకు తీసుకెడుతా' అని ఎత్తుకొని చీకట్లోకి నడిచాడు గబ గబా.

* * *

'ఏమిటంత అర్జెంటుగా రమ్మని ఉత్తరం వ్రాసారు?' కాళ్ళు కడుక్కొని చెంబు చేతికిస్తూ అన్నాడు మాధవ్.

రాధ బుగ్గలు సిగ్గుతో కందిపోయాయి. 'ఏమో, ఉత్తరంలో రాయలేదా?'

రాధ ముఖంలోని అరుణిమను వింతగా చూస్తూ, 'లేదే? ఏమిటట?' అన్నాడు.

'అది తర్వాత చెప్తాను గాని, మురళీ, పిల్లలూ యెలాగున్నారు? పాప మరీ అలవాటయిపోయింది నా దగ్గర.'

మాధవ్ కొంచెంముడుచుకుని, 'బాగానే ఉన్నట్లున్నారు. రాగానే అడగలేదేం అని చూస్తున్నాను. మురళి మధ్యలో ఒకసారి

కనబడి, నిన్ను త్వరగా రమ్మనమని రాయమన్నాడు మొన్న' అన్నాడు.

'పాపం, మరీ ఒంటరయిపోతాడు. పిల్లలు బెంగ పెట్టుకుని వుంటారు. పోనీ మీలాంటి స్నేహితులు దగ్గరగా ఉన్నా లాభం లేదాయె.'

మాధవ్ మాటల్లో వ్యంగ్యం పట్టించుకోనట్లుంది.

'అవును. నా లాంటి స్నేహితులవసరమేముంది ? చక్కగా స్నేహితురాళ్లున్నారుగా.'

'మీ బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు.'

ముఖం ఎర్రగా చేసుకుంటూ, తనతో దెబ్బలాట వేసుకుంటుం దనుకున్న రాధ చిన్నగా నవ్వుతూ ఊర్కోవడం చూసి మరీ ఆశ్చర్యపోయాడు మాధవ్. ఏమయినా రాధ ఈ కొన్ని రోజులకే ఎంతో మారిపోయింది. మాటలే కాకుండా మనిషికూడా క్రొత్తగా కనబడుతోంది, అనుకున్నాడు.

'ఏమిటి అక్కడే అలా మల్చుండిపోయారు ? లోపలకు పదండి.' అతని చూపులు తప్పించుకుంటూ అంది.

*   *   *

వెనక్కు పరుగెత్తే ప్రకృతిని తిలకిస్తూ కూర్చున్నాడు మాధవ్ రైలులో. అతని మనస్సు ఉత్సాహంతో నిండిపోయింది.

ఇంకా మరదళ్లూ, బావమరుదులూ చేస్తున్న వేళాకోళాలే ప్రతిధ్వనిస్తున్నాయి. తనకో క్రొత్త హోదా రాబోతోంది. తను త్వరలో తండ్రి కాబోతున్నాడు. ఆ మాట తల్చుకుంటున్నకొద్దీ ఆనందం వస్తోంది. తన సంతోషం చూసి, రాధ తమ్ముడు ఒకటే యేడిపించాడు. 'బావగారూ ! ఇంకా ఆరునెలలాగా లండోయ్. అప్పటికి కొంచెం ఆనందం దాచుకోండి' అంటూ,

నవ్వుకున్నాడు మాధవ్. రాధలో అప్పుడే తల్లిపోలికలు కన్పిస్తున్నాయి.

ఆమాటే రాధతో అంటే, 'మీరు తండ్రి లక్షణాలు నేర్చుకోవాలి. చిన్న పిల్లాడిలాగ అల్లరిచేస్తే లాభంలేదు' అంది

తల్లి...తండ్రి...క్రొత్తమాటలు తమకు ఇద్దరికీ.

హఠాత్తుగా మురళి, పిల్లలు జ్ఞాపకమొచ్చారు. మనస్సు కలుక్కుమంది.

'పరమేశ్వరా ! నా బిడ్డలకు తల్లి



లేకుండా చేయకు' అని ప్రార్థించుకున్నా క్రపయత్నంగా.

విచిత్రం. ఇంకా పుట్టని బిడ్డల తల్లి కోసం ప్రార్థిస్తున్నాడు తను. పాపం, అశుభం, శుభం తెలియని పసితనంలోనే తల్లిని కోల్పోయిన బిడ్డలను చూస్తుంటే, అనలే ప్రియమయినవ్యక్తి వియోగానికి బాధ పడుతున్న మురళి మనసు యెలాగుంటుంది? ఛీ ఛీ, తానెంత నిర్దయగా, స్వార్థపరుడుగా తయారయాడు?

రాధ తన్నస్తమానూ స్వార్థపరుడు అంటుంది కోపంవచ్చినా, సంతోషంవచ్చినా కూడా. అన్నట్లు రాధను యింకో పదిహేను రోజులదాకా పంపమన్నారు వాళ్ళు. బాగా నీరసంగా ఉంటోందట. వెళ్ళగానే మురళికి యీ వార్త చెప్పాలి. హేమ ఉంటేనా, యీ వార్తకు యెగిరి గంతేసును. రాధంటే హేమకు పంచప్రాణాలూ. మురళి ఒక్కోసారి తమాషాకి అనేవాడు, 'నాకంటే నీకు రాధ యెక్కువయిపోతోంది. మాధవ్ కూడా నీ అంతలా చూడడేమో?' అని. పాప అచ్చు హేమ పోలిక. అందుకే రాధకు అదంటే ప్రాణం.

పాపం, ఆ పిల్ల రాధకోసం వలవరిస్తోందట. రోజూ జ్వరంకూడా వస్తోందట. రాధకు కావాలనే యీ విషయం చెప్పలేదు తను. చెప్తే యీ శుభసమయంలో అదే చింతపెట్టుకుని కూర్చుంటుంది. లేకపోతే తనతోపాటు వచ్చేస్తానంటుంది.

ఊరికినే 'పాప నిన్ను అస్తమానూ తల్చుకుంటోంది' అని చెప్పాడంతే. అయినా ఆడవాళ్ళంతా యింతే. ఇట్టే పసిపాపలను దగ్గరకు చేర్చుకుంటారు. అసలు సహజంగానే వాళ్ళకు మాతృహృదయం ఉంటుందేమో. ఊరు వచ్చేదాకా యీ విషయాలే ఆలోచిస్తూ కూర్చున్నాడు. రైలు దిగి, రిక్షా యెక్కి, దారిలో మురళికి విషయం చెప్పాలని, వాళ్ళింటిమీదుగా పోనిమన్నాడు. వెళ్ళేసరికి తాళం వేసేసి ఉంది. నివ్వెరపోయాడు.

'ఏమిటి యింత పొద్దున్నే వీడు ఆఫీసుకు పోయాడా? కాదు వెళ్ళినా పిల్లలేరి? కొంపతీసి, వాళ్ళ పెద్దవాళ్ళు వస్తే కోపం

స్వార్థపరుడు

తగ్గించుకుని అక్కడకు వెళ్ళలేదుకదా!

ఊహూ. అది సంభవం. వాళ్ళకు యీ పిల్లలంటే యేమాత్రం యిష్టంలేదు. అది మురళికి కూడా తెలుసును. అలా ఎప్పుడూ చేయడు.

అయినా వాళ్ళ మనసు మారిందేమో? అలాగయితే యెంత బాగుండును?

రాధ కూడా యెంతో సంతోషిస్తుంది.

మరి రాధకు కూడా ఒక బుజ్జిపాపాయి తయారవుతున్నాడుగా.

ఇంకా అస్తమానూ యింకోళ్ళ పిల్లలను యెలా చూడగలదు? అంత ప్రేమ కూడా యెలా పంచివ్వగలదు?

ఇలా అనుకుంటగాంటే, రాధ యెదురుగా నిలబడి, కళ్ళు పెద్దవి చేస్తూ, 'ఏమి ఆలోచనలండీ మీవి? ఎంత స్వార్థపరులు?' అంటున్నట్లు తోచింది. మాధవ్ కు కోపం రాలేదు. పెదవిపై చిన్న నవ్వు వెలిసింది. ఏమయినా మురళీగాడి ఆఫీసుకు వెళ్ళి అన్ని విషయాలూ కనుక్కోవాలి. వాడు ఉండే ఉంటాడు. ఆఫీసులో యిన్ స్పెక్షను యింకా అయిపోయి ఉండదు.

ఇంటికి వచ్చి, తలుపు తీసేసరికి యెదురుగా ఒక కవరు పడిఉంది. త్వరగా తీసాడు.

అరే! ఇది మురళి రైటింగే, వెళ్ళిపోతూ రాసి ఉంటాడు అనుకుని టేబిలుమీద పడేసి, బ్యాగ్ గదిలో పెట్టి, స్నానం చేసివచ్చి, తీరిగ్గా కుర్చీలో కూర్చుని విప్పాడు.

మనసులో యేమూలో సంతోషం మెదులోంది. ఈ విషయం తెలిస్తే, పట్టుబట్టి రాధను తెచ్చేసుకునేవాడు. ఆ పిల్లలను చూడ్డంలోనే రాధ నీరసపడింది.

అయినా యేం రాసాడో?

పిచ్చిపిచ్చిగా ఉన్న ఆ రాత చూసి, నిటారుగా కూర్చున్నాడు.

'మాధవ్,

నీకు, రాధకు చెప్పకుండానే వెళ్ళిపోతున్నాను. ఏమీ అనుకోవద్దు. ఏం చెయ్యను మరి? విధి నా సహనాన్ని పరీక్షిస్తోంది కాబోలు. ఓపిక సన్నగిల్లిపోయింది.


ఇంతకూ...పాప రాధకోసం కలవరిస్తూనే ఉంది. ఏమిటో యీ మమతలు — ఈ సృష్టి విచిత్రమేమో! పాప యేనాడూ చచ్చిపోయిన వాళ్ళమ్మను ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకోలేదు. అవును మరి, అప్పటినుంచి రాధ మరిపించింది. అందుకనే రాధను చూడకుండా ఒక్క క్షణం ఉండలేకపోయేది. ఇప్పుడు మరిపించడానికి యెవ్వరూ లేకపోయారు. దురదృష్టం వికటంగా నవ్వుతూ నల్చుంటె యెవ్వరుమటుకు యేంచేస్తారు? రాధ వస్తే బ్రతకవచ్చునని డాక్టరు చెప్పాడు. ఆశతో నీ దగ్గరకు పరుగెట్టుకొచ్చా, టెలిగ్రాం యిప్పిద్దామని. వచ్చేసరికి నువ్వు రాధ దగ్గరకు వెళ్ళావని, సెలవు రెండురోజులే పెట్టావు, సాయంత్రానికి వచ్చేయవచ్చునని తెలిసింది. రాధను తీసుకురావడానికి వెళ్ళావేమో, వస్తారేమోనని సాయంత్రంవరకూ యెదురుచూసి, అప్పుడు బయల్దేరబోతూంటే, డాక్టరు - ఆపాడు. ఆయన ముఖం చూడగానే తెలిసింది యింక ఆ అవసరంలేదని. అయిపోయిందిరా, హేమ నాకు చివరిసారిగా ప్రసాదించిన పాపను దక్కించుకోలేకపోయాను. మాధవ్, నాకు యీ లోకంమీద, హృదయంలేని కసాయిల వంటి దురాచారాల పెద్దలమీద, నీ మీద, రాధమీద, చివరికి నా మీద కూడా కసిగా ...చాలా కసిగా ఉంది. ఏదైనా చేద్దామనుకున్నా గోపీ అమాయకమైన కళ్ళు నా ఊహలను నడిలించేస్తున్నాయి. ఇంక మిగిలినవాడ్ని తీసుకుని యెక్కడకు వెళ్తున్నానో?

గమ్యంలేని......మురళి.'

బొమ్మలా అయిపోయాడు మాధవ్. రేపు రాధ రాగానే మొట్టమొదటే వీళ్ళ గురించి అడుగుతుంది. ఏం చెప్పాలి? అన్ని వైపులా రాధ నల్చుని, అతని వంక అసహ్యంగా చూస్తూ, అరుస్తున్నట్లు తోచింది.

'మీరే చంపేశారు పాపని. మీరే మురళిని గెంటేశారు. మీరే, మీరే...... ఉత్తి స్వార్థపరులు... స్వార్థపరులు.' ●

ఫోస్ఫోమిన్, శక్తిని పెంపొం



దించును, ఆకలిని

అధికముచే యును,



సహనశక్తిని



హెచ్చించు

-ను. శరీము యొక్క

రోగనిరోధక శక్తిని

ఎక్కువచేయును



అవును —

కుటుంబము అంతటికి ఫోస్ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టిపల్
గ్లిసరోఫోస్ ఫేటులుగల అకుపచ్చని పండ్ల రుచిగల టానిక్

SQUIBB® ® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్. ఇన్కార్పొరేటెడ్ వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు...

SARABHAI CHEMICALS

shilpi se 49/67 Tel.



భగ్నప్రేమికుని మనస్సులా వుంది ప్రకృతి.

బస్సులో ఎక్కి కూర్చుని ముఖంమీద చెమటని తుడుచుకుని నిట్టూర్చాడు, జగన్నాథం.

బస్సు బయలుదేరింది.

ఎదురుగా సూర్యబింబం పశ్చిమ సముద్రంలో కృంగిపోతున్నది. ఆకాశంలోని స్వచ్ఛమైన నీలిమని నల్లని కారుమబ్బులు కబళిస్తున్నాయి.

జగన్నాథం మనస్సు నావిరి కమ్ముకుంటున్నది. అతని హృదయంలో చెప్పలేని ఆరాటంగా వుంది. గుబులు, దిగులు, ఏదో భయం, అశాంతి, ఆవేదన మనస్సులో పెనవేసుకుపోతున్నాయి. ఏదో జరుగబోతోంది!

జగన్నాథం కళ్ళు ప్రకృతిలో లీనమైనయి.

ఈ దారి అంతా అతనికి క్రొత్తకాదు. సుపరిచితమైనదే. ఎన్నోసార్లు ఈ దా వెంటనే ఆ వూరు వెళ్లాడు. కాని ఆ వెళ్ళటానికీ ఈ వెళ్ళటానికి ఎంతో భేదం. ఎంతో వ్యత్యాసం! ఒకనాడు పల్లెటూరు తన స్నిగ్ధత్వంతో శ్యామలత్వంతో అతన్నాకర్షించినమాట నిజమే, కాని ఈ రోజు—

ఇదో పరీక్ష.

జగన్నాథం చలించిపోయాడు!

అతని కళ్ళు చెమర్చినయి.

నిజానికి జగన్నాథం ఇలా ఊండటానికి వీల్లేదు. ఇన్నాళ్ళ తరువాత అతని వివాహం నిశ్చయమైందంటే అది సంతోషించవలసిన విషయమే. చిన్నప్పటినుంచి అనుకుంటున్న సంబంధమే ఇది. మేనమామ కూతురు.

చాలాకాలం జగన్నాథం ఈ వివాహానికి ఒప్పుకోలేదు అసలు పెళ్ళే వద్దన్నాడు. కాని ఎందుకు వద్దో చెప్పలేకపోయాడు. అతనికి తనని సరోజ ప్రేమిస్తున్నదని తెలుసు. తల్లి ఈ సంబంధం చేసుకోవాలని గాఢంగా వాంఛిస్తున్నదని తెలుసు. కాని అతని మనస్సులో ఏముందో ఎవరితోను చెప్పుకోలేకపోయాడు. అతన్ని ఒక విధమైన జడత్వం ఆవరించింది. అతనిలో ఇచ్ఛ నశించిపోయింది. ఒక విధమైన వెలితితో తనకు తెలీకుండానే బ్రతికాడు.

అయితే తల్లి, మేనమామ ఊరుకోలేదు చిన్నప్పటినుంచి తండ్రి లేని లోటు తీర్చిన మేనమామ, తనే సర్వస్వంగా ఎంచి పెంచిన తల్లి బాధ పడుతుంటే భరించలేకపోయాడు మమతాను బంధం ఆఖరికి జయించింది.

'సరే, మీ ఇష్టం' అన్నాడు నిరాశగా శూన్యాన్ని చూస్తూ.

తల్లి ఆనందంతో ఉబ్బిపోయింది. మేనమామ ఆనందబాష్పాలు రాల్చాడు.

'ఎంత మంచివాడివి బావా!' అనుకుంది సరోజ అతని ఫోటోని తదేకంగా చూస్తూ.

ఇంతమందికి ఆనందం కలిగించినా అతనికి మాత్రం ఆనందం లేదు.

బస్సు అంతకంతకు ఊరు సమీపిస్తున్నది. అతని హృదయంలో భావాలు విశేషాత్మకమైనాయి. అతని మనస్సు హోమగుండం అయింది అతని కంట్లోంచి అశ్రుపుష్పాలు రాలినయి!

ఒక్క ఉదుటన బస్సు ఆగిపోయింది

జగన్నాథం ఉలికిపడి ఈ లోకంలోకి వచ్చాడు.

డ్రైవరు దిగి ఇంజను సరిచేస్తున్నాడు.

జగన్నాథం ఆకాశం వంక చూశాడు.

ఆకాశంలో ఎక్కడెక్కడి నుంచో మబ్బులు ఆత్రంగా వచ్చి కూర్చున్నయి. ఒక చుక్క నిరాశగా దిక్కులు చూస్తున్నది.

'త్వరగా కానివ్వు. వర్షం వచ్చేటట్లుంది' అన్నాడు కండక్టర్.

జగన్నాథం వాచి చూసుకున్నాడు.

ఆరున్నర కావచ్చింది.

ఎప్పటికి చేరుతాడా వూరు? మూల మలుపులో దిగి నాలుగు మైళ్ళు నడవాలి. రోడ్డుకూడా సరిగా వుండదు. ఈ చీకటిలో, ఈ వర్షంలో ఎలా వెళ్ళటం? ఇదెక్కడ పెళ్ళి ప్రయాణం!

జగన్నాథం నవ్వుకున్నాడు బాధగా.

ఎన్నో నెలల తరువాత ఆ వూరు వెళ్ళటం. ఏదో జరుగుతుం దనిపిస్తున్నది. తను దేనికి భయపడుతున్నాడో అది నిజంగా జరిగితే — ?

అతని ముఖంమీద తమస్సు అలుముకుని మలినమైంది. అతని హృదయంలో ఏదో పునరావృతం అవుతున్నది.

ఇంత జరుగుతున్నా జగన్నాథం కళ్ళు రిస్టువాచిని చూస్తూనే వున్నాయి. అతన్ని వెక్కిరిస్తూ తన రెండు చేతులతో కాలచక్రాన్ని తిప్పేస్తున్నది వాచి. ఆఖరికి ఎలాగైతేనేం బస్సు బయలుదేరింది టైం ఎనిమిది కావచ్చింది. అతను దిగవలసిన చోటు వచ్చేసరికి పదయింది.

వర్షం మొదలైంది.

* * *

జగన్నాథం బస్సు దిగి చుట్టూ చూశాడు. భూమ్యాకాశాలను ఏకం చేసింది అజ్ఞానంలాంటి చీకటి. ప్రక్కనే ప్రవహిస్తున్న పంటకాలవలో నీళ్ళు ఎలుపెక్కినయి. ఆ నీళ్ళమీద వర్షం మృత్యుదేవతలా నాట్యం చేస్తున్నది

జగన్నాథాన్ని దింపి తన మానాన తను వెళ్ళిపోయింది బస్సు.

అతను ఒక్క క్షణం అలాగే అచేతనంగా నిల్చున్నాడు తన కోసరం ఎవ్వరూ రాలేదు లేదా వచ్చి ఇక ఈ పూట రాడని వెళ్ళిపోయివుంటారు? లేకపోతే ఈ వర్షంలో తన కోసరం ఎవరు కాచుకుని వుంటారు. ఇక ఒంటరిగా నడవాలి.

అతను రోడ్డు వెంబడి నడక సాగించాడు. కాని అడుగుపడటమే కష్టంగా వుంది హృదయం బరువెక్కింది. రక్తం విపరీతంగా వేడెక్కి పిచ్చి ఎక్కినట్లు ప్రవహించసాగింది. ఈదురుగాలికి నరాలు జివ్వుమంటూన్నయి. వర్షానికి అతని బట్టలు తడిసిపోయినయి.

దూరంగా దొంగల రావిచెట్టు జడలు విరబోసుకున్న స్త్రీలా నిలబడి ప్రళయ నృత్యం చేస్తున్నది చీకటి వెర్రిగా నవ్వుతున్నది. ఆ చీకట్లో ఏవో ఆకారాలు ఏర్పడుతున్నయి. అతనిలో సహజమైన భయం ఆవరించింది.

ఇదేమిటీ ప్రయాణం? ఇంకా నాలుగు రోజులుంది ముహూర్తం. ఈ రోజే ఎందుకు బయలుదేరా డసలు? క్షేమంగా ఇల్లు చేరగలడా అసలు? బస్సు సరిగా వచ్చివుంటే ఈపాటికి ఇల్లు చేరివుండేవాడు కాని ఈ బస్సులను నమ్ముకుని ప్రయోజనంలేదు!

జగన్నాథం చుట్టూ చూశాడు. అంతా చీకటి. కామంలాంటి చీకటి. కాటుకలా దట్టంగా మూలమూలలా పేరుకుపోయింది.

ఉన్నట్లుండి వర్షం ఎక్కువైంది. ఇక అడుగుపడటం కష్టమైంది.

చీకటి విషపు నవ్వు నవ్వుకుంటున్నది!

ఎక్కడో నక్కలు భయంకరంగా అరుస్తున్నయి.

గాలికి ఆకులు రాలిపోతున్నయి. తీతువులు అరుస్తున్నయి.

జగన్నాథం గుండె జలదరించింది.

ఈ భయం హృదయాన్నాపేస్తుందేమో?

అతను తలెత్తి ఏమన్నా గుడిసెలాంటిదైనా వుందేమోనని చూశాడు

అదృష్టం. దూరంగా ఒక్క చిన్న గుడిసెలో లాంతరు వెలుగు కనిపించింది.

జగన్నాథం కాళ్ళు యాంత్రికంగా ఆ వైపు దారితీసినయి.

అతను ఆ గుడిసెకి ముందున్న అరుగు మీద సూట్‌కేసు పెట్టి ఆకాశం వంక చూశాడు.

ఆకాశం అతన్ని చూసి ఉరిమింది.

అదృష్టం వెంబడి దురదృష్టం కూడా వుంటుందేమో?

ఈ కాస్తసేపు అతను దేన్నో మరిచిపోయినాడు. కాని ఒక్కసారి ఆ మరిచిపోయిన దేమిటో వాస్తవంగా రూపంధరించి అతని ముందు నిలిచింది

హఠాత్తుగా లాంతరు వెలుగు ముఖంమీద పడేసరికి కళ్ళు మిరిమిట్లు గొలిపినట్లయింది ఒక్క క్షణం అతను గుడ్డివాడైపోయాడు వర్షపు హోరు తప్ప ఏమీ వినిపించలేదు.

అయిదునిముషాల తరువాత కళ్ళు యథాస్థితికి వచ్చినయి. అతనిముందు ఇరవయి సంవత్సరాల స్త్రీ లాంతరు పట్టుకు

రిల్లుంది. ఆమె ముఖం అద్భుతమైన సౌందర్యంతో వెలిగిపోతున్నది.

జగన్నాథం ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.

అతని హృదయం దడదడ కొట్టుకుంది. భయంకరమైన విస్ఫోటాత్మకమైన అనుభూతి విద్యుచ్ఛక్తిలా నరనరాల్లోను వ్యాపించింది. రక్తం హృదయాన్ని చీలుస్తూ పరుగెత్తింది. అతని దేహమంతా ముచ్చెమటలు పోసినయి. అతని కాళ్ళక్రింద భూమి కంపిస్తున్నట్లనిపించింది. మరణం అతి సమీపంలోకి వచ్చి నిల్చునట్లనిపించింది.

ఆమెను గుర్తుపట్టాడతను. ఎవరికైతే భయపడి ఇన్నాళ్ళు ఈ వూరు రాకుండా తప్పించుకున్నాడో ఆమే ఈమె.

ఆమె అలాగే లాంతరు పైకెత్తి పట్టుకుంది. అర్థపూరితమైన ఆమె చూపులు అతని హృదయాన్ని చీలుస్తూ ఎక్కడెక్కడి అనుభవాలనో పరిశోధించినయి.

జగన్నాథం కంపిస్తున్న పెదవులతో 'నువ్వా ఛాయా' అన్నాడు.

అతనికి వణుకు వచ్చింది.

ఛాయ మందహాసం చేసింది.

'గుర్తుపట్టావన్నమాట. పోనీలే, పూర్తిగా మరచిపోయావేమో ననుకున్నాను.' అంది.

జగన్నాథం బాధతో మెలిదిరిగి పోయాడు. అనుకున్నట్లుగా ఇది నిజంగా పరీక్షే.

'రా. లోపలికి. ఇక్కడెందుకు? వర్షం పెద్దదైంది.' అంది.

'వద్దు. ఛాయా, వర్షం కొంచెం సేపట్లో తగ్గిపోతుంది. వెళ్ళిపోతాను.' అన్నాడు కంపిస్తున్న గొంతుతో.

'భలేవాడివి. ఈ రాత్రి ఈ వర్షంలో నిన్ను పోనివ్వటమే! కనీసం మా సరోజ ముఖం చూసైనా ఆతిథ్య మివ్వద్దా? లేకపోతే, 'చూశావా, ఇంత ప్రాణ స్నేహితురాలై వుండి, మా శ్రీవారు, అదేలే కాబోయే శ్రీవారు రాత్రిపూట వర్షంలో తడిసి వస్తుంటే లోపలికైనా రమ్మనలేదు మా ఛాయ—' అని నా మీద నింద వేస్తుంది. ఎవరితోనైనా పడవచ్చుగాని సరోజతో పడలేం బాబు! ముందు లోపలికి రండి.'

అతను లోపలికి తొంగిచూశాడు.

'ఎందుకులే ఛాయా, ఇక్కడ తడవటం లేదుగా—'

ఆత్మసాక్షి

ఛాయ నిట్టూర్చింది.

'ఎంత మారిపోయావు జగన్నాథం? ఒకనాడు నా జీవితంలోకి వచ్చావు. ఈ రోజు నా యింట్లోకి రావటానికి భయపడుతున్నావు.'

జగన్నాథం గొంతు మూగబోయింది.

ఆమె అతన్ని మాటలతో చిత్రవధ చేస్తున్నది

'నేనంటే అంత భయమా?' అంది జాలిగా.

జగన్నాథానికి తలెత్తిచూసే ధైర్యం లేకపోయింది.

'పద' అన్నాడు తలవంచుకునే.

ఛాయ లోపలికి వెళ్ళింది. అతననుసరించాడు. లోపలికి వెళ్ళగానే జగన్నాథం ముక్కు ఎవరో మూసినట్లయింది. అతనికి ఊపిరాడలేదు. సమాధిలో వున్నట్లుగా వుంది.

అతను గాఢంగా శ్వాసపీల్చి ఒక గట్టు మీద కూర్చున్నాడు. సూట్‌కేసు తెరచి టవల్ తీసుకుని తుడుచుకున్నాడు.

'ఈ ఇంట్లో నువ్వొక్కదానివేనా? ఇంకెవ్వరూ లేరా?' అన్నాడు

ఛాయ జాలిగా నవ్వింది.

'ఇంకెవరుంటారు? వీళ్ళిద్దరూ నా చెల్లెళ్ళు. ఆ ప్రక్కనున్న పిల్ల ప్రేమ. ఎవరో చెప్పనక్కర్లేదనుకుంటాను. అయినా నీవల్ల నా పాతివ్రత్యానికి భంగం రాదులే. కూర్చో' అంది.

అతని హృదయం రక్తం కార్చింది.

'చూపించనా?' అంది ప్రేమ మీద దుప్పటి సరిచేస్తూ.

అతనికళ్ళు అస్తవ్యస్తంగా పడుకున్న ముగ్గురు పిల్లలమీదికి తిరిగాయి. చాలాసేపు అతని చూపు ప్రేమమీదే నిలిచిపోయింది.

ఛాయ ప్రేమని చేతుల్లోకి తీసుకుంది.

'వద్దు ఛాయా, నీకు దణ్ణం పెడతాను. ఇప్పటికే ఈ బాధను భరించలేకుండా వున్నాను. నా గుండెల్లో ఎలా అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నయ్యో నీకు తెలీదు. ఆ పిల్లనిచూస్తే అసలు బ్రతుకలేనేమో' అన్నాడు వ్యథతో.

ఆమె కళ్ళవెంట నీరు కారింది.

'ఆనాడు 'నా సత్యాన్వేషణకి ఆధారం నువ్వు' అన్నావు. ఇదేనా అన్వేషణ?' అంది గాద్గదికంగా.

అతనికి దుఃఖం ఆగలేదు.

ఎప్పుడు మరిచిపోలేనిది, అతని బాధకు మూలమైంది ఒకనాటి గతం అతని కన్నీరులోంచి జారిపోతున్నది!

ఏమిటది?

* * *

జగన్నాథం గడ్డిపువ్వులాంటివాడు అతనికి తన జీవితంమీదే సరియైన అధికారం లేదు. ఎప్పుడూ ఎవరో ఒకరు దారి చూపవలసి వచ్చేది.

అతను పుట్టగానే తండ్రి పోయాడు. తల్లి వేరే దిక్కులేక కొడుకుని తీసుకుని అన్నదగ్గరకు చేరింది ఆయనకు కూడా వేరే బంధువులెవరూ లేనందువల్లగాని, ఆమె మీద వున్న ఆపేక్షవల్లగాని వారిని చేరదీశాడు. జగన్నాథం స్కూలుఫైనలు దాకా అక్కడే చదివాడు. ఆ తరువాత పట్నం వెళ్ళి బి.ఏ లో చేరి మొదటిసారే పాసయినాడు. అతను ప్రతిసారి తప్పకుండా పాసవుతూ రావటంవలన కూడా మేనమామ ప్రోత్సాహం లభించింది. కాని దానితోపాటు ఒక్కడే కొడుకవటం వలన తల్లి గారాబం అతన్ని పిరికివాణ్ణి చేసింది. అతను ప్రతిదానికి భయపడతాడు. కనీసం తనకు కావల్సిందేమిటో తల్లితోకూడా చెప్పుకోలేని స్థితికి వచ్చాడు.

అతని అయిదోఏడు నడుస్తున్నప్పుడు సరోజ పుట్టింది 'జగన్నాథం భార్య పుట్టింది' అనేవారంతా, ఇదెంతస్థితికి వచ్చిందంటే 'మీ ఆవిడ ఏడుస్తుంటే చూస్తూ వూరుకుంటావేమిరా? వెళ్ళి ఎత్తుకో' అని మామూలుగానే అనటం మొదలుపెట్టారు. ఈ ప్రభావం అతనిమీద ఎంతవరకు పని చేసిందోగాని సరోజమీద బాగా పనిచేసింది. ఆమె అతన్ని భర్తగానే భావించి అలాగే ప్రవర్తించేది. అతని ఎదుట పడటానికి కూడా సిగ్గుపడేది.

కాలేజిలో చేరాక అతనికి ఊపిరాడినట్లయింది. ఇన్నాళ్ళు పరోక్షంగా అతనిచుట్టూ వున్న సంకెళ్ళు తెగిపోయినట్లయింది. అతను స్వేచ్ఛాజీవి అయినాడు. అయితే తల్లి మారిపోసిన పిరికితనం ఎక్కడకుపోయిందే? అతన్ననుసరించి కాలేజికికూడా వచ్చింది.

ఆత్మసాక్షి

పట్నవాసపు ప్రభావం అతనిలో మార్పు తీసుకువచ్చింది. అతనికి తెలియకుండానే జీవితం మారింది. నాగరికతకి కొత్త నిర్వచనం దొరికింది. ముఖ్యంగా కాలేజికి వచ్చే ఆడపిల్లలు అతన్ని ఆకర్షించి కవ్వించేవారు. అతనిలో కోరికలు రంగురంగుల పూలు పూచేవి అయితే అతను భయస్తుడు. అతన్ని చూసి వాళ్ళు సిగ్గుపడటానికి బదులు తనే వాళ్ళని చూసి సిగ్గుపడేవాడు. వాళ్ళేదైనా కావాలని పలకరిస్తే విని వినిపించనట్లు జవాబుచెప్పి పరుగెత్తేవాడు. అతని నరాలు వణికిపోయేవి. ఆ తరువాత ఆ సన్నివేశాన్ని తలుచుకొని సిగ్గుతో చితికిపోయేవాడు. ఇక్కడ్నుంచి ఊహలలో విహరించేవాడు.

సరిగా ఈ సమయంలో ప్రవేశించింది ఛాయ!

ఛాయ సరోజకు ప్రాణస్నేహితురాలు. తరుచు వాళ్ళింటికి వస్తూవుంటుంది. అతను శలవలకి అక్కడికి వెళ్ళినప్పుడు మొదటిసారి ఛాయని చూశాడు. ఆమెను చూడగానే సౌందర్యానికి ఆత్మ వున్నదేమోననిపించింది. అతని జీవితంలో మెరుపు మెరిసింది. అది మొదలు అతని ఆలోచనలు ఛాయ చుట్టూ తిరిగేవి

కేరమ్స్ ఆడటానికి, పేకాడటానికి, సాయంత్రంపూట అలా గుడివైపు షికారు పోయిరావటానికి ఛాయ తప్పనిసరిగా రావలసివచ్చేది.

ఆమె నిష్కల్మష ప్రవర్తన అతనిలో సిగ్గును పోగొట్టింది. అతను క్రమంగా ఆమెను 'ఛాయా' అని పిలవటం ప్రారభించాడు. మరి పదిరోజులకు ఆ చనువు మరింత ఎక్కువై అతనికి ఇంకా సన్నిహితం అయింది.

ఆ సన్నిహితత్వంతోనే ఒకరోజు—

'సరు, మధ్యకి రావే, మీ ఇద్దరిమధ్య నేనెందుకు?' అంది ఛాయ.

ముగ్గురు గుడినుంచి తిరిగివస్తూ మామిడితోపు దగ్గర ఆగారు. ఆకాశంలో మబ్బులు ఒకదానికొకటి సన్నిహితం అవుతున్నాయి. ఆకాశంలోని నిర్మలమైన నీలిమ మబ్బుల్లో మాయమవుతున్నది.

సరోజ ముఖం మందార పుష్పం అయింది.

'ఛీ, నువ్వే మరీను' అంటూ.

'ఏమిటి నేను మరీను?' అంది నవ్వుతూ సరోజను అతనిమీదకు త్రోసి.

సరోజ తూలి అతనిమీద పడింది. అతని దేహం జలదరించింది.

అతను నవ్వాడు.

'నువ్వు మరీ ఉడికిపోతావు సరోజ. ఛాయ అంటేమాత్రం వూరుకుంటే సరిపోలా?' అన్నాడు

'అబ్బా, ఇప్పటినుంచే వెనకేసు కొస్తున్నారే' అంది నవ్వుతూ ఛాయ.

'నీకు పెళ్ళయితే మీ ఆయన నిన్ను వెనకేసుకొస్తాడులే' అంది సరోజ.

'నాకు మీ ఆయనలాంటి ఆయన దొరకద్దూ?'

ఆమె నవ్వు అతనికి మత్తెక్కించింది. తడి ఆరని పెదవులు కవ్వించినయి.

'ఇలా అయితే నే పోతాను.'

'అయ్యో, నువ్వు వెళ్ళిపోతే ఎలా? కధానాయికవి.' సరోజకు నిజంగానే కోపం వచ్చింది.

'నా కెందుకు నే పోతున్నా' అంది గబగబా అడుగులు వేస్తూ.

వర్షం ప్రారంభమైంది.

'ఈ మొగుడు వదిలినా వాన మొగుడు వదలడులే నిన్ను.'

సరోజ వెనక్కి తిరిగి వెక్కిరించి పారిపోయింది.

'పిచ్చిపిల్ల ఉత్తకోపంతప్ప ఏమీ తెలీదు.' అంది ఛాయ.

అతని గుండెలు దడదడలాడినయి.

ఇక్కడ ఎవరూ లేరు. తను, ఛాయతప్ప.

'ఏమండోయ్ మహాశయా, ఈ ఆవరణలోకి రండి. వాన పెద్దదైంది. ఇలా ఇంటికిపోతే మొక్క మొలిచి పోగలరు. తరువాత సరోజ నవ్వుంటుంది.'

అతను తల వంచుకుని పాడుబడిన దేవాలయపు ఆవరణలోకి వెళ్ళాడు.

చలిగాలి రివ్వున వేస్తున్నది. చీకటి కమ్ముకుంటున్నది కామంలా. వర్షంలో తడిసిన ఛాయ దేహానికి బట్టలు అంటుకుపోయినయి.

'ఏమిటలా చూస్తున్నారు?' అంది తన వంక కళ్ళార్పకుండా చూడటం గమనించి.

అతను త్రుళ్ళిపడ్డాడు. అతనిలో

కోరికల మొగ్గలు విచ్చుకున్నాయి.

ఆమె విరగబడి నవ్వింది

'ఏమిటంత ఆలోచన? సరోజమీద గాలి మళ్ళిందా?'

'నిన్నుగురించే.'

'నన్నుగురించా?'

అతనిలో కోరికలు గంతులేస్తున్నాయి.

'ఛాయా!' అన్నాడు ఆశగా, ధైర్యంగా.

'ఊఁ!'

'నువ్వెంత అందమైనదానివి'

ఛాయ నవ్వింది.

'మీ వ్యాఖ్యానానికి కృతజ్ఞురాల్ని.'

'కాదు, చాలారోజులుగా చెప్పాలనుకుంటున్నాను.

'కాని ఏదో భయం. నువ్వేమైనా అనుకుంటావేమోనని—'

ఆమె మాట్లాడలేదు.

'ఎందుకో చెప్పలేను. నాకు నిన్ను చూస్తుంటే ఉద్వేగం కలుగుతుంది. నా కన్నీటిలో ఆనందంలో నువ్వు తోడుగా వున్నావనిపిస్తుంది. నువ్వు కదిలితే సృష్టి కదులుతుంది. నువ్వు లేకపోతే ఏదో వెలితి నాకు. దాన్నేమనాలి? ప్రేమ అనాలా? నాకు తెలీదు. కాని నా ఈ భావనమాత్రం సత్యం. నేను ఆత్మవంచన చేసుకోటంలేదు.'

ఛాయ పెదవులు కంపించినయి.

'విను—'

'వద్దు. ఇప్పటికే చాలా చెప్పారు. ఇంకా ఎక్కువ చెబితే ప్రమాదం. మీ జీవితంలోకి రావటానికి సరోజ సిద్ధంగా వుంది.'

జగన్నాథం నిట్టూర్చాడు.

'కాని నే నొప్పుకోవద్దూ?'

'ఏం?'

'నాకిష్టం లేదు. ఎందుకో చెప్పలేను.'

'సరోజలో ఏంలేదు?'

'ఏంలేదో, నీలో ఏముందో నాకు తెలీదు. నేను ఇన్నాళ్ళు ఏ శూన్యంలో తడుముకుంటూ బతికానో ఆ శూన్యాన్ని పూడ్చగలదానివి నువ్వు. నాకు నువ్వు కావాలి.'

'పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తున్నారు. సరోజ అందమైంది. మిమ్మల్ని ప్రేమిస్తున్నది.'

'కాని నేను ప్రేమించటంలేదు. నువ్వు నన్ను ప్రేమించకపోయినా నేను సరోజని ప్రేమించలేను' అన్నాడతను.

అతని రక్తం వేడెక్కింది. హృదయం వేగంగా స్పందించసాగింది.

'యుగయుగాలుగా నాకు నువ్వున్నావు. నా వెలుగువి నువ్వు. నా అన్వేషణ నువ్వు. అనుభవ పరంపర నువ్వు' అన్నాడు.

వప్పున ఆమె చేయిపట్టుకుని తన చేయి వేశాడు.

'నన్ను నమ్ము' అన్నాడు. ఆ స్పర్శకి పులకించిపోతూ.

'ఉండండి. నన్ను ఆలోచించుకోనివ్వండి.'

'ఏమాలోచిస్తావు.'

'మేము బీదవాళ్ళం.'

'అయితే?'

'నన్ను మీరు వివాహం చేసుకుంటారా?' అంది ఆశగా.

'నన్ను నమ్మవా ఛాయా?' అన్నాడతను బాధగా.

అతనిలో ఉద్రేకం ఎక్కువైపోతున్నది.

'ఎలా నమ్మను? ఇంతకాలం నేను అనుకున్నది ఒకటి, వింటున్నది మరొకటి.'

జగన్నాథం ధైర్యంగా ఆమెను దగ్గరికి లాక్కున్నాడు.

'మనిద్దరికి మధ్య మాటలు లేవు.' అన్నాడు.

ఆమె విసురుగా అతనిమీద పడ్డది.


'ఏమిటండి—' అంది. ఆమె గొంతు బిగుసుకుపోతున్నది.

వర్షపు హోరులో ఆమె స్వరం కలిసిపోయింది. ఆ స్పర్శకి అతని ఉద్రేకం మరింత ఎక్కువైంది. ఆమె నడుము చుట్టూ చేతులువేసి మరింత బలంగా హృదయానికి హత్తుకున్నాడు. ఆమె హృదయంలో తల దాచుకున్నాడు. అతని అన్వేషణకి నిర్వచనం దొరికింది. రంగు రంగుల స్వప్నం యథార్థ జీవితంలో వచ్చి నిల్చింది. అతనిచుట్టూ నందనవనం పరుచుకుంది.

అతని హృదయంలో ప్రేమయొక్క సమగ్రస్వరూపం సాక్షాత్కరించింది, సౌందర్యపు లోయల్లో పయనించింది మనస్సు.

అతనిలోని పురుషత్వం ఆమె స్త్రీత్వంతో కలిసిపోయి తృప్తిపడింది. అతని ఆత్మ మహా సౌందర్యంతో వెలిగిపోయింది. అతని జీవితం పరిపూర్ణత పొందింది. అతని అనుభవం సంపూర్ణమైంది.

ఎవరు లేని ఈ సమయంలో పరమేశ్వరుని సన్నిధానంలో అతనామెకి, ఆమె అతనికి ఒకరి నొకరు సమర్పించుకొన్నారు. రూప, రస, గంధ, స్పర్శల కతీతమైన ఒక అనుభూతి ఇద్దరినీ సన్నిహితం చేసింది. అతనిలో 'నేను' అంతరించిపోయింది. అతడు 'ఆమె' అయినాడు. ఈ అనుభూతి ఆత్మాశ్రమం అయింది. ఈ ప్రేమలో సత్యం వుంది, సౌందర్యం వుంది. ఇది భాషకందని మానసిక పరిణామం. ఈ ఆనందంలో తృప్తి వుంది. అతని మనస్సు సౌందర్య శిఖరలకు పయనించింది. ఆనందం అతని హృదయంలో చిరంజీవి అయింది. అతని జీవితంలో కాలం ఆగిపోయింది!




ఆ జలుబును
వెంటనే
పోగొట్టుకోండి
అమృతాంజనం
వాడి శీఘ్రంగా నివారణ పొందండి
విరహాయకరంగా గుండె జలుబుకు, సాధారణ జలుబుకు, అమోఘంగా గుణాన్నిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. కండనొప్పికి, తలనొప్పికి, బెణుకులకు కూడా అమోఘంగా పనిచేస్తుంది. కొంచెం కొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబానికంతా నెలల తరబడి వస్తుంది.
అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ళ ప్రసిద్ధిపొందిన నమ్మకమైన గృహ ఔషధం.
అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.
AMRUTANJAN
Pain Balm
AMRUTANJAN
అమృతాంజన్ లిమిటెడ్.
మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

ఏ అద్భుత రహస్యాన్నో తీసుకొచ్చిన చినుకులు చెరువులో గుసగుసలాడుతున్నాయి.

వారిద్దరిచుట్టూ చీకటితెరలు కట్టింది.

ప్రేమకి వాంఛకి మధ్య అతని మనస్సు ఊగింది. జీవితంలోని మధురిమ ఈ ఒక్క క్షణంలోనే గూడు కట్టుకుంది. అతని ఆత్మ అమృతమయమైంది. ఇది ఆరాధన. ఒక వరం. ఒకవిధమైన ప్రేమలాలసతో ఒకరిలో ఒకరు ఇమిడిపోయారు. ప్రకృతి పురుషుల కలయికయి ప్రకృతి వివశురాలై పోతున్నది. ఎన్నేళ్ళనుంచి అతని అహం ఆమె చుట్టూ తిరుగుతున్నదో?

అతని హృదయంలో సృష్టి రహస్యం పుటలు విప్పుకుంది. అతని రక్తం ఉత్సాహంతో పరవళ్ళు తొక్కింది అతను మృదువుగా పువ్వులా ఆమెను చేతుల్లోకి తీసుకున్నాడు. ఆమె మనస్సు స్తంభించి పోయింది!

ప్రేమకి అర్థం ప్రేమేఅయి అనుభవంలోకి వచ్చింది, ఒక్కసారి హేమంత ఋతువులో వసంతఋతువు జొరబడినట్లు.

. ఈ ఇద్దరి జీవితాలను కలిపి ఎవరో కుట్టివేస్తున్నారు. ఇద్దరిలోను ఒకే అన్వేషణ! అతను తననితాను మరిచిపోయినాడు. ఈ ప్రేమానుభూతి నరనరాల్లోను పాకి అతన్ని చైతన్యవంతుణ్ని చేసింది.

ఆమె జుట్టు నల్లగా సముద్రంలావచ్చి అతన్ని కప్పేసింది. పువ్వులో తేనేలా ఆమె అతనిలో నిలిచిపోయింది.

ఆమెకు స్పృహపోతున్నట్లుగానే వుంది.

ఏదో కొత్త ప్రపంచం ఆమె కళ్ల ముందు నిలిచింది. అలసిపోయిన ఆమె ముఖం వింతకాంతితో ప్రకాశించింది. ప్రకృతి రహస్యంగా 'ధ్రువంతే రాజా వరుణా ధ్రువం దేవో...' అంటున్నది.

'ఛాయా!'

ఛాయ పలకలేదు. వణికిపోతూ కుప్ప కూలిపోయింది తెగిపోయిన లతలా.

'ఛాయా, ఏమైంది' అదుర్దాగా అన్నాడు.

ఆమె రెండుచేతులతో ముఖం కప్పుకుంది.

'నన్ను నిజంగా వివాహం చేసుకుంటారా?' అంది ఏడుస్తూ.

అతను నెమ్మదిగా ఆమెను లేవదీశాడు.

'లే, ఇలా రా.'

ఆత్మసాక్షి

ఆమె లేచి పరికిణీ కట్టుకుంది. వోణీ వేసుకుంది.

'అదిగో దేవాలయం పాడుబడినా దేవుడున్నాడు లోపల. మనిద్దరి అనుబంధానికి దేవుడే సాక్షి. నువ్వే నా సర్వస్వానివి. ఇది మనమంచికే జరిగింది' అన్నాడు.

అతని హృదయం దడదడ లాడుతున్నది.

ఆమె నిర్మలమైన మనస్సుతో దేవుడికి నమస్కరించింది.

'మనిద్దరం భార్యాభర్తలం. నన్ను నమ్ము' అన్నాడు ఆవేశంగా ఆమె పెదవులను చుంబించి.

ఆమె అతని పాదాలను కళ్ల కద్దుకుంది.

దేవుని విగ్రహంపైన గూడుకట్టుకున్న సాలెపురుగు గూడులో చిక్కిన ఈగని తినటానికి ఉపక్రమిస్తున్నది.

ఆమె నిట్టూర్చింది. అతని హృదయంలో తల దాచుకుంది.

ఆ మరునాడు ప్రొద్దున అతను కాఫీ తాగుతూంటే సరోజ వచ్చి నిల్చుంది.

'బావా?'

అతను ఆమెవైపు చూశాడు.

'ఒకటడగనా?'

'ఏమిటి?'

'నువ్వు ఛాయని ప్రేమిస్తున్నావా?'

నోటిదగ్గర కప్పు సాసర్లో పెట్టి కంగారుగా ఆమెవైపు చూశాడు.

'నేనా? ఏం, అలా అడుగుతున్నావు?' అన్నాడు తడబడుతున్న గొంతుతో.

'రాత్రంతా 'ఛాయా, ఛాయా' అని కలవరిస్తేను, ప్రేమించావేమోనని భయపడ్డాను.'

'భయమెందుకు?'

సరోజ చుట్టూచూసి అతని భుజం మీద తల వాల్చి, సగం సిగ్గుతో, చిరునవ్వుతో, 'ఎంతకైనాసరే. నిన్ను త్యాగం చేసుకోగలశక్తి, నాలోలేదు. నువ్వు నాక్కావాలి.' అంది.

మొదటిసారిగా క్రొత్తమాట సరోజ నోటివెంట విన్నాడు. గొప్ప జీవిత సత్యం తెలిసింది. అతని హృదయంలో పిడుగు పడింది.

'నాలో ఏముంది సరూ?' అన్నాడు భయంగా.

'ఫో, అన్నీ నేనే చెప్పాలి 'అంది.

అతనింక మాట్లాడలేకపోయాడు. అది మొదలు సరోజ అంటే భయం ఏర్పడింది.

అతను తిరిగి ఫైనలియర్ చదవటానికి వెళ్ళాడు. ఛాయనిగురించిన ఆలోచనలు అతన్ని వెంటాడుతునే వుండేవి ఆ అనుభవం మరిచిపోలేనంత తీయగా మనస్సులో నిలిచిపోయింది.

రెండునెలలు హాయిగా గడిచాయి.

ఆతరువాత ఒకనాడు —

'మీకు,

నేను జ్ఞాపకమున్నాననే అనుకుంటున్నాను. ఆ ధైర్యంతోనే ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

నాకిక్కడ వినబడే మాటలుబట్టి మీకు సరోజకి వివాహం నిశ్చయమైపోయిందని అనిపిస్తున్నది. నాకు, మీమీద నమ్మకం తప్ప వేరే ఏమీలేదు. ఆనాడు గుడిలోవున్న దేవుడు సాక్ష్యానికి వస్తాడని అనుకోను. మీలో మంచితనం వుంది. ఒక స్త్రీని అన్యాయం చేసే శక్తి మీలోలేదు.

ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే మనిద్దరి ప్రేమకి చిహ్నం ఫలరూపం ధరిస్తున్నదని అనుమానంగా వుంది. ఇదే నిజమైతే, నా బ్రతుకు నడిబజార్లో నిలుస్తుంది. అరిటాకులాంటి నా జీవితం— ముల్లులావచ్చి మీదపడతారో, చక్కగా పరుచుకుని భోజనమే చేస్తారో మీరే నిర్ణయించాలి.

మీ

ఛాయ.'

జగన్నాధం ఈ ఉత్తరం చదివి పిచ్చి పట్టినవాడిలా అయినాడు. అతనికి ఏం చేయాలో తెలిలేదు. అతనిలో దాక్కున్న పిరికితనం విజృంభించింది రోజులు గడుస్తున్నకొద్దీ ఈ బలహీనత, భయం ఎక్కువైపోసాగినయి.

అతని జీవితం నిస్సారమైపోయింది. నిరాశతో నిండిపోయింది హృదయం. అయితే రోజులు గడుస్తున్నకొద్దీ ఆందోళన ఎక్కువ అవుతున్నది ఏదో చెయ్యాలని ఆరాటం. ఏదీ చేయలేని బలహీనత అలసత్వం.

క్రమంగా అతను జీవితంలోంచి వేరు పడ్డాడు. ఎప్పుడూ ఒంటరిగా గదిలో

(53 వ పేజీ చూడండి)

జీవనరాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకి, ఇద్దరు అక్కయ్యలకి ముద్దుల తమ్ముడు నిరంజనం. అందరిలోకి వచ్చగావున్నవాడు అతను. అతనికి భార్య పోవడంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. పెద్దక్కయ్యకి జబ్బుగావుందని టెలిగ్రాం వస్తుంది. పెద్దక్కయ్యంటే నిరంజనానికి ప్రాణం. వెంటనే బయలుదేరి వెళ్తాడు. వసంత నిరంజనం కూతురు ఆమెకి చాల గొప్ప సంబంధం చేయాలని సీతమ్మగారి వాంఛ. వసంతని చూడ్డానికి పెళ్ళివారు వస్తున్న సమయంలోనే ఈ అవాంతరం రావడంవల్ల సీతమ్మగారికి చెళ్ళమండుతుంది. అన్నీ సక్రమంగనే జరిగి, వసంత పెళ్ళి అయిపోతుంది నిరంజనం పెద్ద కొడుకు మధు. పట్టభద్రురాలయిన అమ్మాయి సుధతో అతనికి పెళ్ళవుతుంది. సీతమ్మగారికి సుధకి ఆట్టే పడడం లేదు. వసంతని అత్తవారు బాధ పెట్టేస్తున్నారని సీతమ్మగారి ఫిర్యాదు.

6

మధుకి నాలుగేళ్ళు నిండుతూండగా మీనాక్షికి కూతురు పుట్టింది.

'నాకు తెలుసు ఆడపిల్లే పుడుతుందని. మా అమ్మ పేరు పెట్టుకోవద్దా మరి.' అని తెగ సంబరపడ్డాడు నిరంజనం.

శాంతి చేసుకునేదాకా పిల్లని చూడకూడదని అత్తగారు ఆంక్ష పెట్టటంవల్ల మధు ద్వారానే పిల్లని గురించి తెలుసుకోవాలని అతను తాపత్రయ పడేవాడు.

'చెల్లాయి బాగుంది కదూ, తెల్లగా వుందా. జుట్టు బాగా వుందా.' అని అత అడుగుతూంటే, 'ఛ, ఏం బాగుండలేదు. అస్తమానూ ఏడుస్తుంది' అని తకీమని సమాధానం చెప్పాడు వాడు.

'ఏడిశావు — నువ్వింతకన్నా ఎక్కువే ఏడ్చేవాడివిలే.'

'ఎప్పుడూ— మరి రాత్రి ఏడుస్తూంటే మీరు బిస్కట్ యిస్తే వూరుకున్నాగా.' ఘనకార్యం చేసినట్లు చెప్పాడు వాడు. మురిపెంగా వాడి బుగ్గలు నిమిరి ముద్దుపెట్టుకున్నాడు నిరంజనం.

వారం రోజులు సంతోషంగా గడిచిపోయాయి. ఎనిమిదోనాడు — నిరంజనం కోర్టుకి వెళ్ళే ప్రయత్నంలో వున్నాడు. పురిటి గదిలోనుండి కార్ కార్ మని పాప ఏడుపు వినిపించింది. అయిదు నిమిషాలైనా ఆ ఏడుపు ఆగలేదు. మీనాక్షి సముదాయించ లేకపోతోంది. ఏమయితే అయింది గదిలో జొరబడి ఏం జరిగిందో చూద్దామనుకున్నాడు అతను — ఇంతలోనే, 'ఎందుకమ్మా అలా కక్కటిల్లి పోతోంది' అంటూ వచ్చింది సీతమ్మగారు. ఇద్దరూ కలిసి మరి కాస్సేపు ప్రయత్నించారు. పిల్ల ఏడుపు మానలేదు.

'ఏ కడుపు నొప్పయినా వచ్చిందేమో. డాక్టర్ని తీసుకువస్తాను.' అని చెప్పి నిరంజనం వీధిలోకి పరుగెత్తాడు.

కాస్సేపటి తరువాత అతను డాక్టరుతో తిరిగి వచ్చేసరికి ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. డాక్టర్ని వరండాలోనే కూర్చోపెట్టి అతను లోపలికి వెళ్ళాడు.

నవ్వుకుంటూ ఎదురయిన సీతమ్మగారు 'ఇంక డాక్టరెందుకూ, పిల్ల హాయిగా పడుకుని నిద్ర పోతోంది.' అంది.

'కాస్సేపుండి మళ్ళీ ఏడుస్తుందేమో. అప్పుడు మళ్ళీ పరుగెడతామా. వచ్చాడుగా, చూసి అవసరం అయితే మందేదైనా యిస్తాడు.' అని, ఆవిడ మరి మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా డాక్టర్ని లోపలికి తీసుకు వచ్చాడు. అతను పరీక్ష చేసి,

'కడుపు నొప్పే. ఆవిడ్ని కాస్త జాగ్రత్తగా పథ్యం చెయ్యమనండి—ఇది పాలల్లో కలిపి పట్టండి.' అంటూ చిటికెడు మందు పొట్లం కట్టి ఇచ్చాడు.

'కడుపు నొప్పి అయితే మందు వెయ్యకుండానే తగ్గిపోయిందేం ?' అంది సీతమ్మగారు సవాలు చేస్తున్నట్లు.

'ఒక్కోసారి అది తెరలు తెరలుగా వస్తుంది కదా—కాస్త సర్దుకోగానే పడుకుంది—మళ్ళీ వస్తే మళ్ళీ ఏడుస్తుంది,' అన్నాడతను నిర్లక్ష్యంగా.

'అయితే నేను కోర్టుకి వెళ్ళినా, మరేం భయం లేదు కదా,' అన్నాడు నిరంజనం ఆదుర్దా వ్యక్తం చేస్తూ.

'మహారాజులా వెళ్ళండి—ఈ మందు తాగించాక అసలు మళ్ళీ నొప్పి రాదు.' అన్నాడు డాక్టరు బ్యాగు సర్దుకుంటూ.

'సాయంకాలం కోర్టునుంచి వస్తూనే, 'పాప కెలా వుంది మీనాక్షీ. మళ్ళీ ఏడవ లేదు కదా,' అంటూ ఆత్రంగా ఇవతలి గదిలో నుంచే అడిగాడు. 'అబ్బే ఏడవ లేదు' అంటూ తలుపు కొద్దిగా తెరిచి, పిల్ల కనిపించకుండా ఓరగా వేసి — గుమ్మంలో కూర్చుంది మీనాక్షి చిన్నగా నవ్వుతూ.

'ఎంత భయం వేసిందనుకున్నావు — నోరు లేని పిల్లలకి ఏం బాధో కూడ తెలుసుకోలేం— మందు పట్టావు కదూ.' తల్లిడిల్లి పోయిన ప్రాణం కుదుటబడినట్లుగా వుంది అతనికి.

'అత నిచ్చింది పారవేయటం ఎందుకని వేశారనుకోండి—అయినా కడుపునెప్పికాదు ఏంకాదు...'

'ఏం? డాక్టరు నిన్ను పథ్యం చెయ్యమన్నాడనా?'

'బాగుంది. అవసరం అయితే చెయ్యనా ఏమిటి? అయినా ఇప్పుడు మాత్రం నేనేం తినేస్తున్నాను—డాక్టర్ని పిలిస్తే ఏదో ఒకటి చెప్తాడు—ఆ ఏడుపుకి కారణం వేరు.'

'ఏమిటది?' కుతూహలంగా అడిగాడు.

'మిమ్మల్ని అడక్కుండానే నేను మాట ఇచ్చేశాను—ఆ ఏడుపు చూస్తే భయం వేసింది మరి — మీకే ఎలాగో నచ్చ చెప్పొచ్చునని...'

'ఇంతకీ ఏమయిందసలు?' అలక్ష్యాన్ని భరించలేని ఆత్రుత వుంది ఆ గొంతులో.

'మా అమ్మకో చెల్లెలుండేది—పిన్ని నాకూ కొద్దిగా జ్ఞాపకం వుందిలెండి — ఆవిడ చిన్నప్పుడే మొగుడు పోయాడు. పిల్లల్లేరు. పన్నెంటో ముద్దుగా ఎత్తుకు తిప్పేదిట—

నాకు పదేళ్లప్పుడనుకుంటా ఆవిడ పోయింది,....'

సాలోచనగా నిరంజనం కనుబొమలు ముడుచుకున్నాయి.

'నాకూ ఆదివరకు ఇలాంటివంటే నమ్మకం వుండేది కాదు—ఇప్పుడు దృష్టాంతంగా చూశాక నమ్మకుండా ఎలా—రెండురాత్రుళ్ల నుండీ అమ్మకి కలలో పిన్ని కనిపిస్తోందిట. ఎప్పుడూ లేనిది ఇలా వస్తోందేమిటని అనుకుందిట కూడ—పాప ఎంతకీ ఏడుపు మానకపోయేసరికి హఠాత్తుగా ఆ సంగతి జ్ఞాపకం వచ్చింది ఆవిడికి—పిన్ని పేరు పెట్టుకుంటానని అనుకో అమ్మా నీ పిల్ల నీకు దక్కుతుంది అంది—వారేమంటారో, వాళ్లొచ్చేదాకా కూర్చుంటే పిల్ల ఏమవుతుందో అని భయం వేసింది—అమ్మ చెప్పినట్లే దణ్ణం పెట్టుకున్నాను— అంతే, ఏడుపుమాని పాలుతాగి నిద్రపోయింది.' నిరంజనం అంతవరకూ బిగపట్టి వుంచిన వూపిరి ఒక్కసారి వదిలాడు—అతని మొహం వంక చూస్తూ,

'నీకు కోపం వచ్చింది కదూ' అంది మీనాక్షి. అతను వద్దంటే, ఆ పేరు పెట్టకపోతే పాప ఏమయిపోతుందోనన్న బెదురు స్పష్టంగా వ్యక్తం అవుతోంది ఆ గొంతులో.

'ఛ. కోపం ఎందుకూ — పాపకన్నా ఎక్కువా ఏమిటి, ఆ పేరే పెడదాంలే— అసలు ఇలాంటివాటిలో నిజం ఎంత వుందా అనే ఆలోచిస్తున్నాను.'

'ఏదో సంగతేమోకాని, నాకు పూర్తిగా నమ్మకం కుదిరింది బాబూ,' అంది మీనాక్షి....

పరధ్యానంగా కూర్చున్న నిరంజనానికి, కాఫీ త్రాగలేదన్న సంగతి హఠాత్తుగా గుర్తువచ్చి, టేబిలుమీద పెట్టిన గ్లాసు అందుకున్నాడు. ఆ గోరువెచ్చటి కాఫీ గొంతులో పోసుకుని గ్లాసు కిటికీలో పెట్టాడు.—అలా ఎక్కడికయినా వెళ్లి వద్దాం అని బట్టలు మార్చుకుంటుండగా మధు మెల్లిగా గదిలో అడుగుపెట్టాడు.

'ఏమిటి వాళ్ల కబుర్లు.' నిరంజనమే ముందు పలకరించాడు.

'అక్కడి సంగతులే—వింటూంటే మన వుంతా ఏమిటోగా అయిపోతోంది' అన్నాడు మధు చెల్లెలిమీద అభిమానం పొంగుకు వస్తూండగా.

నిరంజనం ఒకసారి తల పంకించి, 'అయితే ఆ గొడవలన్నింటికీ కారణం వాళ్ళొక్కరేననీ, మనమ్మాయి తప్పు ఏమీలేదని

అనగలవా?' అన్నాడు.

మధు తెల్లబోయాడు.

'నేను వాళ్లని వెనకేసుకురావటంలేదు— ఒకరిని అనేముందు మన తప్పుకూడ



మనం తెలుసుకోవటం మంచిదని చెప్తున్నాను—

'వసూ సంగతి మనకి తెలియనిది కాదుగా. తల్లిలేని పిల్ల అంటూ అతి ముద్దు చేసేశారు మీ అమ్మమ్మ. ఒక్క పనీ చెప్పలేదు—ఆ అతి గారం పనికిరాదని తను అడిగినదానికి నేనెప్పుడయినా అశ్రద్ధచేస్తే, ఏడ్చి మారాంచేసి అమ్మమ్మతో ఫిర్యాదుచేసి తన పంతం నెగ్గించుకునేది. తను ఆడింది ఆటగా పాడింది పాటగా సాగింది ఇక్కడున్నన్నాళ్ళు—అక్కడకూడ అలాగే జరగాలనుకోడం...'

'అదీ కొంత నిజమే అనుకోండి. అంతమాత్రంచేత తప్పంతా మనమ్మాయిదే నన్నట్టు ఉపేక్షించి వూరుకోటం—'

'న్యాయం కాదంటావు—ఇప్పుడే మనం కలగజేసుకోడం ఎంత అసందర్భంగా వుంటుందో ఆలోచించు—

'ఒక్కమాట చెప్తాను విను-ఈ ఉమ్మడి కుటుంబం అనేది తరతరాలనుండి మనలో వస్తున్న ఒక కట్టుబాటు. తల్లీ తండ్రీ పోయాక అన్నదమ్ములు విడిపోవడానికే ఎంతో బాధపడుతూంటారు—ఉద్యోగంకోసం కొడుకూ కోడలూ మరో ఊరు వెళ్ళిపోతున్నారంటేనే బాధపడే తల్లిదండ్రులుంటారు—తల్లీ తండ్రీ అంతా వుండి ఇంకా చదువులు పెళ్ళిళ్ళు కావలసిన తమ్ముళ్ళు చెల్లెళ్ళు వుండగా పెద్దకొడుకు విడిపోతాననటం-ఏమో, అందుకు నేను మధ్యవర్తిగా వెళ్ళలేను. అతనికి మరోదగ్గర ఉద్యోగం అయే అవకాశం వుందా అంటే అదీ లేదు. ఆ వూళ్ళోనే మరో ఇల్లు తీసుకుని వుండటం నలుగురిలోనూ ఎంత నవ్వులపాలు కావలసివస్తుందో నీకు తెలియదు.- వేలకి వేలు పోసి చదువు చెప్పించి, కొడుకు తనదగ్గరే వుండాలని మరో యింత డబ్బుతో డిస్పెన్సరీ అదీ పెట్టిస్తే, ఇవాళ కాస్త ప్రాక్టీసు అందుకుంది కదా అని పెద్దవాళ్ళని కాదనడం న్యాయంకాదు.'

ఏం చెప్తాడు మధు. తండ్రిమాటల్లో వున్న సబబు అతనికీ అర్థం అయింది. కొద్దిక్షణాలు ఆగి మళ్ళీ నిరంజనమే మొదలుపెట్టాడు.

'అసలు కుటుంబాలలో ఈ కలతలు ఎందుకు వస్తున్నాయా అని ఆలోచిస్తే నాకు ఒక్కటే తోస్తోంది. పెళ్ళయి కొత్త కోడలు ఇంటికి వస్తోందంటే ఎంతో అభిమానంగా ఆదరించి తమలో కలుపుకోవాలనే ఉద్దేశ్యంతోపాటు, ఆమె ఎవరో పరాయిది, తన కొడుకు ప్రేమాభిమానాలని తమకి కాకుండా చెయ్యటానికి వచ్చింది అన్న భావం కూడ అంతర్గతంగా వుంటుందనుకుంటాను-ఈ కోడలయినా అత్తగారు కూడ తల్లిలాంటిదే అని గౌరవించటానికి బదులు ఆవిడ తనని రాచి రంపాన పెడుతుంది, తను ఎంతమాత్రం లొంగకుండా వాళ్ళని ఎదుర్కోవాలి అన్న ధోరణి కూడ అలవాటు చేసుకుంటుంది. ఇలా ఎవరి అభిప్రాయాలు వాళ్ళు స్థిరపరుచుకుంటూపోతే ఘర్షణ తప్పదు.'

'అభిప్రాయభేదాలు రావటానికి అత్తాకోడలే అన్న మాటేమిటి? తల్లీ పిల్లలకి రావచ్చు. అన్నదమ్ముల మధ్య రావచ్చు.' అన్నాడు మధు, ఈ రగడంతకీ కారణం తన చెల్లెలే కాదేమోనన్న ధోరణిలో.

'అదీ నిజమే. పదిమంది కల కుటుంబంలో అందరి అభిరుచులూ అభిప్రాయాలు ఒక్కటి ఎప్పుడూ కావు. అయినా ఒక్క దగ్గరే పెరగడం, రక్త సంబంధమైన ప్రేమాభిమానాలు వాళ్ళని ఒక విధమైన అనుబంధంతో బంధించేస్తాయి. అందుకే అప్పుడప్పుడు కాస్త అసంతృప్తి కలుగుతున్న వాళ్ళంతా ఓ విధమైన జీవితానికీ అలవాటు పడిపోతారు. అందులో వాళ్ళకి కష్టమూ అనిపించదు, ఆ ఇంట్లో గొడవలు రచ్చకీ ఎక్కవు. కాని, ఆ యింటి ఆచారాలకీ అలవాట్లకీ పూర్తిగా వ్యతిరేకమయిన పద్ధతులలో పెరిగిన పరాయిపిల్ల, అందులోనూ జ్ఞానం వచ్చిన అమ్మాయి వ్యక్తిత్వాన్ని చంపుకుని అంత త్వరగా వాళ్ళతో ఎడ్జస్టు కాలేదు అందుకే ఈ గొడవలన్నీ—తప్పు ఎవరిదైనా కాని, ఆ విధంగా రేగిన గాలి దుమారంలో మరీ ఉక్కిరి బిక్కిరి అయిపోయేది ఆ యింటికి మొదటగా వచ్చిన కోడలే. ఆ అమ్మాయి వల్ల వచ్చిన కలతలూ అభిప్రాయభేదాలు మొదట్లో వాళ్ళకి విపరీతంగా అనిపించినా క్రమంగా అవతలి వాళ్ళ ఉద్దేశ్యాలకి కూడ విలువ ఇవ్వటం ప్రారంభిస్తారు. ఒకరినొకరు అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తూ సర్దుకుపోతారు—కరే, కాలం గడిచిన కొద్దీ ఆ భేదాలు మరీ ఎక్కువై తెగతెంపులు చేసుకున్న కుటుంబాలు కూడ ఉన్నాయనుకో—'

ఉపన్యాసంలాంటి తండ్రిమాటలు వింటూ చేతి వేళ్ళ గోళ్ళ చూసుకుంటూ కూర్చుండిపోయాడు మధు.

'ఒక విధంగా ఆలోచిస్తే అదే మంచిదనే ఏమో అనిపిస్తుంది—రాయుడు తెలుసు కదూ నీకు,' అడిగాడు నిరంజనం.

'ఆ రైస్‌మిల్లాయన కదూ, నగరం నించి వస్తూంటాడు' అన్నాడు మధు కుతూహలంగా తండ్రి కళ్ళల్లోకి చూస్తూ.

'ఆ అతనే. అతనికి ఆరుగురు కొడుకులు ముగ్గురు కూతుళ్ళు. మొదటి ఇద్దరు కొడుకులకీ ఒక్కనాడే పెళ్ళి చేశాడు. కొత్త కోడళ్ళిద్దరూ ఇంచుమించు ఒక్కసారే అత్తవారింటికి వచ్చారు—పిల్లింట్లో అలవాట్లు అది ఒకరకంగా వుండేవి. ఆ కోడళ్ళిద్దరిదీ చెరోపద్ధతిను. దాంతో ఏవో గొడవలూ చిన్న తగూలు మొదలైనాయి. ఆడవాళ్ళ విషయంలో జోక్యం కలిగించుకోటం ఎందుకని అతను వూరుకున్నాడు మొదట రానురాను ఆ గొడవలు ముదరటం, ఒక్కోసారి కొడుకులు భార్యలని వెనకేసుకువచ్చి తల్లితో పోట్లాడటంతో ఎవరికీ చెప్పలేక మనస్సు స్థిమితంలేక ఆవిడ ఆరోగ్యంకూడ పాడయింది. దాంతో గత్యంతరంలేక ఆ ఇద్దరు కొడుకులనీ కోడళ్ళనీ వేరే వుండమన్నాడు. తరువాత మిగతావాళ్ళకి కూడ పెళ్ళిళ్ళయాయి. కొత్త కోడలు ఏ పదిరోజులో అత్తవారింట్లో వుండటం, తరువాత భర్తతో వేరే ఇంటికి వెళ్ళిపోవటం— ఇది పద్ధతిగా పెట్టాడు. అందరూ కలిపి ఆదివరకులాగే వ్యాపారం చేస్తున్నారు ఎవరి వాటాకి వచ్చినలాభంతో వాళ్ళు సంసారాలు గడుపుకుంటున్నారు. ఒక అతనికి పిల్లలెక్కువనీ, ఇంకో అతని భార్య భాగ్యవంతురాలనీ అలాంటి గొడవలేకుండా హాయిగా గడిచిపోతోంది కాలం. [illegible] బాధ్యత మీద పడటంతో కష్టం సుఖం వంటపట్టి అందరూ కూడ ఎంతో జాగ్రత్త అలవాటు చేసుకున్నారు— మొదట్లో ఎంతో తప్పు చేసినట్లు సిగ్గుగాను బాధగాను అనిపించినా ప్రాణం హాయిగా వుంది అంటూ ఉత్తమం కాని అందరూ అలా వుండలేదుగా

[illegible]."

'అది నిజమేనండీ—తనేదో చెప్పింది కదా అని అన్నాను.' పొరపాటు చేశాను అన్న భావం వ్యక్తం చేస్తూ తల వంచు కున్నాడు మధు.

'అమ్మాయి చెప్పిందాంట్లో కొంత నిజం కూడ ఉందేమోలే — ఇదుగో రెండో కొడుక్కి కూడ పెళ్ళయింది కదా. అతనూ ప్లీడరు. అక్కడే వుండి తండ్రికి సహాయ పడవలసినవాడు—అంతా కలిసి ఏం ఏర్పాటు చేసుకుంటారో చూద్దాం.'

* * *

దీపావళి వెళ్ళగానే సుధ వచ్చింది. తరువాత రెండు రోజులకే వసంత కూడ వెళ్ళి పోయింది.

కొద్ది కొద్దిగా ప్రారంభమయిన చలికి తోడు—ఒక్కో సంవత్సరం దీపావళి ముందు వచ్చే మునురు ఈ ఏడు ఇప్పుడు మొదలు పెట్టింది. గాని మార్పుకి ఊరందరికీ జలుబు బాధగ్గులూ పట్టుకున్నాయి.

జలుబుతో అవస్థపడుతున్నా అందరిలా ఓ దగ్గర కప్పుకు పడుకోకుండా అంత చలిలోనూ, పై నుంచి వానపడుతున్నా తెల్లవారగట్ల నూతి దగ్గర చన్నీళ్ళ స్నానం మాత్రం మానలేదు సీతమ్మగారు. ఎవరైనా వారించబోతే ఈ 'కాస్తంత జలుబా నష్టం చేస్తుందర్రా, దీనికి భయపడి కార్తీక స్నానం మానుకోమంటారా. మరొక్క పదిరోజులేగా' అంటూ కసిరేది. ఉదయమే స్నానం చేసి పూజ ముగించుకుని వంట కూడ పూర్తిచేసి ఆ వంటింట్లోనే ఓ వార కొంగుపరుచుకుని పడుకుంది.

నిరంజనం మధు స్నానాలు ముగించి టైమయిపోయిందని తొందరపడుతూంటే గబగబ వంటింట్లోకి వచ్చి చూసింది సుధ. సీతమ్మగారు కళ్ళు మూసుకుని మెల్లిగా మూలుగుతోంది. నాలుగు రోజుల నుంచీ వున్న జలుబు భారమే అనుకుంది సుధ. హడావిడిగా పీటలు వాల్చి కంచాలు, మంచి నీళ్ళు పెట్టింది. ఆ అలికిడికి కూడ ఆవిడ లేచి కూర్చోక పోవడంతో కొంచెం దగ్గరికి వెళ్ళి, 'మామ్మగారూ లేస్తారా? వాళ్ళకి ఆలశ్యం అయిపోతుంది' అంది మెల్లిగా.

ఆవిడ బలవంతాన కళ్ళు తెరచి చూసి, 'ఏం [illegible] బాగుండలేదమ్మాయి. నువ్వే వడ్డించేయి' అంది.

సుధ తెల్లబోయి మీరు కొంచెం మడిగా తీసుకోరూ,' అంటూంటే.

'నాకేం తినాలనిలేదు అన్నీ మూసేసుకో.' అని మళ్ళీ కళ్ళు మూసుకుంది ఆవిడ.

వడ్డన అయిందో లేదోనని హడావిడిగా వచ్చిన మధు అమ్మమ్మ పరిస్థితి చూసి వంటిమీద చెయ్యివేసి,

'జ్వరం పేలిపోతోంటే, చలిలో నేల మీద పడుకున్నావా. లే. మంచంమీద పడుకుందువుగాని,' అంటూ లేవదీసి, 'ఎన్ని చెప్పినా నీ స్నానాలు మానవుకదా, పోనీ కాసిని వేణ్ణీళ్ళయినా పెట్టుకోవు. చన్నీళ్ళ స్నానం చేస్తేనేకాని పుణ్యం రాదు కాబోలు.' అంటూ ఆవిడ్ని మెల్లగా నడిపించుకు తీసుకువెళ్ళి పక్క పరిచేసి పడుకో బెట్టాడు.

'నాకు జ్వరం రాందే. కాస్త జలుబు చేసిందంతే. ఈ పూటకి మిరియాల కషాయం తాగితే అదే పోతుంది.' అంది ఉహూహూ అని మూలుగుతోనే.

'సరేలే స్వంత వైద్యం కూడ మొదలు పెట్టకు. నేను కాలేజీకి వెళ్ళేటప్పుడు డాక్టరుగారికి చెప్తాను. ఆయన వచ్చి చూస్తారు.' అని రగ్గు కప్పివచ్చాడు.

'ఎందుకురా అంత హడావిడి చేస్తావు. నా ప్రాణం పోతుందని భయమా. ఈ జలుబులూ జ్వరాలు నష్టం చెయ్యవు.' అని ఆవిడ వెనకనుంచి అంటూనేవుంది.

'పెద్దతనం వచ్చినకొందీ చాదస్తం ఎక్కువవుతుంది. ఒంట్లో బాగుండక పోయినప్పుడయినా కాస్త ఆచారం తగ్గించు కుంటే బాగుండేది—జ్వరం బాగావుందా.' అన్నాడు నిరంజనం.

'టెంపరేచరు చూశ్లేదనుకోండి. బాగా వున్నట్లేవుంది—సుధా, డాక్టరుగారు వచ్చి వెళ్ళాక నూరన్నని పంపించి మందు తెప్పించు— మధ్యాహ్నం క్లాసులు లేవులే, త్వరగానే వచ్చేస్తాను.' అని, చేయాల్సింది తెలియజెప్పాడు మధు.

సాయంకాలం ఓ మహాయజ్ఞం చేసినట్లే వంట ముగించింది సుధ — నిముషానికి నాలుగుసార్లు 'మామ్మగారూ ఆవాలెందులో వున్నాయి — పోపులో ఇంగువ వెయ్యాలా— ఓ పావుగంట వేగాయి, ఇంక ముక్కలు దింపేసేయమంటారా,' అంటూ వచ్చి, జ్వరంతో మూలుగుతున్న ముసలావిడ్ని అడిగి మరీ వేసింది.

వడ్డన అయ్యాక మొగవాళ్ళని పిలిచింది.

వంకాయ వేపుడు— ఓ ముక్క తీసి నోట్లో పెట్టుకున్నాడు. కనరువాసన. అసలు ముక్క మెత్తపడలేదు. తండ్రి వంక చూశాడు. అతనూ కలుపుకోబోయిన కూర తీసి పక్కకి పెట్టేశాడు—

దోసకాయ పచ్చడి కలుపుకుని నెయ్యి వేసుకున్నాడు. ముద్ద నోట్లో పెట్టుకునే సరికే వాంతి వచ్చినంత పనయింది. గబుక్కున లేచివెళ్ళి, ఉమ్మేసి వచ్చాడు.

'ఏమయింది?' అన్నట్లు చూసింది సుధ.

'ఉప్పు ఉందా?' అన్నాడు మధు.

'అయ్యో ఇంకా చాల్లేదా. అక్కడికే చారెడు పోశానే.' అంటూ ఉప్పుజాడీ తెచ్చింది. మధుకి వళ్ళు మండిపోయింది.

'చాల్లే పెట్టుకెళ్ళు. ఇంట్లో వున్న దంతా పోశావేమోనని అడిగాను — ఉప్పు వరే దోసకాయ చేదు చూడాలని తెలియదూ?'

సుధ కూడ కోపంగా ఏదో చెప్ప బోయింది.

'సరేలే ఓనమాలు నేర్చుకున్ననాడే పండితులయిపోరుకదా, రెండురోజులు పోతే అదే అలవాటవుతుంది.' అంటూ కొడుకుని శాంతపరచి,

'పెరుగు వడ్డించమ్మా.' అంటూ పచ్చడి అన్నం ప్రక్కకి తీసేసి పై అన్నం ముందుకి తీసుకున్నాడు నిరంజనం.

సుధ పెరుగు గిన్నె గరిట తెచ్చింది; రాయిలాంటి పెరుగువిళ్ళ గరిటతో తీసి మామగారికి వెయ్యాలనే సదుద్దేశ్యంతోనే. కాని, గిన్నెమీది మూత తీసి గరిటతో తియ్యబోయేసరికేముంది?

'అయ్యో, పాలు, మధ్యాహ్నం తోడు పెట్టటం మరిచిపోయానులావుంది,' అంది, నాలిక్కరుచుకుని ఆ స్థితిలో సుధ మొహం చూసేసరికి మధుకి నిరంజనానికి కూడ నవ్వు వచ్చింది.

'పోన్లే, మధ్యాహ్నం మజ్జిగ వుంటే తీసుకురా' అన్నాడు నిరంజనం నవ్వాపుకుని.

ఇద్దరూ అర్ధాకలితోనే లేచిపోయారు. తను అంత కష్టపడిచేసిన వంట వాళ్ళకెందుకు నచ్చలేదోనని సుధ కూడ ఓసారి రుచిచూసి, నాలుక పీక్కుంటూ లేచి పోయింది—మజ్జిగ అన్నం కూడ తినబుద్ధి కాలేదు.

సీతమ్మగారికోసం తెప్పించుంచిన బత్తాయి పళ్ళు అందర్నీ ఆదుకున్నాయి.

(ఇంకా ఉంది)

ఆత్మసాక్షి

(47వ పేజీ తరువాయి)

కూర్చునేవాడు. ఎప్పుడూ పరధ్యానము ఏదో ఆలోచన. అప్పుడప్పుడు పెదవులు కదిలిస్తూ ఏదో గొణుక్కునేవాడు. తల్లితో ఏదో చెప్పాలని ప్రయత్నించేవాడు. కాని తీరుటికి వచ్చి కూర్చునేసరికి మాట పెగిలేది కాదు. ఈ అంతర్వేదనతో నరకం అనుభవించాడు. భూభారమంతా అతనిమీదే వున్నట్లు కృంగిపోయాడు. రాత్రిపూట అప్పుడప్పుడు అతని గదిలోంచి వెక్కి వెక్కి ఏడుస్తున్న శబ్దం వినిపించేది తల్లి వెళ్ళి తొంగి చూస్తే, అతను ఏదో ఉత్తరం చదువుతూ, జుట్టు పీక్కుంటూ ఏడుస్తుండేవాడు. [illegible] తల్లి అడిగితే "ఇబ్బే - ఏం లేదమ్మా" అని గబగబా వెళ్ళిపోయేవాడు. అతను కర్తవ్యాన్ని విస్మరించి యాంత్రికంగా జీవించసాగాడు.

అతన్ని చూసి లోకం నవ్వుకుంది.

'జగన్నాథానికి పిచ్చిపట్టిందేమో' అనేవాళ్ళంతా. అతని ముఖం అరకత్తై కాంతిహీనమైపోయింది. అతని చూపులు శూన్యాన్ని చూస్తూ ఏదో అన్వేషిస్తున్నట్లుగా వుండేవి. అయితే అతని ఈ నిరీక్షణలో అర్థంలేదు. తనని తాను సంస్కరించుకోలేక, దాన్ని మరిచిపోలేక దౌర్బల్యంతో బాధపడ్డాడు. అతని జీవితంలో క్రమంగా శూన్యం ఏర్పడుతోంది. అతని మనస్సు గొంగళి పురుగులా ముడుచుకుంది. ఒక విధంగా మొద్దుబారిపోయింది. అతను ఏమీ చేయలేక పోయాడు.

కాలం అతన్ని చూసి హేళనగా నవ్వి జారిపోయింది.

అతనిలో అగ్నిపర్వతాలు ప్రజ్వరిల్లాయి. ఈ ఆవేదన అతన్ని దహించింది. అతనిలో సంఘర్షణ పరాకాష్ఠనందుకుంది. అతని జీవితం సమస్య అయింది.

అతని బాధకి కారణం ఎవరికీ తెలియదు. అతని స్థితి చూసి అయిన వాళ్ళు వివాహం చేసెయ్యమని సలహా చెప్పారు. ఇక్కడే వచ్చింది చిక్కు. పెళ్ళి ప్రసక్తి రాగానే వినబట్టుకోలేకపోయేవాడు లేదా ఇష్టం లేనట్లు ముఖం పెట్టేవాడు. అయితే ఎన్నాళ్ళని వదలేను.

ఒకరోజు పట్టుపట్టి అడిగింది.

'నాతోనైనా చెప్పరా, సరోజ ఎందుకు వద్దు?'

అతని ముఖం తిప్పుకున్నాడు. హృదయాన్నెవరో రంపంతో కోసినట్లయింది.

'చెప్పవేంరా?'

అతని సర్వావయవాలు బాధతో కృంగిపోయినయి.

'ఏమైనాసరే సరోజను చేసుకోవాల్సిందే. దానికి నువ్వంటే ఎంత ప్రేమో తెలుసా? ఎప్పుడూ నిన్నే తలుచుకుంటూ వుంటుంది. చిన్నప్పట్నించి అనుకున్న సంబంధం.'

అతను మలినమైన ముఖాన్ని రెండరచేతులలో దాచుకున్నాడు. అతని ముఖానికి ఒకనాడు అరచేతిలో నిండిన ఛాయ కన్నీరు తగిలింది.

'సరోజకేం తక్కువరా? అందం లేదా? క్లాసోకూ సోస్తు చదువుకున్నది—'

అతను కూర్చోలేక లేచాడు.

'లేచావంటే నా మీద ఒట్టే. చాల రోజులనుంచి చూస్తున్నాను. ఏమిటి నీ సంగతి? పెళ్ళీగిళ్ళీ లేక సన్యాసుల్లో కలుస్తావా? చెప్పు. మామయ్య మనకు చేసిన ఉపకారాన్నిబట్టి అయినా సరోజను చేసుకోవచ్చు.'

కాళ్ళకు ఎవరో బంధాలు వేసినట్లయి కూలబడిపోయాడు. అతని జీవితానికి పక్షవాతం వచ్చినట్లయింది మనసులో 'నన్నేం చేయమంటావు ఛాయా, నేను చచ్చిపోతున్నాను' అని ఏడ్చాడు.

'ఎవరినన్నా ప్రేమించావా?'

శూలంలా గుచ్చుకుంది తల్లి ప్రశ్న. అతనిలో ఆత్మ విమర్శ ప్రారంభమైంది. అతని హృదయంలో, రాత్రిలో నగిగిపోతున్న పగలు. పాడుబడిన దేవాలయం, భూమిమీద పడి పక్కన నవ్వుతున్న చినుకులు, ఛాయ—అన్నీ ఒకటొకటిగా మెదులుతున్నాయి. మనసు నెవరో పిండినట్లయింది. శాంతి లేకుండా పోయింది

'ఏరా?'

అతని గుండె బ్రద్దలైంది. కన్నీరు దాక్కోలేకపోయింది

'నా కన్నీరు చూడటం నీ అభిమతమా? నువ్వే వద్దంటే సరోజ ఏం చేస్తుందో చెప్పలేను ఈ ఇంటి కోడలు కావటానికి సరోజకే హక్కుంది. ఈ తల్లి వద్దను కుంటే నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యి.'

తల్లి రుద్ధకంఠంతో అంది.

అతను కరిగిపోయాడు. అతని కన్నీటిలో ఛాయ కరిగిపోతున్నది. అతని భావాలు చెదిరిపోతున్నయి.

ఒకనాడు ఆవేశంలో ఉద్రేకంలో క్షణికాన్ని శాశ్వత మనుకుని అందని భవిష్యత్తునందుకుందామని అవివేకంతో ఏ తప్పు చేశాడో అది అతని జీవితమనే అరణ్యాన్ని కార్చిచ్చులా దహించసాగింది. అతని జీవితం వెనక్కి నడువసాగింది. అతను నిస్సహాయుడైపోయాడు. మేనమామ ఒత్తిడి ఎక్కువైంది అతను ఆత్మవంచన చేసుకున్నాడు. ఇక వివాహానిక అంగీకరించక తప్పలేదు.

* * *

'ఏడుస్తున్నావా?'

జగన్నాథం తలెత్తాడు.

అతని ముఖం కన్నీటిలో తడిసిపోయింది.

ఛాయ అదోవిధంగా నవ్వింది.

'ఏడ్చి ఏం ప్రయోజనం? ఆ నాడు తెలీలేదా ఈ విషయం? ఏ ధైర్యంతో గుడిలో ప్రమాణం చేశావు? పాడుబడిందని గుడిలో దేవుడు లేడనుకున్నావా? చేతులు కాలాక ఆకులు పట్టుకుని ప్రయోజనం ఏమిటి? కాని ఇప్పుడు కోరింది నీ ఆకులు కావు—నా బ్రతుకు.'

అతను అపరాధిలా తల వంచుకు కూర్చున్నాడు.

ఆమె చిట్లూర్చి 'ఉండు. టీ అయినా తెస్తాను' అంది లేస్తూ.

'వద్దు.'

'పరవాలేదు. నా ఆతిథ్యం స్వీకరించు. బీదదాన్ని. ఇంతకన్నా నేనేమీ ఇచ్చుకోలేను.' అంది పొయ్యిలో నిప్పుచేసి.

పొయి భగభగా మండుతున్నది

అతని ఆలోచనలు వేడెక్కిపోతున్నయి. అతనిలో వివేకం మేల్కొంది.

టీకి నీళ్ళు పడేసి వచ్చికూర్చుంది ఛాయ.

'నీ వలన నే నెంత బాధపడ్డానో తెలుసా? నేనే కాదు—కన్నందుకు మా నాన్న.—మా చెల్లెళ్ళు. నే నొక మాయని మచ్చని వీళ్ళకి. పతితురాల్ని. సంఘంలో స్థానం లేనిదాన్ని. నా మూలంగా మా నాన్న ఉద్యోగం కూడా పోగొట్టుకున్నాడు. వేరేగతిలేక ఊరికి దూరంగా ఈ గుడిసెలో అవస్థపడుతున్నాము. రాత్రి అని పగలు అని లేక మా నాన్న అవస్థపడుతున్నాడు. రేపు వీళ్ళ పెళ్ళి ఎలా అవుతుంది?' అని ఒక్కక్షణం ఆగి 'నువ్వంటే నన్ను మర్చిపోయావు గాని నే నలా మర్చిపోలేకపోయాను. నీతో అంతగా ముడిపడిపోయింది నా జీవితం. నీవు లేని నేను లేను అనుకున్నాను. నా కోసరం ఇంత త్యాగం చేస్తున్నానని గర్వపడ్డానుగాని నన్నన్యాయం చేస్తావని కలలో కూడా అనుమానించలేకపోయాను. నా ఉత్తరాలకి జవాబు రాకపోవటంతోగాని నా బ్రతుకు నట్టేట్లో మునిగిందని తెలిలేదు.'

ఛాయ ఆగి, టీ చేయటానికి వెళ్ళింది.

అతని రక్తం టీ నీళ్ళ లాగే సలసల మరుగుతున్నది. గతాన్ని భవిష్యతుని కలుపుతున్నది మనస్సు. ఆత్మ న్యాయాధికారియై ఛాయకన్నా తీవ్రంగా ప్రశ్నిస్తున్నది.

'టీ తీసుకో'

మౌనంగా అందుకున్నాడు.

'నా కథ చెప్పి విసిగిస్తున్నా ననుకోకు. నా బాధ కొద్దీ అంటున్నాను. నా స్థితిలో వుంటే నువ్వేం చేస్తావు?

నీకు ఒక చెల్లెలుంటే ఆమె కిలాంటి అన్యాయమే జరిగితే ఎంత బాధపడతావు? లోకం ఇతరుల తప్పులను భూతద్దంతో చూస్తుంది దొరికిపోయామో చచ్చిపోయామన్నమాటే.'

అతని హృదయం కురుక్షేత్రం అయింది

'నేను నీ అంత నీచానికి దిగజారలేదు ఒక విధంగా నీ పేరు చెప్పి గొడవచేద్దును కాని నీ పేరు బయట పెట్టలేదు. ఎందుకంటావా? ఇందులో నా తప్పుకూడా వుంది నీలో వున్న ప్రమాదకరమైన ఆకర్షణకి లొంగిపోయాను. సరోజకి అడ్డం రావడం నా అభిమతంకాదు నువ్వు అంత తెగేసి చెబుతుంటే నమ్మాను. నాకూ ఆశ వుంది. నేను స్త్రీని. నాలో ఆశలు, కోరికలు వున్నయి. కాని నా బీదతనం వాటన్నిటినీ చంపేసింది. నీ మూలంగా అవన్నీ పునర్జన్మనెత్తాయి. నా అరచేతులో నువ్వు పెట్టింది వైకుంఠమని భ్రమపడ్డాను. నా కళ్ళ ముందు నిలిపిన రంగురంగుల స్వప్నాలను చూసి మురిసిపోయాను. నీ కోరికకు లొంగిపోయాను.

నీ వ్యక్తిత్వం గొప్పదని నమ్మి నీవు స్త్రీ

తీరుస్తావని ఆశపడ్డాను. కాని—'ఛాయ మళ్ళీ దుఃఖం ఆపేసింది.

అతని హృదయం చెరువైంది. అతన్ని తన వాక్చాతుర్యంతో రెచ్చగొడుతున్నది ఛాయ.

ఎవరో అతన్ని మనసులో సంస్కరిస్తున్నారు.

'ఫలితం నే ననుభవిస్తున్నాను నా పిల్లకి తండ్రి ఎవరో చెప్పలేని స్థితికి దిగజారిపోయాను. నా మాతృత్వం వంచనతో కూడుకున్నది అందులో సత్యంలేదు. కాగితప్పు పువ్వులాంటిది నా మాతృత్వం. ఇక రోజూ నా పాపముందు ఆత్మవంచన చేసుకుంటూ బ్రతకాలి భగవాన్—ఇదెంత శిక్ష?' అంది వెక్కి వెక్కి ఏడుస్తూ.

అతని గుండె బరువెక్కింది. ఆమె కన్నీరు అస్త్రాల్లా అతనిమీద పడుతున్నాయి. తాను చేసిన పాపానికి ఆమె ఎందుకు శిక్ష అనుభవించాలి?

'ఛా—యా!' అన్నాడు ఆవేదనగా.

'ఏం క్షమించమంటావా? పెద్ద మాట చాలా తేలిగ్గా అనేశావు అసలు నాలోవున్న బలహీనతవల్లనేగా ఇలా చేయగలిగావు. నాది శిలా కాని హృదయమైతే తెలిసేది. అసలు మీరు ఎప్పుడైనా స్త్రీ నిజ స్వభావం గుర్తించారా? కనీసం గుర్తించాలని ప్రయత్నించారా? మా కివ్వవలసిన కనీస గౌరవం ఇచ్చారా? ఆలోచించండి'

ఆమె ఆవేశంతో రొప్పుతున్నది

అతను లేచినిల్చున్నాడు గాలికి వాల్చిదరి ముందు లాంతరు అటూ ఇటూ వూగుతున్నది.

'నే నిదంతా గుర్తుచేసి నిన్ను బాధపెట్టాలని రమ్మనలేదు. ఏదో ఆవేశంలో అనేశాను. నన్ను మరిచిపో. ఇకనైనా బుద్ధిగా ప్రవర్తించు సరోజను సుఖపెట్టు. అందనివని తెలిస్తే ధైర్యంగా నీ కోరికలను శస్త్రచికిత్స చెయ్యి. మనిషిగా బ్రతుకు'

అతని మనస్సు వాచిపోయింది అతనిలో విప్లవం ప్రారంభమైంది.

అతనికి జ్ఞానోదయం అయింది.

'ఛాయా' అన్నాడు ఉద్రేకంతో.

'ఏమిటి? నాలో ఇంకేం మిగిలిలేదు. ఎలాగూ నా బ్రతుకింతే.'

అతను బాధగా తలదించుకున్నాడు.

'ఒక్కసారి ప్రేమను చూపించవా?'

ఆమె అడ్డు వచ్చింది.

'ఉహు! వద్దు దానికి నువ్వెవరో తెలీకుండా వుండటం చాలా మంచిది. నీకు అంతే. ఒకరినొకరు ఎప్పుడైనా గుర్తుపట్టటం తటస్థిస్తే ప్రమాదం—'

'దానికి నేను తండ్రిని.'

'ఎవరికి చెబుతావా మాట?'

'ఛాయా, నన్ను నమ్ము నిజం చెబుతున్నాను. నేను నిన్ను వివాహం చేసుకుంటాను'

ఆమెకి అంత బాధలోను నవ్వు వచ్చింది.

'నన్ను చూస్తే నీ క్కూడా ఎగతాళి అయిపోయింది కదూ? నా దురదృష్టం.'

'లేదు. నిజంగా నువ్వంటే ఎంతో ఇష్టం. కాని ఏదో భయం. ఎవరిదగ్గర బయటపెట్టే ధైర్యం లేకపోయింది.'

'అదే నేను చెప్పేది'

'కాదు. ఆ జగన్నాథం మరణించాడు. ఇప్పుడు ఈ రోజు క్రొత్త జగన్నాథం జన్మ ఎత్తాడు రేపు ధైర్యంగా మన ప్రేమ విషయం చెప్పి మన వివాహం జరిగేటట్టుకి చూస్తాను నీ కోసం సర్వస్వం రేపే పాట్నీ వచ్చి చెబుతాను. అవసరమైతే అందర్నీ త్యాగం చేస్తాను. ఈ రోజే నేను మనిషినైనాను.'

ఆమె మౌనంగా వూరుకుంది.

'నమ్మవా?'

'బ్రతుకుమీద ఆశలేదు. నీలో ఆలస్యంగా సంస్కారం కలిగింది. ఏం ప్రయోజనం?'

'నీతోడు.'

అన్నాడు ఆమె చెయ్యి పట్టుకుని చేతిలో చేయి వేసి.

ఆమె చెయ్యి మంచులా చల్లగా వుంది. అతనికి షాక్ కొట్టినట్లయింది. అతని కళ్ళు గిర్రున తిరిగాయి అతని మనస్సు స్తంభించిపోయింది అతని కళ్ళ ముందు గాఢాంధకారం అలుముకుంది. అతని మేధమత్తులో జోగింది అతనిలో చైతన్యం విలుప్తమౌతున్నది బాహ్యప్రపంచం పూర్తిగా మరచిపోయినాడు అతని నరాలు ఎగాకుతున్నాయి. భయంకరమైన నీరసం ఆవరించింది.

అతని ఆత్మ అలసిపోయింది అతనికంతా అయోమయంగా వుంది.

'ఏమిటిది ఛాయా, నా కేమిటోగా వుంది!' అన్నాడు,

అతని గొంతు బిగుసుకుపోతున్నది.

ఆమె పలకలేదు ఎవరో ఎండుటాకుల మీదనుంచి నడిచిపోతున్న శబ్దం వినిపించింది

ఒక మహాలయస్థితిని పొందాడతను.

అంతా నిశ్శబ్దం భయంకరమైన మౌనం నిశ్చలత!

అతనికి స్పృహ తప్పిపోయింది.

* * *

మరునాడు సూర్యకిరణాలు కళ్ళల్లో గుచ్చుకోగానే అతనికి మెలుకువ వచ్చింది.

అతను కళ్ళు నులుముకుని లేచి కూర్చున్నాడు.



ఎలా జరిగింది?

అంతా కలలోలా వుంది.

అతను చుట్టూ చూశాడు. అతని గుండె ఆగిపోయింది.

అదొక మహాశ్మశానం!

తల దిక్కుగా ఒక శవం తగలబడి పోతున్నది. ఉధృతంగా జ్వలిస్తున్నది భరించ లేని వాసన. ప్రక్కగా కపాలాలు వికృతంగా నవ్వుతున్నాయి.

ఎదురుగా మూడు సమాధులు మౌనంగా నిల్చున్నాయి, గతాన్ని భవిష్యత్తుని కలుపుతూ.

జగన్నాథం గాభరాగా చూసి ఒక్క ఉదుటున లేచి నిల్చున్నాడు. అతని బట్టలన్ని బురదతో నిండిపోయాయి. సూట్‌కేసు ఓ మూల పడింది.

ప్రక్కనేవున్న కుండపెంకులో 'టీ' వుంది.

అతనికి నిజంగానే మతిపోయింది. యాంత్రికంగా కాళ్లు రోడ్డుమీదకు లాగినయి. ఒక్క ఉదుటునలేచి రోడ్డుమీద పడ్డాడు.

అతను క్షణక్షణానికీ భయంతో కంపించి పోసాగాడు.

అసలు అలా ఎందుకున్నాడో అర్థం కాలేదు. అతనికి ఛాయ మళ్ళీ కనపడలేదు

ఈ విషయం ఎవరితోను చెప్పలేదు. అసలు ఆ నాలుగు రోజులు ఎవరితోను పలకలేదు ఇల్లు వదల్లేదు కొడుకులో యీ మార్పు చూసి తల్లి సంతోషించింది.

నాలుగు రోజుల తర్వాత అతని సరోజతో వివాహం జరిగిపోయింది.

'సరూ, ఛాయ రాలేదేం నీ పెళ్ళికి?' అన్నాడు గుండె చిక్కబట్టుకుని.

సరోజ నిట్టూర్చింది.

'ఏం చెప్పను బావా. ఎవడో దుర్మార్గుడు దాన్ని మోసం చేసాడు దానికి అరచేతిలో వైకుంఠం చూపి చివరకు పారిపోయాడు. అవమానం భరించలేక ఆరునెలల క్రితం చెరువులోపడి ఆత్మహత్య చేసుకుంది బావా!' అంది గద్గద స్వరంతో.

పెద్దక్కయ్య

మన చిత్రాలు విదేశీ చిత్రాలతో ఏదో ఒక విధంగా పోటీ పడుతూనే వున్నాయి టెక్నికల్‌గా ఎలానూ సరితూగలేము చాతనైనంతవరకు ముందడుగు వేయడం మంచిదే! 'నటీ నటులు ధైర్యం చేయాలే గాని 'సెన్సారు' ఇప్పుడు చాల లిబరల్‌గా వుంటున్నది' అన్నారొక మహాశయుడు అందులో ఎంత నిజమున్నదీ శ్రీ దేవి కంబయిన్స్‌వారి 'పెద్దక్కయ్య'ని చూసిన తర్వాత తెలుస్తుంది!

పోలీసు రామయ్యకి ఏడుగురు ఆడపిల్లలు పెద్దక్కయ్య కమల రెండవది పద్మ కమల అందాన్ని చూసి 'మొదటి సారిగా' ప్రేమిస్తాడు అపర ఉమర్ ఖయ్యాం ఆనంద్ ఆమె అవసరానికి ఆదుకొని తనకోరికని తీర్చమంటాడు తండ్రికోసం చెల్లెళ్ళకోసం ఆమె శరీరాన్ని అర్పిస్తూ ఘాటైన ఒక పెద్ద ఉపన్యాసం ఇస్తుంది అంతే, ఉమర్ ఖయ్యాం సాధుపుంగవుడై పోతాడు అన్నమ్మ మధు పద్మ పాత్రల కథ కొంత నడిచిన తర్వాత కథానాయకిని తండ్రి అవమానించి ఇంట్లోంచి పొమ్మంటాడు. పోయి, అన్నమ్మ కారువేళ్ళే రోడ్డుప్రక్కన పడిపోతుంది! ఆమెకి మధుతో పెళ్ళి జరిగే సమయం క్లయిమాక్స్ అందరూ ఊహించేట్టుగానే మధుకి పద్మకి, కమలకి ఆనంద్‌కీ పెళ్ళయిపోతుంది గ్రూప్ ఫోటోకోసం అందరూ హాపీ మూడ్‌లో నిలబడి వుండగా రామయ్య కుటుంబానికి నక్షత్రకుడిలాంటి రమణయ్యపీడ విరగడవుతుంది.

తలకు దెబ్బతగిలి స్మృహ కోల్పోయి మతిచలించి మళ్ళీ తగిలినప్పుడు మనుషుల్లోకి రావడం, ఆడవాళ్ళ లెక్చర్లతో మగవాళ్ళ హఠాత్తుగా జీవితాలని మార్చేసుకోవడం లాంటివి మనం చాలా చూసినవ్వా— పెద్దక్కయ్య కథలో కొత్తదనం, చిత్రీకరణలో పొగను ప్రతిహారిణి ఆకర్షిస్తాయి. యువకుల్ని వెర్రెత్తించే ఖయ్యాంగారి సరససల్లాపం శృంగారమైన ఒక ప్రత్యేక ఆకర్షణ!

ఆనంద్ పాత్రని, పాత్రలో పాత్రని హరనాథ్ చక్కగా పోషించాడు. కృష్ణకుమారి పెద్దక్కయ్య కమల



'పెద్దక్కయ్య'లో కృష్ణకుమారి

పాత్రకి జీవం పోసింది పోలీసు రామయ్యగా గుమ్మడి నటన చిత్రానికి జీవగర్ర పద్మగా వాణిశ్రీ పాత్రఅవధుల మేరకు బాగా నటించింది చంద్రమోహన్ మధుపాత్రకి న్యాయం కూర్చాడు రమణారెడ్డి, కాకరాల, కె. వి. చలం అందించిన హాస్యం బాగున్నది జ్యోతిలక్ష్మి నృత్యం చిత్రానికి నిండైన అలంకారం! జి వరలక్ష్మి, విజయలలిత, సత్యనారాయణ, ఛాయాదేవి ఇతర ముఖ్యపాత్రలని పోషించారు.

యస్ రంగారావు సమర్పించిన పెద్దక్కయ్య చిత్రానికి బి ఏ సుబ్బారావు దర్శకత్వం వన్నె తీసుకువచ్చింది. ఘంటసాల సంగీతం ఉల్లాసంగా వుంది యస్ యస్ లాల్ కెమెరా కొత్త పోకడలో చిత్రించింది మాటలు పినిశెట్టి అన్ని తరహాల ప్రేక్షకుల్ని అలరించగల ఈ చిత్రానికి నిర్మాత తోట సుబ్బారావు.

—నికరాజా

సినిమా

'కమ్ ఇన్ పార్' అన్నది వాణిశ్రీ కోమలం ఫిలింస్ 'విడాకులు' సెట్టులో, ఊదా రంగుచీర, పచ్చజాకెట్టు, మొహాన నయా పైసా అంత కుంకుమబొట్టుతో సెట్టులోకి వయ్యారంగా నడుస్తూవుంటే, పొడుగయిన ఆమె జడ పాములాగా నాట్యం చేస్తూ, హంసగమనంతో 'సెట్' యొక్క 'మూడ్'కు 'రెడీ' అయింది అంతలో 'డి ఎం కె బ్రాండు టీ షర్టు'ను బ్లాక్ టెరికాటన్ ప్యాంటులో ఇన్ షర్టు చేసి 'టక్ టక్' బూటు శబ్దంతో శోభన్ బాబు 'హీరో' పోజు పెట్టి 'ఏ పని పడ్డా నుండు...' అని వాణిశ్రీతో వేళాకోళంగా అనడం, 'సరేలే నీ పని ఎంతో నేను చూస్తా' అంటూ వాణిశ్రీ ఛలోక్తిగా మాట్లాడేటప్పుడు దర్శకులు శ్రీ కె ఎస్. ప్రకాశరావు యిద్దర్ని 'రెడీ ఫర్ టేక్' అన్నారు వెంటనే యిద్దరు 'గప్‌చిప్'గా 'సెట్'లోకి వెళ్ళిపోయారు. వాణిశ్రీ, శోభన్‌లు 'విడాకులు' చిత్రంలో ధరిస్తున్న



'పెద్దక్కయ్య'లో హరనాథ్, జ్యోతిలక్ష్మి


తప్పక చూడండి!
వాసూస్టూడియోస్ వారి
దర్శకత్వం:
దాదామిరాసీ
కథ: డా. నిహార్ రంజన్ గుప్త
మాటలు: డి.వి.నరసరాజు
పాటలు: డా. సి. నారాయణరెడ్డి
సంగీతం: ఘంటసాల
విజయ రిలీజ్
VIJAYA

సినిషా

పాత్రలు కూడా ఒకరినొకరు దెప్పి పొడుచుకునేవనని ఆ తర్వాత తెలిసింది. 'టేక్' కాగానే వాణిశ్రీ బయటకి వచ్చింది. ఆమె చేతులు కొద్దిగా వణకుతూ వుండడం గమనించా 'ఏమమ్మా! ఒంట్లో బాగులేదా?' అన్నా. 'అవునండి. మూడురోజులుగా జ్వరంగావుంది అయినా రోజుకు రెండు కాల్‌షీట్లు పని చేస్తూనేవున్నా. నిర్మాతను నేను నష్టపరిస్తే ఎలా చెప్పండి? నా ఒక్కతె కోసం 'సెట్టు'ను 'క్యాన్సల్' చెయ్యడం ధర్మమా? 'ఉన్న నాల్గునాళ్లు మంచిది వాణిశ్రీ' అని పేరు తెచ్చుకోవడమే గదండీ కావల్సింది' అన్నది వాణిశ్రీ.

తీరిక దొరికినప్పుడల్లా షాపింగ్

వాణిశ్రీని శ్రీ ఎం. జి. ఆర్. రెండు చిత్రాల్లో 'బుక్' చేసినట్లు, డిసెంబరు 7 వ తేదీ నుండి షూటింగు ప్రారంభం కానున్నట్లు చెప్పింది. 'వ్యాంప్‌రోల్'కు 'బుక్' చేశారా?, 'వ్యాంపా? క్యాంపా? ఇకపై అలాంటి వేషాలను వెయ్యను' అని నిష్కర్షగా చెప్పేసింది.

మీకు ఏ రంగుచీర అంటే యిష్టం? అని అడిగినందుకు 'రంగురంగుల్లో పెద్ద పెద్ద పూల డిజైను వుండేవంటే యిష్టం' అన్నది. 'తీరిక దొరికినప్పుడల్లా అలా 'షాపింగ్'కు వెళ్లి మంచిమంచి బొమ్మలూ, వింత వస్తువులూ కొని యింటినిండా పెడ్తాను' అన్నది. సరే, మీరు సెట్టులోకి వెళ్లండి, నే వెళ్లొస్తానని వస్తూ వుంటే 'విడాకులు' నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి 'ఏమండీ, అప్పుడే వెళ్తున్నారు, కాస్త కూచోండి' అని చిత్ర వివరాలను చెప్పారు. 'విడాకులు' ఆరు రీళ్లు తయారైనట్లు, సుశీల పాడిన రెండు పాటలు శ్రీ పేండ్యాల సంగీత దర్శకత్వంలో రికార్డు చెయ్యబడి, కథానాయిక కృష్ణకుమారిపై చిత్రీకరణ జరిపినట్లు, ముఖ్యపాత్రలను శోభనబాబు, కృష్ణకుమారి, నాగభూషణం, వాణిశ్రీ, రాజబాబు, శాంతకుమారి, రావి కొండలరావు పోషిస్తున్నట్లు, జనవరికి చిత్రాన్ని విడుదల చెయ్యనున్నట్లు చెప్పారు. ఈ చిత్రానికి శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకులు.

ఎండలో షూటింగూ—దీర్ఘాలూ

'శప్తుపేదయ్య' లాగా లైటింగూ గీటింగూ అంతా వచ్చింది. పూర్వం నేను నాయికగా నటించే రోజుల్లో ఎండలో 'సెట్టు' వేసి ఒక్కో 'సీను' అంతా 'షూట్' చేసేవాళ్లు. అప్పుడు డైలాగులు అంతా దీర్ఘాలతో కూడివుండేవి ('ప్రాణనాథా! నా మొర ఆలకించవా!') అని శోభన్‌బాబు, నాగభూషణం, వాణిశ్రీలతో సెట్టు బయట ప్రముఖనటి శ్రీమతి శాంతకుమారి తమాషాగా తన పాత అనుభవాల్ని నెమరు వేసింది. అప్పుడు ఎంత శాంతస్వభావురాలిగా వుండేదో, యిప్పుడూ అలాగే అందరికీ మంచిగావుంటూ శాంతకుమారి అనే పేరుకు తగినట్లు ప్రవర్తిస్తూవుంది.

* * *

అది 'కళాశాల విద్యార్థినుల హాస్టలు' 'సెట్టు.' కళాశాల విద్యార్థినిగా కుమారి



నవంబర్ 2 వ తేదీన ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సమక్షంలో న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవనంలో 'రహస్యం' చిత్రం ప్రదర్శించినప్పుడు తీసిన ఛాయాచిత్రం. కేంద్రమంత్రులు డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీ వి. ఎస్. మూర్తి, నిర్మాత శంకరరెడ్డికూడా ఇందులో ఉన్నారు.

జయలలిత నటించింది నిగనిగ మెరిసే ఆమె బంగారువన్నె శరీరానికి కళాశాల విద్యార్థిని దుస్తు సువర్ణ. వైట్‌సుర్వాల్, పైన నైలాన్ గౌను ధరించి, వయ్యారంగా నడుస్తూ, చిలకలాగా పలుకుతూవుంటే, దర్శకులు శ్రీ సి. ఎస్. రావు మొదటి 'టేక్'ను ఓ కే చేసారు ఇంత చిన్న వయస్సులోనే తారాపథాన్నందుకున్న తార జయలలితను అభినందిస్తూ సెలవు తీసుకొని వచ్చే సమయంలో నిర్మాత శ్రీ విశ్వేశ్వరరావు కన్పడ్డారు. ఏమి, సార్, 'పిక్చర్ షూటింగు అయిందా ?' అన్నా ఈ షెడ్యూలుతో అయినట్లే. కాస్త 'ప్యాచ్'వర్కు మిగు ల్చింది. దాన్ని డిసెంబరులో చేస్తాం అంటూ 'నిలువు దోపిడి'లో శ్రీ ఎన్. టి. ఆర్ విభిన్నపాత్రలను బ్రహ్మాండగా పోషించా రని, దేవిక, జయలలిత, నాగభూషణం, రేలంగి, పద్మనాభం, రాజబాబు, అల్లు రామ లింగయ్య, సూర్యకాంతం, హేమలత, రమా ప్రభ తమకిచ్చిన భూమికలను బాగా నటించా రని, శ్రీ కె వి మహదేవన్ ప్రజలకు నచ్చే ట్యూన్సు యిచ్చారని చెప్పారు ఈ చిత్రంలో కెమెరాను శ్రీ జి కె రాము, ఆర్టును కృష్ణారావు, రచనను శ్రీ టి. పి మహారథి, నృత్యాన్ని తంగప్పన్ నిర్వహించారు. శ్రీ సి. ఎస్ రావు దర్శకులు జనవరికి చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాత చెప్పారు.

* • *

'గోల్డెన్' నుండి 'వాహిని' కి వచ్చాను. ఆరోజు షూటింగులు లేకపోవడంతో 'ఏ' థియేటరుకేసి వెళ్లాను సౌండు ఇంజనీరు శ్రీ శివరాం 'రండి రండి' అని లోనికి పిలిచారు వెళ్లడమే తరువాయి.

'స్సైరో! నారాజా, హుషార్!

నిదురలే, లేరా, హోషియార్!' అని కూడవెల్లి సత్యం 'శక' పెడుతూవుంటే, సంగీత సారధి చలపతిరావు 'కట్ ,కట్' అన్నారు 'కాస్త 'వయొలిన్స్'ను పెక్స్ చెయ్యమనండి. ఆ ఫ్లూట్ కాస్త పెద్దగా వాయించండి' అని రెండో 'టేక్' కు 'రెడీ' అన్నారు ఈ పాటను శ్రీ ఆరుద్ర వ్రాశారు. ఎల్ ఆర్. ఈశ్వరి, సత్యం పాడారు టైగర్‌ప్రొడక్షన్స్ 'అపాధ్యుడు'లో లిపా పాటను చిత్రీకరిస్తారు శ్రీ వి. రామ చంద్రరావు డైరెక్టు చేస్తున్నారు.



'పూలరంగడు'లో నాగేశ్వరరావు, జమున

అందమైన అమ్మాయిని గాలించాలి

'మా పిక్చర్‌లో ఒక కాలేజి అమ్మాయిని ఆంధ్రానుండి వెతికి తెస్తానంటి' అన్నారు చలపతిరావు 'ఎప్పుడు?' 'ఇదిగో, చూస్తున్నారుగా ఒక్కరోజు కూడా ఖాళీలేదు నిన్నటి రోజు 'ఆడపడుచు' రీ-రికార్డింగ్ ముగించాను. ఇప్పుడు దీన్ని పూర్తి చేసాను. డిసెంబరు మొదట్లో అలా ఆంధ్రదేశం టూర్‌చేసి అందమయిన అమ్మాయిని గాలించాలి' అన్నారు. ఈ చిత్రానికి తానిచేవి

సినిమా డైరీ

- స్వర్ణపతి అవార్డు పొందిన "చెమ్మీన్" మలయాళ చిత్రానికి చికాగో ఫిలిం ఫెస్టివల్‌లో కళాత్మక ప్రతిభకు ప్రశంసాపత్రం లభించింది
- అన్నపూర్ణా పిక్చర్స్‌వారి "పూలరంగడు", ఆంధ్రప్రదేశ్‌లో నవంబరు 24 తేదిన, విడుద లయింది మైసూర్ రాష్ట్రంలో డిసెంబరు 1 తేదిన విడుదలవుతుంది
- ఎ వి ఎం. వారు నిర్మించే ఈస్ట్‌మన్ కలర్‌చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు నటించడాని కంగీకరించారు.
- రవీంద్రా ఆర్ట్స్ పిక్చర్స్ తమ సాంఘికచిత్రం "షూటింగు"ను సారధి స్టుడియోలో డిసెం బరు 21 తేదిన ప్రారంభిస్తారు
- విరల్ ప్రొడక్షన్స్ నిర్మించే జానపదచిత్రంలో శ్రీ కాంతారావు నాయకుడు.
- "తమాషా" చిత్ర నిర్మాతలు తమ తదుపరిచిత్రానికి కూడా కె పి ఆత్మను దర్శకులుగా నియమించారు
- జగపతి పిక్చర్స్ "అదృష్టవంతులు"లో శ్రీ నాగేశ్వరరావు, కుమారి కాంచన ముఖ్యపాత్ర ధారులు
- రంభా ఫిలింస్‌లో కుమారి లీలాగాంధి అనే బొంబాయి నర్తకి ఒక ప్రముఖపాత్రను ధరి స్తూంది

సినిమా

రామారావు దర్శకులు. పెద్ద నటి నటులు ఉంటారని నిర్మాత చెప్పారు. మే మిద్దరం మాట్లాడేటప్పుడు శ్రీ విఠలాచార్య అక్కడికి వచ్చారు. హలో! సౌఖ్యమా! అన్నారు. ఆఁ, ఏదో వున్నాను సార్! ఏమిటి మీ 'ఫ్యూచర్‌ప్లాన్' అని అడిగా. డిసెంబరులో



'అసాధ్యుడు'లో కె. ఆర్. విజయ.

కాంతారావు నాయకుడిగా ఒక జానపదాన్ని తీస్తాను. ఇదిగాక జగపతికి ఒక 'పిక్చరు' ఒప్పుకున్నాను అన్నారు.

ఇల్లు అచ్చిరాలేదు

స్టుడియోనుండి నేరుగా జగపతి ఆఫీసుకు వచ్చాను. ఆఫీసు ఆవరణలోనే గెడ్డం పెంచేసి యేదో ఆలోచిస్తూ కృ

న్నారు రాజేంద్రప్రసాద్ ఏమండీ, గెడ్డం పెంచేరు, తిరుపతికి వెళ్ళాలా అన్నా. రాజేంద్రప్రసాద్‌కు 'జపాన్'లో మెడలో యెడమ ప్రక్క ఒక చిన్న 'ఆపరేషన్' జరిగింది. ఆభాగాన్ని చూపించి, కొంచెం నొప్పిగా వుంది అందుకే 'గడ్డం పెంచాను' అన్నారు. అదిగాక, యీ యిల్లు అంత 'అచ్చి'రావడంలేదు వేరే మంచియిల్లు కోసం చూస్తున్నాను అని చెప్తూ 'అదృష్టవంతులు'లో నాగేశ్వరరావు, కాంచన ముఖ్యపాత్రలను పోషించగలరని, మిగతా వివరాలన్నీ డిసెంబరు మొదటివారంలో తెల్పగలనని వెల్లడించారు 'మరి హిందీ చిత్ర నిర్మాణం మానేసారా?' అన్నాను. 'నో నో. మార్చిలో ప్రారంభిస్తా'నన్నారు.

సెక్స్ ప్రదర్శన

జగపతి ఆఫీసునుండి శ్రీ వి ఎస్ రెడ్డి కేసి పోయాను చిరునవ్వుతో ఆహ్వానించారు. 'ఏమిసార్, పిక్చర్లు ఎలా పోతున్నాయ్' అన్నారు 'ఏమోనండీ, యీ కాలంలో ఏది బాగా కలెక్టు చేస్తుందో, ఏది ఫ్లాప్ అవుతుందో నిర్ణయించలేకుండా వున్నాం రాను, రాను 'సెక్సు' ప్రదర్శన ముదిరిపోతూ వుంది మన సంప్రదాయాలకు విరుద్ధంగా తయారౌతుంది. మరీ చెత్త, చెత్త అంతా వస్తూవుంది' అని విటుక్కొర్నారు 'జన్మభూమి' ఏమిచేసారు ? 'మానేసానండి. 'సబ్జెక్టు' మంచిదే అయినా నిర్మాణ ఖర్చు పది 'ల'క్షలను దాటేటట్లుంది. మన తెలుగు మార్కెట్టు చాల చిన్నది. అందుకని 'బంగారు పంజరం' అనే సాంఘికాన్ని డిసెంబరులోగానీ, జనవరిలోగానీ ప్రారంభిస్తున్నా' అన్నారు.

నెలకి రెండువేలు జమ

బి ఎస్. దగ్గర్నుండి ప్రత్యగాత్మ ఇంటికెళ్ళాను. అప్పుడే బయటికి వెళ్ళబోతూ 'కంగ్రాచ్యులేషన్స్' అన్నారు. 'థ్యాంక్యూ సార్! మీరెలా వున్నారు? ఏమిటి ప్రోగ్రామ్' అన్నా 'ఇక్కడనుండి అక్కడికి అక్కడనుండి యిక్కడికి వస్తూ పోతూ వున్నానండీ బొంబాయిలో వాళ్ళు 'పిక్చర్లు' 'సైను' చేసాను మద్రాసులో ప్రసాద్‌గారి చిత్రాన్ని జనవరికి పూర్తి చెయ్యాలి', అన్నారు. 'మరి తెలుగు చిత్రం మీవద్దనుండి యిప్పట్లో యెదురు చూడలేమనుకుంటా?' అన్నాను 'ఇంకో సంవత్సరందాకా ఆ 'మాటే' లేదు 'చిలకా—గోరింకా' తాలుకూ నెలకు రు 2 వేలు ప్రతినెలా 'జమ' కడుతున్నా'నన్నారు.

—శ్రీనివాస్



'రణభేరి'లో గీతాంజలి రామకృష్ణ.

వచ్చే వారమే!

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుతో

ఇంటర్‌వ్యూ!



సింథాల్—విజయచిత్ర పోటీ బహుమతి ప్రదానోత్సవసందర్భంలో శ్రీమతి సావిత్రీ గణేశన్‌వద్దనుంచి మొమెంటో నందుకుంటున్న నటి శ్రీమతి జమున.

<u>అవీ-ఇవీ .</u>

సింథాల్-విజయచిత్ర పోటీ

గాడ్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్, డాల్టన్ పబ్లికేషన్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన సింథాల్—విజయచిత్ర పోటీలో గెలుపొందినవారికి యిటీవల మద్రాసులోని హోటల్ అశోకాలో ఏర్పాటు చేసిన సమావేశంలో నటి శ్రీమతి అంజలీదేవి బహుమతులను అందజేశారు.

ఈ సమావేశానికి సౌత్ ఇండియా ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ సుందర్‌లాల్ నహతా అధ్యక్షత వహించారు. గాడ్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ శ్రీ హెచ్. ఆర్. ఎ భక్త సభికులకు స్వాగతం చెప్తూ మొదటి బహుమతి వచ్చిన నెల్లూరులో సింథాల్ అమ్మకం ఎంతో ఉత్సాహకరంగా ఉందన్నారు. శ్రీ సుందర్ లాల్ నహతా తమ అధ్యక్షోపన్యాసంలో తాము తరచుగా సింథాల్‌ని వాడుతూ ఉంటామని, సబ్బులకీ సినిమా తారలకీ అవినాభావ సంబంధం ఉందని, సబ్బుల తయారీ సంస్థ, సినిమా పత్రిక కలసి నిర్వహించిన ఈ పోటీ ఎంతో ఆకర్షణీయంగా ఉందని అన్నారు.

పోటీలో మొదటి బహుమతి నెల్లూరుకి చెందిన శ్రీ కె రాజరాజేశ్వరరావుకి, రెండవ బహుమతి బళ్ళారి వాస్తవ్యుడైన శ్రీ వై. మృత్యుంజయశాస్త్రికి లభించాయి

పోటీలో ఉత్తమనటిగా ఎన్నికైన శ్రీమతి జమున ఉత్తమ సహాయనటి కుమారి గీతాంజలి, ఉత్తమ బాలనటి బేబి పద్మిని, ఉత్తమ కథారచయిత శ్రీ జావర్ సీతారాం (లేత మనసులు) ఉత్తమ పాట రచయిత శ్రీ ఆరుద్ర, ఉత్తమ సంగీతదర్శకుడు శ్రీ విశ్వనాథం సమావేశానికి హాజరైనారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన నటి శ్రీమతి సావిత్రీగణేశన్ తారలకు, తదితరులకు మొమెంటోలను అందజేశారు

గాడ్రెజ్ సోప్స్ ప్రైవేట్ లిమిటెడ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీమతి అనసూయా గోడవాలా, మద్రాసు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎ కె ఎస్ రావ్ సమావేశానికి హాజరైనవారిలో ముఖ్యులు

సమావేశానంతరం కుమారి జ్యోతిలక్ష్మి ప్రదర్శించిన నృత్యం, బేబి పద్మిని నటించిన 'ఎదిర్ నీచ్చల్' తమిళ నాటకంలోని ఒక అంకం, శ్రీయుతులు పి బి శ్రీనివాస్, పిఠాపురం నాగేశ్వరరావు, మాధవ పెద్ది సత్యం వినిపించిన గాత్ర సంగీతం ప్రేక్షకులని ఆకర్షించాయి —ఎం ఆర్.

లక్నో ఆంధ్రసంఘం

నవంబర్ 5వ తేదీ సాయంత్రం స్థానిక బొటానికల్ గార్డెన్స్‌లో యు పి గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షతన లక్నో ఆంధ్ర సంఘం ప్రారంభోత్సవం జరిగింది. (ఐ వి)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor. S. Sambhu Prasad.


Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



మేలిరకం
“డస్ట్”
టీలలో
సాటిలేనిది

లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ

ఈ టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు ఛాయగల టీ కప్పుల
వెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయకలుగుదురు.
ఈ పానీయమును మీరే త్రాగి చూడండి.
అతిధులకుకూడా యివ్వండి. మీరు తప్పక
సంతోషముతో వికసిస్తారు. అవును—మీ
ఆనందభరితులైన అతిధులుకూడాను.
లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ
మేలిరకం టీలలో నిజంగా అద్వితీయమైనది.



లిప్టన్స్ అంటే
మంచి టీ

LIPTON

LHGC-4 TEL